REGISTERED No. M. 989. Vol I, No. 3.

శ్రీ

హిందూజనసంస్కారిణి

ప్రత్యాంగ్లేయ మాసాంత్యముల
ప్రకటింపఁబడు
వివిధవిషయక మాసపత్రిక.

'HINDUJANA SAMSKARINI'

ద్వితీయకల్పము సంపుటము 1	1912 అక్టోబరు 1912 October	సంచిక 3

మన్నవ. సింహాచలముపంతులు. పత్రికాధిపతి.
పురశైవాకము, వేపేరిపోస్టు, మదరాస్. ఎస్. సి.

Editor
Mannava Simhachalam Pantulu.

విషయసూచిక.

1. స్వవిషయము
2. విమర్శములు
3. ప్రకటనలు Advertisements.
4. అపరోక్షానుభూతి
5. ఈశావాస్యోపనిషత్తు
6. రాజసింహ (నవల)
7. రుక్మిణీపరిణయము (కూచిమంచి తిమ్మకవి ప్రణీతము)

చందా వివరణము.

పోషకులకు	సంవత్సరము	1-కి	రూ.	12-0-0
సహాయులకు	,,	,,		6-0-0
చందాదారులకు	,,	,,		3-0-0

Printed at the Jyotishmati Press, Madras.
1912

పోషకుఁడు.

మహారాజశ్రీ, కొమఱ్ఱాజు - వెంకటలక్ష్మణరావుపంతులుగారు. ఎం. ఏ.
దివాన్ మునగాలసంస్థానము.

ప్రకటన.

మన్నవ-బుచ్చయ్యపంతులుగారిచే ప్రచురింపఁబడిన గ్రంథములు.

(పదవిభాగ ప్రతిపదార్థ తాత్పర్య సారాంశములతోడ.)

ఈశావాస్యోపనిషత్తు	0	2	0
కేనోపనిషత్తు	0	3	0
కఠోపనిషత్తు	0	8	0
ప్రశ్నోపనిషత్తు	0	8	0
ముండకోపనిషత్తు	0	6	6
మాండూక్యోపనిషత్తు	0	4	0
ఐతరేయోపనిషత్తు	0	6	6
తైత్తిరీయోపనిషత్తు (శిక్ష, ఆనందము, భృగు, నారాయణములు.)	1	8	0
బృహదారణ్యకోపనిషత్తు	4	0	0
ఛాందోగ్యోపనిషత్తు	5	0	0
శ్వేతాశ్వతరోపనిషత్తు (అచ్చగుచున్నది.)			
వజ్రసూచికోపనిషత్తు	0	1	0
బ్రహ్మోపనిషత్తు	0	1	6
పురుషసూక్తము	0	2	0
శ్రీసూక్తమ్	0	1	0
యజుర్వేదులసంధ్యావందనమ్	0	7	6
వర్ణోత్పత్తి వివరణము	0	0	6
ఋగ్వేదసంహిత, ప్రథమాష్టకము, తెలుఁగున ఋక్కు-	5	0	0
ఋగ్వేదుల సంధ్యావందనమ్ (అర్థముతోడ.)	0	6	6
ఋగ్వేదుల వివాహప్రయోగము (తెలుఁగర్థసహితముగ)	1	8	0

పరాశరస్మృతి, మాధవాచార్య భాష్యానుసారముగ తెలుఁగు తాత్పర్యసహితము)	0	10	(
వృద్ధపరాశరస్మృతి (తెలుఁగర్థ సహితముగ)	0	2	(
శాతాతపధర్మశాస్త్రము (అచ్చగుచున్నది.			
శాతాతప సంహితా	0	4	
యాజ్ఞవల్క్యస్మృతి (మూఁడు కాండములు)	1	8	
లిఖితస్మృతి (తెలుఁగర్థసహిత)	0	8	
లిఖిత సంహితా	0	2	
ఔశనస్మృతి (తెలుఁగర్థ సహితముగ)	1	4	
దక్షస్మృతి	0	5	
శంఖలిఖిత ధర్మశాస్త్రము	0	2	
శంఖధర్మశాస్త్రము	0	9	
హారీత ధర్మశాస్త్రము	0	5	
బుధ ధర్మశాస్త్రము	0	2	
పులస్త్యధర్మశాస్త్రము	0	2	
బృహస్పతిధర్మశాస్త్రము	0	3	
దేవలధర్మశాస్త్రము	0	3	
గౌతమస్మృతి	1	0	
ఆశ్వలాయన ప్రవరకాండము	0	2	
ఆపస్తంబ ప్రవరకాండము	0	2	
యజుర్వేదుల వివాహప్రయోగము	1	4	
యజుర్వేదుల ఆబ్దికమంత్రములు	0	10	

☞ మా చందాదారులకు నవంబరునెలాఖరువఱకు నూటికి రు 25 లు చొప్పు క్రయమునుండి మినహాయించెదము.

పోస్టేజి ప్రత్యేకము. }

మన్నవ - సింహాచలముపంతులు
"హిందూజనసంస్కారిణి" కార్యస్థానము
పురశవాకం. వేపేరిపోస్టు; మద్రాస్. ఎస్.

శ్రీ

హిందూజనసంస్కారిణి

ప్రత్యాంగ్లేయ మాసాంత్యమునఁ
ప్రకటింపఁబడు
వివిధవిషయక మాసపత్త్రిక.

ద్వితీయకల్పము సంపుటము 1	1912 అక్టోబరు 1912 October	సంచిక 3

స్వవిషయము.

ఆర్యమహాశయులారా!

"హిందూజన సంస్కారిణి" అను పేరంబరఁగు మాసపత్త్రికను చాలకాలము నా తండ్రిగారైన మన్నవ-బుచ్చయ్యపంతులుగారు ప్రకటించుచున్న విషయము జగద్విదితమే కదా. వారు స్వర్గవాసులైన పిమ్మట నీపత్త్రికా ప్రకటనము నిలిచిపోయెను. ఇపుడు మరల దీనిని ప్రకటింపుఁడని పలువురు ప్రోత్సాహము చేసినందునను, శ్రీయుతులు అస్మన్మాతులులు మద్దాళి సుబ్రహ్మణ్యయ్యపంతులుగారును, మద్దాళి ఆదినారాయణయ్య పంతులుగారును మూఁడువందల రూపాయలు విరాళముగా నొసంగి మదీయేష్టసిద్ధికి తోడ్పడినందునను, ప్రకటింపఁ దొడంగినాఁడను. ఇందు ఇంతకుమున్ను ముద్రింపఁబడిన ఉపనిషత్తులకెల్ల శ్రీశంకరాచార్యకృత వ్యాఖ్యానమును, ఆనందగిరి టీకానుసారముగ తాత్పర్యమును ముద్రింపఁబడును. మఱియు కేవలము వేదాంతగ్రంథములనుమాత్రమేగాక తత్కాలోచితముగ నితర గ్రంథములనుగూడఁ బ్రకటింపఁబడును. మహాభాగులగు వారెల్లరును నా తండ్రిగారియందుంచిన యభిమానమును నాయందునుంచి పత్త్రికాభివృద్ధి చేయం కోరఁబడియెదరు. మఱికొందఱికును పత్త్రిక పంపఁబడినది. ఎల్లరును పత్త్రికాగ్రహీతలై పోషకులుగను చందాదారులుగ నుండి సహాకారులగుదురని ప్రార్థించుచున్నాఁడను. భిక్షులకు విశేషముగా విన్నవింపఁబనిలేదు.

హిందూజనసంస్కారిణి.

'విశేషవిజ్ఞాపనము.'

...దేశమునందైనను సరియే 'యత్న కార్యసిద్ధికి ధనవంతులు సహాయపడవలయును. ...నేకార్యమును నెఱవేఱదు. కావున ఆంధ్రదేశీయు లగు మహారాజులును రాజులు జమీందారులును ధనికులును సాహుకారులును సహాయముచేసి పత్రికాభివృద్ధి ...ప్రార్థించెదము.

'గ్రంథకర్తలకు విజ్ఞప్తి.'

...ముద్రించుటకుఁ దగిన గ్రంథములను రచించినవారును, అట్టి గ్రంథ... దయచేసి మాకుఁ దెలియఁజేసినచో వలయువానిని బహుమానము... సంసిద్ధులమై యున్నారము. జ్ఞానవిజ్ఞానగ్రంథము లేవియైనను

'పత్రికాధిపతులకు విన్నపము.'

...కను లెల్లరును పరివర్తనక్రమము ననుసరించి తమ పత్రికలను ...పత్రికనుగూర్చి ప్రశంసింప వేఁడెదము. మేమును మాపత్రిక ...నుగూర్చి ప్రశంసింపఁ గలవారము.

'పత్రికాగ్రహీతలకు మనవి.'

...ను భాషాభిమానులును మతాభిమానులును మాయందు సంపూర్ణాను... ...హముంచి పత్రికాభివృద్ధి యగునట్లు పోషకులుగనో చందాదారులుగనో యుండుట మీగాక, దీనిని తమ తమ మిత్రమండలియందును వ్యాపింపఁజేసి దినదినాభివృద్ధి యగు నట్లు కావింపవలయు నని ప్రార్థించెదము.

చందా వివరణము.

పోషకులకు	సంవత్సరము	1-కి	రుప.	12-0-0
సహాయులకు	,,	,,		6-0-0
చందాదారులకు	,,	,,		3-0-0

హిందూజనసంస్కారిణి ఆఫీసు,
మదరాసు
1912

ఇట్లు
మన్నవ-సింహాచలముపంతులు
పత్రికాధిపతి.

విన్నపము.

ఆర్యులారా! ఈపత్త్రికతో మూఁడునెలల పత్త్రికలు తమకుఁ బంపియున్నారము. ఇదివఱకు తమతమ యభిప్రాయములను దెలియచేయనివారు ఇఁకనైనను దయచేసి తెలుపవలయునని కోరెదము. మౌనముగా నుండినచో మా పత్త్రికను గ్రహించినట్లుగనే భావించి పైనెలపత్త్రికను వి. పి. గా పంపుదుము.

కృతివిమర్శములు.

లక్ష్మీపతిశతకము:—ఇది విజయనగరములో ప్లీడరుగానుండు మ-రా-రా-శ్రీ, జయంతి వెంకన్న కవిగారిచే రచితమైనది. 'లక్ష్మీపతేష్ఠుడితిపాలయమాంప్రపన్నమ్' అను మకుటముగల్గి వసంతతిలకావృత్తశ్లోకములతోఁ దనరారుచున్నది. పండితులకును పామరులకును పఠనయోగ్యంబైనదిగను హృద్యంబైనదిగ నున్నది. దీనివెల తెలియలేదు. గ్రంథము చిన్నదిగను అందమైన ముద్రణముగలదిగ నున్నది.

రాఘవశతకము:—ఇది మ-రా-రా-శ్రీ ముత్య సూర్యనారాయణశర్మగారిచేత రచియింపఁబడినది. 'రాఘవా' అను మకుటముగల చంపకోత్పలమాలికా పద్యమయమైనది. కవిత్వము హృదయానందజనకంబై యున్నది. వలయువారు గోదావరిజిల్లా పెద్దాపురముతాలూకా కిర్లంపూడియందుండు గ్రంథకర్తగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ఆంధ్రప్రకాశిక:—ఇది మద్రాసునందు వారమునకు రెండుసారులు ప్రకటింపఁబడు వృత్తాంతపత్త్రిక. దీనికి చందా సంవత్సరమునకు 6-0-0. ఇందు రాజకీయవిషయములును ఇతర లౌకికవిషయములును చక్కఁగా పరిశీలించి వ్రాయఁబడు చుండును. ఆంధ్రవార్తాపత్త్రికలలో నిదియే మనకు వృద్ధపత్త్రికయై వెలయుచున్నది.

సువర్ణలేఖ:—ఇది తణుకునందు ప్రకటింపఁబడు వారపత్త్రిక.— ఇందు సంఘసంస్కారవిషయములును జనోపయోగకరములగు నితరవిషయములును వ్రాయఁబడు చుండును. దీనికి సంవత్సరమునకు చందా 2-8-0

For REFERENCE ONLY

శశిలేఖ:— ఇది చెన్నపురియందు వారమున కిఱుమాఱులు ప్రకటింపఁబడు వార్తాపత్రిక. దీనికి చందా సం 1-కి 6-0-0. ఇదియు ఇంచుమించుగా ఆంధ్రప్రకాశిక వంటిదై తనరారుచున్నది.

దర్పాక్:— ఇది గుంటూరునందు ప్రకటింపఁబడు వారపత్రిక. దీనికి చందా సం 1-కి 2-8-0 ఇందు పెక్కువిషయము లణఁగియున్నవి. సకలజనులును గ్రహింపఁదగినట్టిది. ఇది క్రమక్రమముగా వృద్ధికావలయునని కోరెదము.

దేశాభిమాని:— ఇది బెజవాడయందుండి వెలువడునట్టి వారపత్రిక. దీనికి చందా సంవత్సరమునకు 3-0-0. ఇదియు ఆంధ్రప్రకాశికవంటిదే యగును. అయినను ఇందు సంఘసంస్కార విషయములు తఱుచుగా వ్రాయంబడుచుండును.

ఆంధ్రపత్రిక:— ఇది బొంబాయినుండి వెలువడునట్టి వారపత్రిక. దీనికి చందా సం. 1-కి. 3-8-0. దీనియందు వివిధవిషయములు చర్చింపఁబడుచుండును. ప్రకృతమున జనులు అభివృద్ధి నొందుటకుఁ దగినమార్గము లేవో వానినిగూర్చి తఱుచుగా ...సములు వ్రాయఁబడును. సకల జనులును గైకొనఁదగిన పత్రికయనం దగి...ది.

ప్రారంభవిద్య:— ఇది ఏలూరిలో మెస్సర్సు రామా అండ్ కంపెని వారిచే ...పఁబడు మాసపత్రిక. చందా సం. 1-కి 1-1-0. ఇందు బాలురతరగతికి విద్య ...కు సులువైన మార్గములును, వారికి వలయు పాఠక్రమములును, ఉపాధ్యాయులు ...నఁదగిన పలువిషయములును గానంబడుచున్నవి. కనుక దీనిని బడిపంతులెల్లరును ...ందగునని మాయాశయము.

మనోరంజని:— ఇది కాకినాడలో మెస్సర్సు. జి. వెంకన్న బ్రదర్సు ...చేఁ బ్రకటింపఁదు మాసపత్రిక. దీనికి చందా సం 1-కి 2-0-0. ఇందు నవలలును, ...కములును, ఇంకను సమయోచితమగు పెక్కువిషయములును బ్రకటింపఁబడుచుండును.

ప్రబోధిని:— ఇది గుంటూరుజిల్లా దుగ్గిరాలలో ప్రబోధినీ ముద్రాక్షర ...కారులచే ప్రకటింపఁబడు మాసపత్రిక. దీనికి చందా యింతయని తెలియలేదు.

దీనియందు విశ్వబ్రాహ్మణులయొక్క యభివృద్ధికై పెక్కువిషయములు వ్రాయఁబడుచుండినను, ఇతరములగు వివిధవిషయగ్రంథములును ప్రకటింపఁబడుచున్నవి.

ఆకాశవాణి:— ఇది రాజమహేంద్రవరమునందు శ్రీవిద్యానిలయముద్రాక్షరశాలాధిపతులచేఁ బ్రకటింపఁబడు మాసపత్త్రిక. దీనికి చందా సం. 1-కి. 2-8-0. ఇందు గద్యప్రబంధములు, నవలలు, నాటకములు, ప్రహసనములు, ఇంకను పలువిషయములు ప్రకటింపఁబడుచుండును.

హిందూసుందరి:—ఇది కంతేరునుండి వెలువడు మాసపత్త్రిక. దీనికి చందా సంవత్సరమునకు 2—0—0. దీనియందు హిందూస్త్రీలు అభివృద్ధి నొందుటకుఁ దగిన విషయములే తెలుపుచుగా వ్రాయంబడుచుండును. పత్త్రికా కర్త్రి సాధ్వీమణి యగుటంబట్టియే వ్యాసములు వ్రాయువారల్లరును స్త్రీవ్యక్తులై యున్నారు. దీనిని తలిదండ్రులు బాలికలను, యువకులు తమసతులను పఠించునట్లు ప్రేరింపఁగోరెదము.

అభినవసరస్వతి:—ఇది గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా జానపాడునందుండి వెలువడు మాసపత్త్రిక. దీనికి చందా సంవత్సరమునకు 2—0—0. ఇందు ప్రబంధములు, నవలలు, ఇంకను లోకోపకారకమైన యితరవిషయములు ప్రకటింపఁబడుచుండును.

తెలుఁగులాజర్నల్:—ఇది మచిలీపట్నము (బందరు) నుండి వెలువడు మాసపత్త్రిక. దీనికి చందా సం. 1-కి 3—0—0. ఇందు ఇండియాలోఁగల అన్ని కోర్టులలోని వ్యాజ్యములయొక్క స్వభావమును, వానిపై జరుపఁబడిన చర్యలును, న్యాయాధిపతులు తీర్మానించిన న్యాయవిధానములును సులువుగా గ్రామోద్యోగస్థులాదిగాఁగలవారందఱును దెలియునట్లు వ్రాసి ప్రకటింపఁబడుచుండును. కావున, న్యాయవిధానపద్ధతులు కాఁగోరువారికిది చింతామణివంటిదై యున్నది.

ఆర్యులారా! మా కార్యాలయము నలంకరించిన వృత్తాంతపత్త్రికలనుగూర్చియు, ప్రబంధాదులను బ్రకటించు మాసికపత్త్రికలనుగూర్చియు మేము విస్తరముగా వ్రాయమిచే వానియొక్క మహిమ స్వల్పమని యెంచకుఁడు. ఎవ్వరును నిరర్థకమైన కార్యమునకుఁ దలపెట్టరు. లోకులయొక్క ఆదరము కొలఁది పత్త్రికాభివృద్ధి యగుచుండును. గాన ఎల్లవారును పత్త్రికలను గైకొని పఠింపవలయునని ప్రార్థించెదము.

ఆరోగ్యమే సంపద ! ఆరోగ్యమే సుఖము !!

ఆరోగ్య మనగా వ్యాధికి లోబడకుండుటయే ! అథవా యెప్పుడైనను వ్యాధి తటస్థించునని మీకు తోచినయెడల తక్షణమే ధాతుపుష్టికి ప్రఖ్యాతిచెందినటువంటి ఆతంకనిగ్రహ మాత్రలను పుచ్చుకొనుడు. ఈమాత్రలు పుచ్చుకొనుటకు ప్రారంభించినతోడనే జీర్ణశక్తిని బలపరుచుచున్నది. యెప్పుడు జీర్ణశక్తి కాగలదో అప్పుడు సగము వ్యాధి నివారణమైన దని తెలుసుకొన వలయును. ఈమాత్రలు విడువక ఉపయోగించుటచే శీతోష్ణస్థితులవల్ల కలిగెడు వ్యాధులు మానుటయే గాక ఆయుస్థానములను బలపరచి యితరజాడ్యములను దగ్గరకు రానివ్వకుండునట్లు చేయుచున్నది. ఈమాత్రలు తయారుచేయుటలో చెడుగుణము గలిగిన ఏవస్తువును ఉపయోగించలేదు.

ఒక్కరూపాయ మాత్రమే నియమింపబడ్డ డబ్బి ఒకటిని పరీక్షించి చూడుడు.

ఈ మాత్రలను గురించి సవిస్తారముగా తెలుసుకొన వలయువారు మాకు వ్రాయుడు.

వైద్యశాస్త్రి మణిశంకర గోవిందజీ
ఆతంకనిగ్రహ ఔషధాలయము,
జామనగర్ ; కత్తియవార్,
22, బ్రాడ్వే, మదరాసు.

Dr. B A T L I W A L L A' S

డాక్టర్ బాట్లివాలాగారి జ్వరద్రావకము

లేక, జ్వరమాత్రలు.

ఇది చలిజ్వరము, ఇన్ఫ్లుఎంజా, ప్లేగు, ఈమొదలగు వ్యాధులను పైకనిన ద్రావకముగాని మాత్రలుగాని నివర్తింపఁజేయును. దీనివెల బుడ్డి 1-కి 1—0—0

టానిక్ పిల్సు:—శరీరములోని రక్తము చెడిపోయి తెల్లగా నుండునపుడు ఈ ఔషధమును ఉపయోగించినయెడల రక్తవృద్ధి కలిగి శరీరమునకు మంచిబలమును పటుత్వమును కలుగఁజేయును. మెదడుతో సంబంధించిన పనులుచేసి అలసిన వారికిని, ఆరంభక్షయము గలవారికిని, అజీర్ణము గలవారికిని ఇది అమృత సమానమైనది. దీనివెల 1-8-0

పండ్లపొడి:—ఇది దంతములయొక్కయు ఇగుళ్లయొక్కయు సకలమైన రోగములు నివర్తించును. దీనివెల టిన్. 1-కి 0—4—0

గజ్జిమందు:—ఇది తీట, పొట, కురుపులు, ఇవన్నియు నిర్మూలించును. దీనివెల టిన్. 1-కి 0—4—0

మాయొక్క ఔషధములు అన్నియును అన్ని దేశములలోను గల మందుల షాపులలో దొరకును.

డాక్టర్. హెచ్. యెల్. బాట్లివాలా. జె. పి.
వరలి లెబొరేటరీ, దాదర్, బొంబాయి.

Dr, H. L. BATLIWALLA, J, P.
Warli Laboratory,
Dadar, Bombay.

ఛాందోగ్యోపనిషత్తు.

ఇది తెలుఁగున పదవిభాగ, ప్రతిపదార్థతాత్పర్యసారాంశములతో ముద్రింపఁబడి యున్నది. ప్రతిహిందువును కొని యుంచుకొని చదువఁదగిన గ్రంథము. ఇతరులకు క్రయము రు. 5-0-0. మాచందాదారులకు మాత్రము రూ. 4-0-0.

ఋగ్వేదసంహిత.

(ప్రథమాష్టకము.) దీనికిని తెలుఁగున టీకాతాత్పర్యములు కలవు. మనయొక్క ముఖ్యమైన వేదగ్రంథము గనుక, ప్రతిహిందువును కొని యుంచుకొని చదువఁదగిన గ్రంథము. ఇతరులకు క్రయము రూ. 5-0-0 మాచందాదారులకు మాత్రము. రూ. 4-0-0.

N. B. ఇవియు, ఇతరగ్రంథములను వలయువారు తీక్షణముననే, దిగువఁ నుదహరించినవారికి వ్రాసి తెప్పించుకొనవలయును.

మన్నవ - సింహాచలముపంతులు,
"హిందూజనసంస్కారిణి" కార్యస్థానము.
పురశైవాకం, వేపేరిపోస్టు; మద్రాసు.

KAMINIA OIL DEPOT.

Kaminia Oil for beautiflying and increasing the growth of the hair, per bottle Re 1—0—0 three bottles Rs 2—10—0.

Dilbhahar Hair Oil Re 1—0—0 per bottle.

Prof. James Electro Tonic Pearls for health strength and energy per bottle of 40 pills Re 2—0—0.

Teeze Tablets (or headache) per bottle annas twelve (A. 0—12—0).

Curanue,; Specfic for Gonorrhoea and gleet. Allays, Painful Mineturition and stops burning sensation in the Urine price per bottle Re 1—8—0.

Rabiods; Idle purgative per bottle 0—10—0

Chrysoline; for Ring Worm etc. per bottle 0—4—0

Odman's Malaria Pills. for fever, Ague etc per bottle Re 1—0—0.

Kaminia cold cream, 0—12—0 per bottle. Lime Juice Glysorine 0—8—0 per bottle.

Perfumes Dilohahar per bottle Re 1—8—0 suranji, Re 1—4—0 Gulshau 1—8—0 per bottle.

Berlin Wool white and all colour per lb Rs. 3—4—0

Andhisina Wool 4 ply white and all colours per lb Rs. 3—8—0

Shetland Wool 2 ply white and all colours per lb Rs 3-8-0

Saxony Wool white and all colours Rs 3—8—0

Steel croset hooks size $1\frac{1}{2}$ to 6 per hook Rs 0—2—0

Duplex each Rs 0—1—6

Cawnpore balaclava caps ,, Rs 1—0—0

Rubber Printing outfits containing solid Rubber types selfinking pad and type holder etc per box As 12 to Rs 2-4-0

Sen Sen Chewing gum for public speakers singers etc,. containing a packet of 300 pills per packet Rs 0—2—0

Kabul Asafotida twelve tolas containing a tin pertin 0-14-0

Rolled gold chains each 4 As to Rs 5—0—0

White metal chains each Rs 0—6—0

Don't suffer agony and loss of the good teeth Just get a brush of Dentaline 0—8—0 per bottle.

(Watches Rs 2—0—0 to Rs 20—0—0)

Ask for Catalogue.

Address :—

The WOOLLEN MART,

MANGALORE.

వి. "సవా అయమాత్మా బ్రహ్మవిజ్ఞానమయః" "ఆ యీయాత్మ బ్రహ్మవిజ్ఞానమయుఁడు." అని బృహదారణ్యకోపనిషత్తునందు చెప్పఁబడియున్నది.

అవ. ఈప్రపంచము అసద్రూప మని దృష్టాంతముతో రెండు శ్లోకములచేఁ జెప్పుచున్నారు.

అనుభూతోఽప్యయంలోకో వ్యవహారక్షమోఽపిసన్,
అసద్రూపో యథాస్వప్న ఉత్తరక్షణ బాధతః. ౧౬

తా. ఈలోకము అనుభవింపఁబడునది యైనను వ్యవహారసామర్థ్యముకలది యైనను, స్వప్నమువలె ఉత్తరక్షణమునందు బాధకమై (మిథ్యయని నిశ్చయింపఁబడినదై) యుండుటచేత అసద్రూప మగును.

స్వప్నో జాగరణేఽలీకః స్వప్నేపి జాగరో నహి,
ద్వయమేవ లయేనాస్తి లయోపి హ్యుభయోర్నచ. ౧౭

తా. స్వప్నము జాగ్రమునందు మిథ్య. జాగ్రము స్వప్నమునందు అబద్ధము. ఆజాగ్రత్స్వప్నములు రెండును లయమైన సుషుప్తియందు లేవు. సుషుప్తిఆజాగ్రత్స్వప్నములురెంటియందును లేదు.

అవ. సద్రూప మిట్టిదని చెప్పుచున్నారు.

త్రయ మేవం భవేన్మిథ్యా గుణత్రయ వినిర్మితమ్,
అస్య ద్రష్టా గుణాతీతో నిత్యోహ్యేకశ్చిదాత్మనః. ౧౮

తా. త్రిగుణములచే కల్పింపఁబడిన మూఁడవస్థలును మిథ్యయే. వీనియొక్క ద్రష్ట గుణాతీతమును నిత్యమును ఏకము నైన చిదాత్మయే.

వి. సత్త్వము, రజస్సు, తమస్సు అనునవి త్రిగుణములు. జాగ్రము, స్వప్నము సుషుప్తి, అనునవి త్రివిధావస్థలు.

అవ. జీవబ్రహ్మలకు భేదము మిథ్య యని దృష్టాంతముతో రెండుశ్లోకములచేఁ జెప్పుచున్నారు.

యద్వన్మృదిఘట భ్రాన్తిః శుక్తౌవా రజతస్థితిః,
తద్వద్బ్రహ్మణి జీవత్వం వీక్ష్యమాణేన పశ్యతి. ౧౯

తా. మృత్తికయందు ఘటభ్రాంతియును, శుక్తియందు రజతముయొక్క ఉనికియును వలె, బ్రహ్మమునందు జీవస్థితి విమర్శించిచూచినచో (ఆత్మతత్త్వముగాఁ జూచినచో) కనఁబడుటలేదు.

యథా మృదిఘటో నామ కనకే కుణ్డలాభిధా,
శుక్తౌ హి రజతఖ్యాతిః జీవశబ్దస్తథా పరే. ౬౦

తా. మట్టియందు కుండయనెడి పేరును, బంగారమునందు కుండల మనెడి నామమును, ముత్తెపు చిప్పయందు వెండియనెడి పేరును వలె, బ్రహ్మమునందు జీవుఁడనెడి నామము కలిగియున్నది.

అవ. సకల ప్రపంచమును బ్రహ్మమునందు నామమాత్రమే యని యనేక దృష్టాంతములతో నాలుగు శ్లోకములచేఁ జెప్పుచున్నారు.

యథైవ వ్యోమ్ని నీలత్వం యథా నీరం మరుస్థలే,
పురుషత్వం యథా స్థాణౌ తద్వద్విశ్వం చిదాత్మని. ౬౧

తా. ఆకాశమునందు నల్పును, ఎండమావులయందు జలమును, స్థాణువు (మొద్దు) నందు మనుష్యత్వమును (పురుషుఁడనెడి భ్రాంతియును) వలె, చిదాత్మయందు (పరబ్రహ్మమునందు) ప్రపంచము కనఁబడుచున్నది.

యథైవ శూన్యే వేతాళో గన్ధర్వాణాం పురం యథా,
యథాకాశే ద్విచన్ద్రత్వం తద్వత్సత్యే జగత్స్థితిః. ౬౨

తా. ఏరీతిగా, శూన్యమునందు బేతాళస్వరూపమును, గంధర్వనగరమునున్నవో, ఆకాశమునందు ఇర్వురు చంద్రులుకలరో, ఆరీతిగా లోకస్థితి యున్నది. (అనఁగా మీఁదఁ జెప్పిన దృష్టాంతములను బట్టి లేదని భావము.)

వి. మేఘములవలన రాజనగరమువలె నలుపుగను బంగారు వన్నెగను కలిగి మఱగి పోవునది గంధర్వనగర మనబడును.

యథా తరఙ్గకల్లోలైర్జలమేవ స్ఫురత్యలమ్,
పాత్రరూపేణ తామ్రం హి బ్రహ్మాణ్డౌఘైస్తథాత్మనా. ౬౩

తా. జలము అలలు మొదలగునవిగను, తామ్రము పాత్ర స్వరూపముగను కనఁబడునట్లు, ఆత్మత్వము బ్రహ్మాండములుగాఁ గానంబడుచున్నది.

ఘటనామ్నా యథా పృథ్వీ పటనామ్నా హి తన్తవః,
జగన్నామ్నా చిదాభాతి జ్ఞేయం తత్తదభావతః. ౬౪

తా. పృథ్వి (మన్ను) ఘటమను పేరుచేతను, నూలు పట (వస్త్ర)మనెడి నామముచేతను, ప్రకాశించునట్లు; చిత్తు జగమనెడి పేరుచేతఁ బ్రకాశించుచున్నది. దాని (ఆ పేర్ల యొక్క) అభావముచేత అది (బ్రహ్మము) తెలియఁదగినది.

వి. "వాచారమ్భణం వికారోహి నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్." "నామధేయమైన వికార మనునది వాగాశ్రయ మగును. (అనఁగా సత్యవస్తువు కాదు.) మృత్తికయే సత్యవస్తు వగును. అనెడి శ్రుతివలన నెఱుంగునది.

అవ. మీఁదఁ జెప్పిన దృష్టాంతములను బట్టి సర్వత్ర విదేహముక్తియే సిద్ధించుచున్నది. జీవన్ముక్తి చెప్పఁబడలేదని యాశంకించి యిట్లని చెప్పుచున్నారు.

సర్వోపి వ్యావహారస్తు బ్రహ్మణా క్రియతే జనైః,
అజ్ఞానా న్నవిజానన్తి మృదేవహి ఘటాదికమ్. ౬౫

తా. లోకులచేత సమస్త వ్యవహారమును బ్రహ్మముచే చేయఁబడుచున్నది. ఘటాదులు మృత్తికయే యని అజ్ఞానమువలనఁ దెలిసికొనుట లేదు.

వి. అజ్ఞాననివృత్తియే (ద్వైతభావము లేమియే) జీవన్ముక్తి యనఁబడును.

అవ. పైని చెప్పిన విషయమును దృష్టాంతముతో దృఢపఱచుచున్నారు.

కార్యకారణతానిత్య మాస్తేఘటమృదోర్యథా,
తథైవ శ్రుతియుక్తిభ్యాం ప్రపఞ్చబ్రహ్మణో రిహ. ౬౬

తా. ఘటమునకును మృత్తికకును కార్యకారణత్వము నిత్యమై యుండునట్లు శ్రుత్యుక్తులచేత నిచట ప్రపంచమునకును బ్రహ్మమునకును కార్యకారణత్వ మున్నది.

వి. "యథా సోమ్యైకేన మృత్పిణ్డేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్." "సౌమ్యుఁడా! ఎట్లు ఒక మట్టిముద్దచేత సమస్తమును మట్టియొక్క స్వరూపమే యని తెలియఁబడుచున్నదో" అను నీ మొదలగునవి శ్రుతి ప్రమాణములు.

అవ. కార్యకారణత్వముయొక్క అభిన్నత్వమును సూచించుచున్నారు.

గృహ్యమాణే ఘటే యద్వ న్మృత్తికాభాతి వై బలాత్,
వీక్ష్యమాణే ప్రపఞ్చేఽపి బ్రహ్మైవాభాతి భాసురమ్. ౬౭

తా. ఘటము తెలియఁబడునప్పుడు అత్యంతము మృత్తిక యగునట్లు, విచారించి చూడఁగా ప్రపంచమును ప్రమాణాపేక్ష లేకయే ప్రకాశించునట్టి బ్రహ్మముగనే భాసిల్లుచున్నది.

అవ. అవస్థాభేదముచేత ప్రపంచము గోచరించు విధమును గూర్చి దృష్టాంతముతో చెప్పుచున్నారు.

సదైవాత్మా విశుద్ధోఽస్తి హ్యశుద్ధో భాతి వై సదా,
యథైవ ద్వివిధా రజ్జుః జ్ఞానినోఽజ్ఞానినోఽనిశమ్. ౧౮

తా. రజ్జువు జ్ఞానులకు భయమును కలిగింపనిదిగను అజ్ఞానులకు (సర్పరూపముగా) భయమును కలిగింపించునదిగను నుండునట్లు, ఆత్మ జ్ఞానులకు సర్వదాశుద్ధముగను, అజ్ఞానులకు ఎల్లప్పుడును అశుద్ధముగను నుండునట్లు తోఁచుచున్నది.

అవ. ఆత్మానాత్మవిభేదమును అవివేకు లెఱుఁగనేరరని దృష్టాంతముతోఁ జెప్పుచున్నారు.

యథైవ మృణ్మయః కుమ్భ స్తద్వద్దేహోఽపి చిన్మయః,
ఆత్మానాత్మవిభాగోఽయం ముధైవ క్రియతేఽబుధైః. ౧౯

తా. ఘటము మృత్తికామయమగునట్లు దేహమును చిన్మయముగనే యున్నది. ఈవిధముగా నీయాత్మానాత్మవిభాగము అవివేకులచేత వ్యర్థముగనే కావింపఁబడుచున్నది.

వి. అజ్ఞానులు ఏవిధమునను వాస్తవతత్త్వము నెఱుంగరనియు, దేహమే ఆత్మ యని తెలియుచున్నారనియును భావము.

అవ. అవివేకులయొక్క కల్పితదేహతాదాత్మ్యమును దృష్టాంతముతో అయిదు శ్లోకములచేఁ జెప్పుచున్నారు.

సర్పత్వేన యథా రజ్జూ రజతత్వేన శుక్తికా,
* వినిర్ణీతా విమూఢేన దేహత్వేన తథాత్మతా. ౨౦

తా. రజ్జువు సర్పత్వముగను, శుక్తి రజతస్థితిగను, నిర్ణయింపఁబడునట్లు † ఆత్మ దేహత్వముగా మూఢునిచే నిశ్చయింపఁబడుచున్నది.

ఘటత్వేన యథా పృథ్వీ పటత్వేనైవ తన్తవః, వినిర్ణీతా. ౨౧

తా. పృథ్వి ఘటత్వముగను తంతువులు పటత్వముగను నిశ్చయింపఁబడునట్లు ఆత్మ ... ...

కనకం కుణ్డలత్వేన తరఙ్గత్వేన వై జలమ్, విని ౨౨

తా. కనకము కుండలత్వముగను జలము అలలవలెను నిశ్చయింపఁ బడునట్లు ఆత్మ ... ...

---

* దీనిని నాలుగు శ్లోకములందును జేర్చి పఠించునది.

† ఇట్లే నాలుగు శ్లోకములతాత్పర్యమునందును అనుసంధింపవలసినది.

నరత్వేన యథాస్థాణు ర్జలత్వేన మరీచికా, విని ... ౭౩

తా. స్థాణువు పురుషత్వముగను ఎండమావులు జలత్వముగను నిశ్చయింపఁబడినట్లు ఆత్మ ... ...

గృహత్వేనైవ కాష్ఠాని ఖడ్గత్వేనైవ లోహతా, విని ... ౭౪

తా. కొయ్యలుగృహములుగను, ఇనుముకత్తిగను నిశ్చయింపఁబడునట్లు, ఆత్మ....

అవ. అజ్ఞానముచే నాత్మస్థితిని తెలిసికొనకున్నాఁడని వేఱువిధముగా దృష్టాంతముతో పంౘెండుశ్లోకములచేఁ జెప్పుచున్నారు.

యథా వృక్షవిపర్యాసో జలాద్భవతి కస్యచిత్,
* తద్వ దాత్మని దేహత్వం పశ్యత్యజ్ఞానయోగతః. ౭౫

తా. ఒకనికి నీటివలన వృక్షముయొక్క తలక్రిందుస్థితి గోచరించునట్లు § అజ్ఞానవశముచేత ఆత్మయందు దేహత్వమును జూచుచున్నాఁడు.

పోతేన గచ్ఛతః పుంసః సర్వం భాతీవ చఞ్చలమ్, తద్వ... ౭౬

తా. ఓడలో పోవునట్టివానికి సర్వమును చంచలముకలవిగాఁ దోఁచునట్లు, అజ్ఞాన ... ...

పీతత్వంహి యథా శుభ్రే దోషాద్భవతి కస్యచిత్, తద్వ... ౭౭

తా. దోషముచే నొకనికి తెల్లనిదానియందు పచ్చనిరంగు కనఁబడునట్లు, అజ్ఞాన ... ...

చక్షుర్భ్యాం భ్రమశీలాభ్యాం సర్వం భాతి భ్రమాత్మకమ్, తద్వ. ౭౮

తా. భ్రమించు (తిరిగెడు) స్వభావముగల నేత్రములచేత సమస్తమును తిరుగుచున్నట్లుగా కనఁబడునట్లు, అజ్ఞాన ... ...

అలాతం భ్రమణే నైవ వర్తులంభాతి సూర్యవత్, తద్వ... ౭౯

తా. కొఱవికట్టెను త్రిప్పుటవలననే సూర్యునివంటి వృత్తము తోఁచునట్లు, అజ్ఞాన.

మహత్త్వే సర్వవస్తూనా మణుత్వం హ్యతిదూరతః, తద్వ. ౮౦

తా. సకలవస్తువులయొక్క మహత్త్వమును అతిదూరముచేత అణుత్వముగాఁ గనఁబడునట్లు, అజ్ఞాన. ... ...

---

* ఇట్లే పదునొకండు శ్లోకములందును జేర్చి పఠింపవలసినది.

§ ఈవిధముగా పదునొకండుశ్లోకముల తాత్పర్యమునందును జేర్చి చదువునది.

సూక్ష్మత్వే సర్వభావానాం స్థూలత్వంచోపనేత్రతః, తద్వ. ౭౧

తా. సకలవస్తువులయొక్క సూక్ష్మత్వమును ఉపనేత్రము (సులోచన మనెడి దర్పణవిశేషము) వలన స్థూలత్వముగాఁ గనఁబడునట్లు, అజ్ఞాన ... ...

కాచభూమౌ జలత్వంవా జలభూమౌహి కాచతా, తద్వ ౭౨

తా. స్ఫటికభూమియందు జలత్వమును, జలభూమియందు స్ఫటికత్వమును గనఁబడునట్లు, అజ్ఞాన ... ...

యద్వదగ్నౌ మణిత్వంహి మణౌవా వహ్నితా పుమాన్, తద్వ.

తా అగ్నియందు రత్నత్వమును, రత్నమునందు అగ్నిత్వమును పురుషునకుఁ గానంబడునట్లు, అజ్ఞానవశేము ... ...

అభ్రేషు సత్సుధావత్సు సోమోధావతి భాతి వై, తద్వ ... ౭౪

తా. మేఘములు పోవుచుండఁగా చంద్రుఁడు పరుగెత్తుచున్నట్లు కనఁబడులాగున, అజ్ఞాన ... ...

యథైవ దిగ్విపర్యాసో మోహాద్భవతి కస్యచిత్, తద్వ ... ౭౫

తా. ఒకనికి మోహమువలన దిగ్భ్రమము (దిక్కు ఇట్టిదని తెలియమి) కలుగునట్లు, అజ్ఞాన ... ...

యథా శశీ జలేభాతి చఞ్చలత్వేన కస్యచిత్, తద్వ ... ౭౬

తా. ఒకనికి జలమునందు చంద్రుఁడు చంచలము కలదిగాఁ గానంబడునట్లు అజ్ఞాన ... ...

అవ. మీఁదఁ జెప్పఁబడిన అధ్యాసము ఆత్మజ్ఞానముచేత నివృత్తించునని రెండు శ్లోకములచేఁ జెప్పుచున్నారు.

ఏవమాత్మన్యవిద్యాతో దేహాధ్యాసో హి జాయతే,
ఏవమాత్మపరిజ్ఞానా ల్లీయతేచ పరాత్మని. ౭౭

తా. ఇట్లు ఆత్మయందు అవిద్యచేత దేహాధ్యాసము కలుగుచున్నది. అదియే ఆత్మజ్ఞానముచేత పరమాత్మయందు లయ మగుచున్నది.

సర్వమాత్మతయాజ్ఞాతం జగత్ స్థావరజఙ్గమమ్,
అభావా త్సర్వభావానాం దేహస్యచాత్మతా కుతః. ౭౮

తా. స్థావరజంగమాత్మకమైన ప్రపంచమంతయు ఆత్మగా తెలియఁబడుచున్నది. సకల భావములును లేకపోయినపుడు శరీరమునకు ఆత్మస్థితి యెక్కడిది? (అనఁగా లేదని యభిప్రాయము)

అవ. ఆత్మజ్ఞానోదయము కలుగుట కుపాయమును జెప్పుచున్నారు.

ఆత్మానం సతతం జానన్ కాలంనయ మహామతే,
ప్రారబ్ధ మఖిలం భుఞ్జ న్నోద్వేగం కర్తు మర్హసి. ౮౯

తా. మహామతీ! (నీవు) ఆత్మను నిరంతరమును తెలిసికొనుచు కాలమును గడపుచుందువుగాక. (అనంతరము) ప్రారబ్ధమంతయును అనుభవించువాఁడవై చిత్తక్షోభమును పొందకుందువు.

అవ. ప్రారబ్ధముయొక్కయు, తన్నివృత్తియొక్కయు, రహస్యమును నాలుగు శ్లోకములచేతఁ జెప్పుచున్నారు.

ఉత్పన్నే ప్యాత్మ విజ్ఞానే ప్రారబ్ధం నైవ ముఞ్చతి,
ఇతి యచ్ఛ్రూయతే శాస్త్రే తన్నిరాక్రియతేఽధునా. ౯౦

తా. ఆత్మజ్ఞానముకల్గినను ప్రారబ్ధము విడుచుటలేదని శాస్త్రములం దెయ్యది వినఁబడుచున్నదో, అది యిప్పుడు నిరాకరింపఁబడుచున్నది.

వి. సకల వ్యవహారకారణమైన అజ్ఞానము నివృత్తియైన మీఁద ప్రారబ్ధము లేదని భావము.

తత్త్వజ్ఞానోదయాదూర్ధ్వం ప్రారబ్ధం నైవ విద్యతే,
దేహాదీనా మసత్త్వాత్తు యథా స్వప్నో విబోధతః. ౯౧

తా. మేల్కొన్నతర్వాత కలలేనియట్లు తత్త్వజ్ఞానోదయమైన తర్వాత దేహాదులు అసత్తగుటవలన ప్రారబ్ధములేదు.

కర్మ జన్మాన్తరీయం య త్ప్రారబ్ధ మితికీర్తితమ్,
తత్తు జన్మాన్తరాభావాత్ పుంసో నైవాస్తి కర్హిచిత్. ౯౨

తా. జన్మాంతరకర్మ మెయ్యదియో, అది ప్రారబ్ధ మనఁబడును. పురుషునకు జన్మాంతరము లేనందువలన అది కొంచెమైనను లేదు.

వి. 1 సంచిత, 2 ఆగామి, 3 ప్రారబ్ధ మని కర్మము త్రివిధము. 1 జన్మములకు కారణమైనది సంచితము. 2 వర్తమాన శరీరభోగముల నిమిత్తము చేయునది ఆగామి (క్రియ

మాణము). వర్తమానశరీరమునకు కారణమైనది ప్రారబ్ధము. సంచితకర్మము రాఁగల శరీరముకొఱకే యైనను, అది రాఁగల శరీరమునకు ప్రారబ్ధ మగుటచేత, ఇచట జన్మాంతర మని చెప్పఁబడినది.

స్వప్నదేహో యథాఽధ్యస్త స్తథైవాయంహి దేహకః,
అధ్యస్తస్య కుతో జన్మ జన్మాభావేహి తత్కుతః. — ౩

తా. స్వప్నదేహమువలె ఈదేహమును అధ్యస్థమై (కల్పింపఁబడినదై) యున్నది. అధ్యస్తమునకు జన్మ మెక్కడిది? జన్మము లేనపుడు ప్రారబ్ధ మెక్కడిది? (అనఁగా లేదని భావము.

అవ. దేహాది ప్రపంచము బ్రహ్మమునుండి కలిగినదని శ్రుతిప్రమాణము లుండుట వలన నెట్లు అధ్యస్థ మగునని యాశంకించి చెప్పుచున్నారు.

ఉపాదానం ప్రపఞ్చస్య మృద్భాణ్డస్యేవ కథ్యతే,
అజ్ఞానంచైవ వేదాన్తై స్తస్మిన్నష్టే క్వవిశ్వతా. — ౪

తా. భాండమునకు మృత్తికవలె ప్రపంచమునకు అజ్ఞానమును ఉపాదానమని వేదాంతములచేత చెప్పఁబడుచున్నది. అజ్ఞానమే నశించినయెడల ప్రపంచత్వ మెక్కడిది? (అనఁగా లేదని భావము).

వి. ఉత్పత్తి స్థితి లయములకుఁ గారణ మైనది ఉపాదానము. ఉత్పత్తి మాత్రమునకుఁ గారణమైనది నిమిత్తము. చకారమువలన బ్రహ్మమే ఉపాదాన మని తాత్పర్యము.

అయినను, కేవలము బ్రహ్మము (నిర్వికారమై యుండుటవలన) జగత్కారణము కాదు. కేవలము అజ్ఞానము (జడమై యుండుటవలన) జగత్కారణము కాదు. కాఁబట్టి రెంటియొక్క చేరికచేతనే జగత్కారణ మగుచున్నది. "సత్యానృతే మిథునీకరోతి" "సత్యము అసత్యము అను నీరెంటిని చేర్చుచున్నాఁడు" అని శ్రుతప్రమాణము.

మీఁదఁ జెప్పఁబడిన దృష్టాంతములందు జలస్థానమునందు బ్రహ్మము. అనఁగా మట్టిని పిండముచేయునట్టి శక్తికలది జలము. మృత్స్థానమునందు అజ్ఞానము. అనఁగా మఱగించు శక్తికలది మృత్తిక.

అవ. మూఢునకు ప్రపంచము సత్యముగా దోఁచునని దృష్టాంతముతోఁ జెప్పుచున్నారు.

యథారజ్జుం పరిత్యజ్య సర్పం గృహ్ణాతివై భ్రమాత్,
తద్వ త్సత్య మవిజ్ఞాయ జగత్పశ్యతి మూఢధీః. — ౫

ఓమ్.

ఈశావాస్యోపనిషత్

ఆంధ్రటీకాతాత్పర్యసహితము.

శంకరభాష్యావతారిక.

ఈశావాస్యమిత్యాదయోమన్త్రాః కర్మస్వవినియుక్తాః - తేషామకర్మశేషస్యాత్మనో యాథాత్మ్యప్రకాశకత్వాత్ యాథాత్మ్యంచాత్మనః శుద్ధత్వాపాపవిద్ధత్వైకత్వనిత్యత్వాశరీరత్వ సర్వగతత్వాదివక్ష్యమాణం. తచ్చకర్మణావిరుధ్యేతేతియుక్తఏవైషాంకర్మస్వవినియోగః. నహ్యేవంలక్షణమాత్మనోయాథాత్మ్యముత్పాద్యంవికార్యమాప్యంసంస్కార్యంవా - కర్తృభోక్తృరూపంవా - యేనకర్మశేషతాస్యాత్. సర్వాసాముపనిషదామాత్మయాథాత్మ్యనిరూపణేనైవోపక్షయాత్, గీతానాంమోక్షధర్మాణాంచైవంపరత్వాత్, తస్మాదాత్మనోఽనేకత్వకర్తృత్వభోక్తృత్వాది, చాశుద్ధత్వపాపవిద్ధత్వాది, చోపాదాయలోకబుద్ధిసిద్ధం కర్మాణి విహితాని. యోహికర్మఫలేనార్థీదృష్టేనబ్రహ్మవర్చసాదినా - ఽదృష్టేనస్వర్గాదినా, చ - ద్విజాతిరహంనకాణకుబ్జత్వాద్యనధికారప్రయోజకధర్మవానిత్యాత్మానంమన్యతే - సోఽధిక్రియతేకర్మస్వితిహ్యధికారవిదోవదన్తి. తస్మాదేతేమన్త్రాః ఆత్మనోయాథాత్మ్యప్రకాశనేనాత్మవిషయంస్వాభావికకర్మవిజ్ఞానంనివర్తయన్తఃశోకమోహాది సంసారధర్మవిచ్ఛిత్తిసాధన మాత్మైకత్వాది విజ్ఞానముత్పాదయన్తీతి.

అవతారిక.—ఈశావాస్యము మొదలగు వేదమంత్రములు కర్మమునందు వినియోగింపఁబడినవికావు; అవి కర్మసాధనముగాని ఆత్మయొక్క యథార్థస్థితిని బోధించుచున్నవి. ఆత్మయొక్క యథార్థస్థితియైన నిజస్వరూపము శుద్ధమైనదియును, పాపమునకు సంబంధపడనిదియును, ఏకత్వమును, నిత్యత్వమును, శరీరరహితమైనదియును, సర్వత్రవ్యాపించినదియును, అనునీ మొదలగు లక్షణములతోఁ గూడినదని యిఁకముందు చెప్పఁబడును. అదియు కర్మమునకు విరోధముగ నున్నది. కనుక ఈ మంత్రములకు కర్మమునందు వినియోగము (సంబంధము) లేదనునది యుక్తమే యగును. ఈ (మున్ను చెప్పఁబడిన) లక్షణములతోఁగూడిన ఆత్మయొక్క యథార్థస్థితి ఉత్పాద్యముగా

(ఉత్పత్తియగునట్టిదిగా) నైనను, వికార్యముగా (వికారము నొందదగినట్టిదిగా) నైనను, ఆప్యముగా (పొందదగినదిగా) నైనను, సంస్కార్యముగా (సంస్కారముచేయదగినదిగా) నైనను, కర్తగానైనను, భోక్తగానైనను ఉండు నెడల, ఆత్మ కర్మకు అంగమగును. ఆత్మయొక్క నిజస్వరూపము అట్టిదికాదు కనుక, ఆత్మ కర్మకు సాధనముకాదు. మఱియు సకలోపనిషత్తులును ఆత్మస్వరూపమును నిరూపించుటవలనను, భగవద్గీత మొదలగు మోక్షశాస్త్రగ్రంథములలోఁ జెప్పఁబడిన మోక్షధర్మములన్నియు ఆత్మస్వభావమును గుఱించినవిగ నుండుటవలనను, ఆత్మయొక్క నిజస్వరూపము కర్మసాధన మైనదికాదు. కాఁబట్టి ఆత్మయొక్క కర్తృత్వభోక్తృత్వాదులను, అశుద్ధత్వము, పాపత్వముతోఁగూడిన స్థితి, మొదలగునవియును గ్రహించి లోకులయొక్క బుద్ధిచే సిద్ధించిన కర్మములు విధింపఁబడియున్నవి. ఎవఁడు బ్రహ్మతేజస్సు మొదలగువానియొక్క దృష్టమును, స్వర్గాదులు మొదలగువానియొక్క అదృష్టమును, అగు కర్మఫలమును గోరుచున్నాఁడో, నేను బ్రాహ్మణుఁడను, నేను ఒంటికంటివాఁడను, నేను కుంటివాఁడను, అను నీ మొదలగు అనధికారధర్మములు కలవాఁడను కాను, అని తన్ను భావించుచున్నాఁడో, వాఁడు కర్మాధికారి యగుచున్నాఁడు. ఇట్లు కర్మాధికారము నెఱింగినవారు (జైమిని మొదలగువారు) చెప్పుచున్నారు. కావున ఈ మంత్రములు ఆత్మయొక్క నిజస్వరూపమును దెలియఁజేయుటచేత ఆత్మను విషయము చేయునట్టి స్వభావముగల అజ్ఞానమును నివృత్తిచేయునవియై శోకమోహాది సంసారమును నాశము చేయుటకు సాధనమైన ఆత్మైకత్వాది విజ్ఞానమును కలుగఁజేయునవి యై యున్నవి.

మూ॥ ఓమ్. ఈశావాస్య మిదగ్ం సర్వం యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుఞ్జీథా మాగృధః కస్య స్విద్ధనమ్. ౧

టీక. జగత్యాం= భూమియందు (బ్రహ్మాండమునందు), యత్కించ=ఏదైన, ఇదం సర్వం=ఈసమస్తమగు, జగత్=లోకము, ఈశా=ఈశ్వరునిచేత (పరమాత్మచేత), వాస్యం=వ్యాప్తమైనది, తేన=అట్టి, త్యక్తేన= త్యాగముచేత, (ఆత్మానం=ఆత్మను), భుఞ్జీథాః=పరిపాలింపుమా! కస్యస్విత్=ఎవనియొక్క, ధనం=ధనమును, మాగృధః= కోరకుమా!

తా.—నామరూపవికారాత్మకమగు ఈసమస్త ప్రపంచము ఈశ్వరునిచేత వ్యాప్తమైయున్నదని ఈశ్వరభావన చేయుటచేత, నామరూపాది సర్వవికారమును విడువఁబడుచున్నది. ఇట్టిభావనతోఁ గూడియున్నవానికి సన్న్యాసమందే అధికారము. ఇట్టిసన్యాసి

సముచేత ఆత్మను పాలించుకొనుమనియును, నీసంబంధమైనదియు ఇతరసంబంధమైనదియు నగు ధనమును కోరకుమనియును, ఆత్మజ్ఞానికి ఈమంత్రము తత్త్వమును ఉపదేశించి, సర్వకర్మసన్న్యాసపూర్వకమైన జ్ఞాననిష్ఠచేత ఆత్మస్వరూపమును రక్షించుకొనఁదగినదనియును బోధించుచున్నది.

శంకరభాష్యము.

ఏవముక్తాభిధేయసమ్బన్ధప్రయోజనాన్మన్త్రాన్ సఙ్క్షేపతో వ్యాఖ్యాస్యామః. ఈశా-ఈష్టే ఇతి, ఈట్-తేన ఈశా. ఈశితా పరమేశ్వరః పరమాత్మా సర్వస్య-సహి సర్వమీష్టే సర్వజన్తూనామాత్మాసన్. తేన స్వేనాత్మనేశా వాస్యం-ఆచ్ఛాదనీయం కిం. [ఇదంసర్వం] యత్కించ-యత్కించిజ్జగత్యాం-పృథివ్యాంజగత్సర్వం. స్వేనాత్మనా అహమేవేదంసర్వమితి పరమార్థ సత్యరూపేణానృతమిదంసర్వంచరాచరమాచ్ఛాదనీయం పరమాత్మనా. యథా చన్దనాగర్వాదేరుదకాదిసమ్బన్ధజక్లేదాదిజం దౌర్గన్ధ్యంతత్స్వరూపనిఘర్షణేనాచ్ఛాద్యతే స్వేనపారమార్థికేన-గన్ధేన తద్వదేవహి స్వాత్మన్యధ్యస్తంస్వాభావికం కర్తృత్వభోక్తృత్వాదిలక్షణంజగద్ద్వైతరూపంపృథివ్యాం. జగత్యామిత్యుపలక్షణార్థత్వాత్సర్వమేవ నామరూపకర్మాఖ్యం వికారజాతం పరమార్థసత్యాత్మభావనయాత్యక్తంస్యాత్. ఏవమీశ్వరాత్మభావనయాయుక్తస్యపుత్రాద్యేషణాత్రయసన్న్యాస ఏవాధికారః-నకర్మసు. తేనత్యక్తేన-త్యాగేనేత్యర్థః. నహిత్యక్తోమృతః పుత్రోభృత్యోవా ఆత్మసంబన్ధితయా౽భావాదాత్మానంపాలయతి-అతస్త్యాగేనేత్యయమేవార్థః. భుఞ్జీథాః- పాలయేథాః. ఏవంత్యక్తైషణస్త్వంమాగృధః-గృధిం -ఆకాఙ్క్షాంమాకార్షీర్ధనవిషయాం. కస్యస్విత్-కస్యచిత్. పరస్య ధనంస్వస్యవాధనం మాకాఙ్క్షీరిత్యర్థః. స్విదిత్యనర్థకోనిపాతః. అథవా-మాగృధః. కస్మాత్. కస్యస్విద్ధనమిత్యాక్షేపార్థః. నకస్యచిద్ధనమస్తి-యద్గృధ్యేత. ఆత్మైవేదంసర్వమితీశ్వరభావనయా సర్వంత్యక్తం - అతఆత్మనఏవేదంసర్వం, ఆత్మైవచసర్వం - అతోమిథ్యావిషయాం గృధింమాకార్షీరిత్యర్థః. ౧

అవతారిక.—ఇట్లు ఆత్మజ్ఞానియైనవాఁడు పుత్త్రుఁడు ధనము ఉత్తమలోకము అను నీమూఁటియొక్క కోరికను త్యాగముచేసి ఆత్మజ్ఞాననిష్ఠయందుండి ఆత్మను రక్షింపవలయుననెడి యీవేదముయొక్క అర్థము మొదటి మంత్రమునందు చెప్పఁబడినది. ఎవనికి ఆత్మజ్ఞానము లేదో, ఎవనికి ఆత్మయే ఈ సకలప్రపంచమని భావించుటకు శక్తిలేదో, వానికి చిత్తశుద్ధికొఱకు ఈమంత్రము కర్మమును ఉపదేశించుచున్నది.

కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగ్ం సమాః
ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరే. ౨

టీ. ఇహ= ఈలోకమునందు, కర్మాణి = అగ్నిహోత్రాదికర్మలను, కుర్వన్నేవ = చేయుచునే, శతంసమాః = నూఱుసంవత్సరములు, జిజీవిషేత్ = జీవింప నిచ్ఛయించు కలవాడును. ఏవం = ఈప్రకారముకోరెడి, నరే = మనుష్యుడవగు, త్వయి = నీకు, ఇతః = ఈ అగ్నిహోత్రాదికర్మను చేయుటకంటె, (యేన = ఏప్రకారముచేత), కర్మ = అగ్నిహోత్రాదికర్మ; నలిప్యతే = బంధింపదో, (అట్టిది), అన్యథా = మఱియొకటి, నాస్తి=లేదు.

తా. ఈరెండవమంత్రము పూర్వమందు చెప్పిన ఆత్మతత్త్వమును తెలిసికొనుటకు అశక్తుడవగు నీవు పురుషాయుఃప్రమాణమైన నూఱుసంవత్సములు శాస్త్రోక్తమైనకర్మలను ఏవిధముగా చేసినచో బద్ధుడవుకావో, ఆవిధముగాజేయు మనియును, ఇంతకంటె నీకు శుభమైన ఇంకొకమార్గము లేదనియును, అజ్ఞానికి బోధించుచున్నది.

శం.— ఏవమాత్మవిదః పుత్రాద్యేషణాత్రయసన్న్యాసేనాత్మజ్ఞాననిష్ఠతయాత్మా రక్షితవ్యఇత్యేష వేదార్థః. అథేతరస్యానాత్మజ్ఞతయాత్మగ్రహణాశక్తస్యేదముపదిశతి మన్త్రః - కుర్వన్నేవఇహ - నిర్వర్తయన్నేవకర్మాణి - అగ్నిహోత్రాదీని - జిజీవిషేత్ - జీవితుమిచ్ఛేత్. శతం-శతసఙ్ఖ్యాకాఃసమాః-సంవత్సరాన్. తావద్ధిపురుషస్యపరమాయుం రుచితం. యథాప్రాప్తానువాదేన - యజ్జిజీవిషేచ్ఛతంవర్షాణి - తత్కుర్వన్నేవకర్మాణీత్యేతద్విధీయతే. ఏవం-ఏవంప్రకారాన్తరంనాస్తి. యేనప్రకారేణాశుభంకర్మనలిప్యతే - కర్మణానలిప్యస ఇత్యర్థః-అతఃశాస్త్రవిహితానికర్మాణ్యగ్నిహోత్రాదీనికుర్వన్నేవ జిజీవిషేత్. కథం పునరిదమవగమ్యతే - పూర్వేణమన్త్రేణ సన్న్యాసినోజ్ఞాననిష్ఠోక్తా-ద్వితీయేన తదశక్తస్యకర్మనిష్ఠేతి. ఉచ్యతే - జ్ఞానకర్మణోర్విరోధఃపర్వతవదకమ్ప్యంయథోక్తం నస్మరసికిం. ఇహాప్యుక్తం యోహి జిజీవిషేత్ సకర్మకుర్వన్, ఈశావాస్యమిదంసర్వం తేనత్యక్తేన భుఞ్జీథాః మాగృధఃకస్యస్విద్ధనమితి, * నజీవితేమరణేవాగృధింకుర్వీతారణ్యమియాదితితతోనపునరేయాదితిచసన్న్యాసశాసనాత్. ఉభయోః ఫలభేదంచ వక్ష్యతి. ఃఇమౌద్వావేవపన్థానావనునిష్క్రాన్తతరౌభవతః క్రియాపథశ్చైవంపురస్తాత్సన్న్యాసశ్చతయోః సన్న్యాసఏవాతిరేచయతి న్యాసఏవాత్యరేచయదితితైత్తిరీయకే. * ద్వావిమావథపన్థానౌ యత్రవేదాఃప్రతిష్ఠితాఃప్రవృత్తిలక్షణోధర్మో నివృత్తశ్చవిభావిత ఇత్యాది

పుత్రాయవిచార్యనిశ్చితముక్తం వ్యాసేనవేదాచార్యేణభగవతా. విభాగంచానయోర్దర్శయిష్యామః. ౨

అవతారిక.—ఇప్పుడు అజ్ఞానులను నిందించుటకొఱకు ఈ మంత్రము ప్రారంభింపఁబడుచున్నది.

అసుర్యానామ తే లోకా అన్ధేనతమసావృతాః
తాంస్తే ప్రేత్యాభిగచ్ఛన్తి యే కేచాత్మహనోజనాః. 3

టీ. అసుర్యాఃనామ=అసురములనుప్రసిద్ధములగు దేవాదిజన్మములు, [యే=ఏవియో] తే=అట్టి, లోకాః=కర్మఫలములను అనుభవించెడి జన్మములు, అన్ధేన=అజ్ఞానరూపమగు [గాఢమగు]తమసా = [అజ్ఞానమనెడి] చీకటిచేత, ఆవృతాః= కప్పఁబడినవో [అట్టి] ఆత్మహనః=ఆత్మహంతకులగు, జనాః=జనులు, యే కేచ=ఎవరెవరో, తే=వారు, ప్రేత్య=మరణమునుపొంది, తాన్=దేవాదిస్థావరాంతములవఱకునుండెడి జన్మములను, అభిగచ్ఛన్తి=పొందుచున్నారు.

తా. అజ్ఞానులగువారు ఈదేహమునువిడిచినపిమ్మట అజ్ఞానముచేత కప్పఁబడియుండెడి దేవాదిస్థావరాంతములవఱకుఁగల జన్మములను వారివారికర్మానుసారముగా పొందుచున్నారని ఈమూఁడవమంత్రము అజ్ఞాననింద చేయుచున్నది.

శం.—అథేదానీమవిద్వన్నిన్దార్థోఽయం మన్త్ర ఆరభ్యతే — అసుర్యాః — పరమాత్మభావమద్వయమపేక్ష్య దేవాదయోఽప్యసురాః. తేషాంచ స్వభూతాః అసుర్యాః. నామ శబ్దోఽనర్థకో నిపాతః. తేలోకాః—కర్మఫలానిలోక్యన్తే—దృశ్యన్తే—భుజ్యన్త ఇతి జన్మాని. అన్ధేన—అదర్శనాత్మకేనాజ్ఞానేనతమసాఆవృతాః — ఆచ్ఛాదితాః. తాన్—స్థావరాన్తాన్ ప్రేత్య-త్యక్త్వేమందేహం—అభిగచ్ఛన్తియథాకర్మ యథాశ్రుతం. (యేకేచాత్మహనః) ఆత్మానంఘ్నన్తీతిఆత్మహనః. కేతే. యేఽవిద్వాంసః. కథం. తేఆత్మానంనిత్యంహింసన్తి — అవిద్యాదోషేణవిద్యమానస్యాత్మనస్తిరస్కరణాత్. విద్యమానస్యాత్మనో యత్కార్యం ఫలమజరామరత్వాదిసంవేదనాదిలక్షణం — తద్ధతస్యేవతిరోభూతంభవతీతిప్రాకృతా అవిద్వాంసోజనాఆత్మహనఉచ్యన్తే. తేనహ్యాత్మహననదోషేణసంసరన్తితే. ... 3

అవతారిక.—ఏయాత్మను చంపుటవలన అజ్ఞానులు జననమరణరూపమైన సంసారమును బొందెదరో, దీనికి విపరీతమైన జ్ఞానమువలన ఆత్మనుచంపనిజ్ఞానులు సంసారబంధము నుండి విడువంబడినవారై ముక్తులయ్యెదరో, ఆముక్తి— ఆత్మతత్త్వము ఎట్టిదనుటను ఈ మంత్రమునందు చెప్పఁబడుచున్నది.

అనేజదేకం మనసో జవీయో నైనద్దేవా ఆప్నువన్ పూర్వమర్షత్
తద్ధావతో౽న్యానత్యేతి తిష్ఠత్తస్మిన్నపో మాతరిశ్వా దధాతి. ౪

టీ. అనేజత్=తనస్థితినుండి చలింపని, ఏకం=రెండవదిలేని (భేదములేని), మనసః=మనస్సుకంటె, జవీయః=వేగముగల, (మనసః = వేగముగలమనస్సుకంటె), పూర్వం=ముందే, అర్షత్=పొందియున్న, ఏనత్=ఈప్రకృతమందు చెప్పియుండెడి ఆత్మను, దేవాః = ప్రకాశస్వరూపములగు ఇంద్రియములు, నాప్నువన్=పొందనివాయెను. తత్=ఆయాత్మ, ధావతః=పరుగెత్తుచున్న, అన్యాన్=ఆత్మభిన్నములగుమనోవాగాదీంద్రియములను, అత్యేతి=అతిక్రమించినట్లేయున్నది. తస్మిన్=ఆయాత్మస్వరూపమందు, తిష్ఠత్=ఉన్న, మాతరిశ్వా=వాయువు, అపః=ప్రాణులయొక్క చేష్టారూపములగు కర్మలను, దధాతి=నెఱపుచున్నది (ధరించుచున్నది).

తా. అజ్ఞానులు ఏ యాత్మతత్త్వమును తెలిసికొనక పోవుటచేత జననమరణరూప సంసారమును పొందుచున్నారో, జ్ఞానులు ఏయాత్మతత్త్వమును తెలిసికొనుటచేత జనన మరణరూపసంసారమును విడిచి ముక్తులగుచున్నారో, అట్టి ఆత్మతత్త్వము ఈ మంత్రముచేత చెప్పఁబడుచున్నది. ప్రకృతమందు చెప్పియుండెడి ఆత్మతత్త్వము చలింపనిదై రెండవవస్తువులేక పరిపూర్ణమై యున్నది. కావుననే మనస్సు అతివేగముతో వ్యాపించుటకు పూర్వమే ఆ యాస్థలములయందంతయు ముందుగా తాను (ఆత్మ) నిండియున్నదగుటచేత మనోవేగముకంటె అధికమైనవేగము కలిగియున్నది. ఇట్టి ఆత్మతత్త్వమును ఇంద్రియములు చూడలేవు. ఆత్మ తన్నుగుఱించి అతివేగముతో పరుగెత్తిపోవునట్టి తనకంటె వేఱైన యింద్రియములనుగుఱించి చలింపనిదయ్యె యుండియు అజ్ఞానులకు చలించుచున్నట్లే యున్నది. ఎట్లు నూలు వస్త్రమునందుపడుగుపేకలై వస్త్రరూపమగుచు ఆధారాధేయమై యున్నదో, అట్లు ఆత్మతత్త్వమందు సమస్తప్రపంచమునకు శరీరేంద్రియరూపమై సర్వము తానైయుండెడి సూత్రాత్మరూపమైన ప్రాణమగు వాయువు జీవులయొక్క కర్మలన్నుగుఱించి అగ్న్యాదిత్యాదులయొక్క జ్వలనప్రకాశాదికార్యములను విభజించుచు ధరించుచు నున్నదని ఈ మంత్రము బోధించుచున్నది.

శం.—యస్యాత్మనో౽హననాదవిద్వాంసః సంసరన్తి -, తద్విపర్యయేణ విద్వాంసో ముచ్యన్తే - తే౽నాత్మహనః. తత్కీదృశమాత్మతత్త్వమితి. ఉచ్యతే - అనేజత్. *ఏజృ కమ్పనే. కమ్పనం-చలనం. స్థిరత్వప్రచ్యుతిః. తద్వర్జితం. సర్వదా ఏకరూప మిత్యర్థః.

తచ్చైకం. సర్వభూతేషు. మనసః - సఙ్కల్పాదిలక్షణాత్ జవీయః-జవవత్తరం. కథం విరుద్ధముచ్యతే.- ధ్రువం నిశ్చలమిదం మనసో జవీయ ఇతిచ. నైషదోషః- నిరుపాధ్యుపాధిమత్త్వోపపత్తేః. తత్ర నిరుపాధికేన రూపేణోచ్యతే అనేజదేకమితి. మనసోన్తఃకరణస్య సఙ్కల్పవికల్పలక్షణస్యోపాధే రనువర్తనాత్. ఇహ దేహస్థస్య మనసో బ్రహ్మలోకాదిదూరస్థసఙ్కల్పనం క్షణమాత్రాద్భవతీత్యతో మనోజవిష్ఠం లోకే ప్రసిద్ధం.తస్మిన్మనసి బ్రహ్మలోకాదీన్ ద్రుతం గచ్ఛతిసతి ప్రథమం ప్రాప్తమివాత్మచైతన్యాభాసో గృహ్యతే - అతో మనసో జవీయ ఇత్యాహ. (నైనద్దేవాః) ద్యోతనాద్దేవాః - చక్షురాదీనీన్ద్రియాణి ఏనత్ - ప్రకృతమాత్మతత్త్వం నాప్నువన్ - నప్రాప్తవన్తః. తేభ్యో మనో జవీయః - మనో వ్యాపారవ్యవహితత్వాత్ - ఆభాసమాత్రమప్యాత్మనో నైవ దేవానాం విషయీభవతి. యస్మాజ్జవనాన్మనసోపి పూర్వమర్షత్ - పూర్వమేవ గతం. వ్యోమవద్వ్యాపిత్వాత్. సర్వవ్యాపి తదాత్మతత్త్వం సర్వసంసారధర్మవర్జితం స్వేన నిరుపాధికేన స్వరూపేణావిక్రియమేవ సదుపాధికృతాః సర్వాః సంసారవిక్రియాః అనుభవతీవావివేకినాం మూఢానామనేకమివ చ ప్రతిదేహం ప్రత్యవభాసత ఇత్యేతదాహ - తద్ధావతః-ద్రుతం గచ్ఛతో౽న్యాన్ - మనోవాగిన్ద్రియప్రభృతీనాత్మవిలక్షణాన్ అత్యేతి - అతీత్యగచ్ఛతీవ. ఇవార్థం స్వయమేవ దర్శయతి (తిష్ఠదితి) స్వయమవిక్రియమేవ సదిత్యర్థః. తస్మిన్ - ఆత్మతత్త్వే సతి నిత్యచైతన్యస్వభావే. మాతరిశ్వా-మాతరి - అన్తరిక్షే శ్వసతి - గచ్ఛతీతి వాయుః సర్వప్రాణభృత్ క్రియాత్మకః. యదాశ్రయాణి కార్యకరణజాతాని - యస్మిన్నోతాని ప్రోతాని చ - యత్సూత్రసంజ్ఞకం సర్వస్య జగతో విధారయితృ - స మాతరిశ్వా. అపః - కర్మాణి ప్రాణినాం చేష్టాలక్షణాని, అగ్న్యాదిత్యాదీనాం జ్వలనదహన ప్రకాశాభివర్షణాదిలక్షణాని, దధాతి - విభజతీత్యర్థః. ధారయతీతి వా. * భీషాస్మాద్వాతః పవతే ఇత్యాదిశ్రుతిభ్యః. సర్వాహి కార్యకరణాదివిక్రియా నిత్యచైతన్యాత్మస్వరూపే సర్వాస్పదభూతే సత్యేవ భవన్తీత్యర్థః. ... ౪

అవ.—పూర్వమంత్రమునందుఁ జెప్పినట్టి యభిప్రాయమునే యీమంత్రమును బోధించుచున్నది. ఏలన, ఆవిషయమునందే ప్రవృత్తికలుగవలయునని మఱల దానినే చెప్పుచున్నారు.

తదేజతి తన్నైజతి తద్దూరే తద్వన్తికే ।
తదన్తరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః. ౫

టీ. (యత్ = ఏ ఆత్మతత్త్వము, ప్రకృతం = ప్రస్తుతమైనదో), తత్ = ఆ ఆత్మతత్త్వము, ఏజతి = చలించుచున్నది. తత్ = ఆ ఆత్మతత్త్వము, నైజతి = చలింపదు

టీ. తత్=ఆ ఆత్మతత్త్వము, (అవిదుషాం=అజ్ఞానులకు,) దూరే = దూరమందును, తద్వత్=ఆప్రకారముగానే, (విదుషాం=జ్ఞానులకు), అన్తికే=సమీపమునందును, తత్=ఆఆత్మత్వము, అస్య=ఈ, సర్వస్య=సమస్తజగత్తునకు, అన్తః=మధ్యమందును, తదు=ఆఆత్మతత్త్వమే, అస్య = ఈ, సర్వస్య=సమస్తజగత్తునకు, బాహ్యతః = వెలుపలను, [అస్తి=కలదు.]

తా. ఇప్పుడు చెప్పఁబడెడి ఆ యాత్మతత్త్వము తాను చలింపనిదై యుండియు, ఎట్లు అజ్ఞానులకు చలించుచున్నట్లుగను, దూరమందున్నట్లుగను తోఁచుచున్నదో, అట్లే జ్ఞానులకు సమీపమందున్నట్లుగను, సర్వప్రపంచమునకు లోపలను వెలుపలను ఆకాశము వలె వ్యవధిలేక నిండియున్నట్లును తోఁచుచున్నదని ఈ మంత్రము బోధించుచున్నది.

శం.—నమన్త్రాణాంజామితాస్తీతిపూర్వమన్త్రోక్తమప్యర్థంపునరాహ - తత్ - ఆత్మతత్త్వం. యత్ప్రకృతం. ఏజతి - చలతి. తదేవచనైజతి - స్వతోనైవచలతి. అచలమేవసచ్చలతీవేత్యర్థః. కించ - తద్దూరే - వర్షకోటిశతైరప్యవిదుషామప్రాప్యత్వాద్దూర ఇవ. తద్వదన్తికే-సమీపేఅత్యన్తమేవవిదుషాం. ఆత్మత్వాత్. నకేవలందూరేఅన్తికేచ-తదన్తరే - అభ్యన్తరేస్యసర్వస్య. * ఆత్మాసర్వాన్తరఇతిశ్రుతేః. అస్యసర్వస్య - జగతో నామరూపక్రియాత్మకస్య తదుసర్వస్యాస్యబాహ్యతః - వ్యాపిత్వాత్ - ఆకాశవన్నిరతిశయసూక్ష్మత్వాదన్తః. * ప్రజ్ఞానఘనఏవేతిశాసనాన్నిరన్తరం. ... ౫

అవ.—పూర్వోక్తావతారిక నిట ననుసంధించునది.

యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవానుపశ్యతి
సర్వభూతేషు చాత్మానం తతో నవిజుగుప్సతే. ౬

టీ. యస్తు=ఏజ్ఞాని, సర్వాణి = సమస్తములైన, భూతాని=భూతములను, ఆత్మన్యేవ=ఆత్మయందే, అనుపశ్యతి=చూచుచున్నాఁడో, సర్వభూతేషుచ=సమస్తభూతములయందును, ఆత్మానం = ఆత్మను (తనను), అనుపశ్యతి = చూచుచున్నాఁడో, (సః=ఆజ్ఞాని), తతః=ఆప్రకారముచూచుటవలన, నవిజుగుప్సతే = నిందించుటలేదు.

తా. అట్టి ఆత్మతత్త్వమును తెలిసికొనియుండెడి ఏజ్ఞాని సర్వభూతములను తనయందును, సర్వభూతములయందు తన్నును, చూచుచున్నాఁడో, వాఁడు అట్లుచూచుటచేత సర్వము ఆత్మస్వరూపమగుటవలన, నిందచేయఁడని ఈ మంత్రము బోధించుచున్నది.

జ్యోతిషికు లున్నచోటమాత్రము పెక్కురుగూడి ప్రశ్నలడుగుచుండిరి. మొగలాయిపాదుషాహాలకాలమున జ్యోతిష్కులకు అధికగౌరవము కలదు. ఆకాలమున జ్యోతిషమునందు ప్రజల కధికాసక్తి కల్గియుండెను. అయినను ఔరంగజేబు కనిష్ఠపుత్త్రుఁడైన అక్బరు జ్యోతిష్కుల మాటను నమ్మి మంచిదినమున యుద్ధమునకు బైలుదేరవలయు నని యెంచి ఆలస్యము చేయుచుండుటను దెలిసికొన్న ఔరంగజేబు తనబుద్ధిబలముచేత అక్బరు ప్రయత్నమును విఫలము చేసినాఁడు.

ఢిల్లిలో చాందినీచౌకునందు జ్యోతిషికుఁడు తన యెదుటనున్న పీటపై పుస్తకమునుంచికొని చిత్రాసనమునఁ గూర్చుండి యుండెను. నూర్లకొలఁది స్త్రీలు వానిం బరివేష్టించి తమతమ యదృష్ట మేలాగున్నదో చెప్పవలయు నని యాతురపడి యడుగుచుండిరి. కొందఱు దూరదూరముగఁ గూరుచుండి సమయము నెదురుచూచుచుండిరి. రాణివాసము వారు సైతము లజ్జలేక తమభాగ్య మెట్లున్నదో తెలిసికొనవలయు ననెడి కుతూహలముతో వానియొద్దఁ జేరి యడుగుచుండిరి. అచ్చట అవగుంఠనవతియైన యొకయువతి అట్టిట్టు తిరుగుచుండెను. దానికి జ్యోతిష్కుని సమీపమునకుఁ బోవుట కిష్టము ; అయినను అవకాశము దొరకలేదు. ఆసమయమున నొకఁడు గుఱ్ఱము నెక్కి పోవుచుండెను.

ఆతురగారూఢుఁడు యువకుఁడుగ నుండెను. వాఁడు మొగలాయి వంశస్థుఁ డని తోఁచినది. వాఁడు సుందరపురుషుఁడు. వాని వస్త్రములు యథాయోగ్యముగ నుండినవి. వానిని చూచినంతనే గొప్పకుటుంబమున జన్మించినవాఁ డని తోఁచెను. వానిగుఱ్ఱమును మంచిజాతి గుఱ్ఱముగ నుండెను. జనస్తోమ మగుటంబట్టి వాఁడు గుఱ్ఱమును మెల్లగా నడపించికొని పోవుచుండెను. అట్టిట్టు చూచుచున్న యువతి వానినిచూడఁగానే వేగముగఁబోయి లగామునుబట్టి నిలిపి ఖాన్ సాహేబుగారు ముబారక సాహేబులవారు కదా ? అనెను.

మబారక—నీ వెవరు ?

యువతి—ఏ అల్లా! నన్ను మఱచితివా ?

మబారక—దరియా కాదా ?

దరియ—ఔను.

మబారక—ఇక్కడి కేల వచ్చితివి ?

దరియ—నే నెచ్చోటికిని పోవుదానను, నీ యాక్షేపణ యేమియు లేదు కదా ?

మబారక—నీవెచ్చటికిపోయిన నాకేమి ? నీవు నాదానవుకావుకదా ? నీకేమేని కావలసినచో అడుగుము.

దరియా చెవులుమూసికొని—నీ ధనము నా కేల ? అది హారాం (దోషము).

మబారక—అట్లయినచో నీవు నన్నేల నిల్పితివి ?

దరియాబీబి దిగినచోఁ జెప్పెద ననెను. మబారకుఁడు గుఱ్ఱము నుండి దిగి దరియనుజూచి చెప్పు మనెను.

దరియ—ఈగుంపునడుమ జ్యోతిష్కుఁడొకఁడు కూర్చుండియున్నాఁడు. వాఁడీయూరికి క్రొత్తవాఁడు. ఫలము చక్కఁగాఁ జెప్పుచున్నాఁడట. నీచేతిని వానికి చూపుము.

మబారక—నాఫలముతో నీ కేమిపని ? నీవు చూపుము.

దరియ—నాదిచూపి ప్రయోజనము లేదు. నీది చూపుటవలన ఫలము కలదు.

అని చెప్పి దరియాబీబి వానిచేయిపట్టి లాగికొనిపోయెను.

మబారకుఁడు, నాగుఱ్ఱమును పట్టుకొనుట కెవ్వరును లేరు. నేను దానిని చెట్టునకుఁ గట్టివచ్చెద, అని చెప్పి, దానిచేతిపట్టును వదలించికొని పోయి గుఱ్ఱమును చెట్టున గట్టి మఱలి వచ్చెను.

ముబారకుడు జ్యోతిష్కునియొద్ద కేగునపు డందఱును దారి విడిచిపెట్టిరి. వానివెంట దరియాబీబియు పోయెను. ముబారకుడు జ్యోతిష్కునకు చేతిని చూపెను. వాడు చాలసేపుచూచి యేదో చెప్పి, పిదప, 'మీరుపోయి పెండ్లిచేసికొనుడు' అనెను.

అప్పటనే చాటున నిలిచియున్న దరియాబీబి 'పెండ్లయినది' అనెను.

జ్యోతిష్కుడు—ఆమాట చెప్పెడివా రెవరు?

ముబారక—అది యొకపిచ్చిది, దానిమాటలతో పనియేమి? నాకెట్టి యువతి భార్యకాగలదు? చెప్పెదరా?

జ్యోతిష్కుడు—మీరొక రాజపుత్రిని వరింతురు.

ముబారక—అందువలన లాభమేమి?

జ్యోతిష్కుడు—గొప్పయుద్యోగము లభించును.

ఆచోటనున్న దరియాబీబి, యుద్యోగముతోగూడ మృత్యువును లభించును, అనినది.

జ్యోతిష్కుడు—ఎవ రీమాట చెప్పినది?

ముబారక—అది పిచ్చిది.

జ్యోతిష్కుడు—అది పిచ్చిదికాదు. ఇంక నేనేమియు జెప్పను. పోండు, అనెను.

ముబారకున కేదియు బోధపడలేదు. జ్యోతిష్కునకు బహుమాన మిచ్చి, దరియాబీబిని పిలిచెను. అది పలుకలేదు. పిదప సందులయందు పరికించిచూచెను. అది కనబడలేదు. అంతట వాడు విసుక్కొని గుఱ్ఱము నెక్కి కోటవైపు వెడలిపోయెను.

7. జేబ ఉన్నిసా.

దరియాబీబి సమాచారవిక్రయ మే మాయెను? సమాచారము నెవరికి విక్రయించుట ? ఈవిషయమును దెలిసికొనుటకు మున్ను మొగలాయిచక్రవర్తియొక్క అంతఃపుర పరిచయము నొకింత తెలిసికొనవలయును.

భారతవర్షస్త్రీలు రాజ్యశాసనమునందు సమర్థు లని పేర్కొనం బడియున్నారు. పశ్చిమఖండమునందు జినోబియా, ఇసబెలా, ఎలిజబెత్, కేథరైన్ అను యువతులు మాత్రమే కలరు. భరతఖండమునందన్ననో పలువురు రాజకుల జారలు కలరు. మొగల్ సమ్రాట్ కన్యక లెల్ల రీవిషయమునందు దక్షులు. అయినను, వారు రాజనీతియం దెంతటి నైపుణికలవారో అంతటి భోగపరాయణలు. ఔరంగజీబునకు జాహానార్, రోషన్నార్ అను నిర్వురు తోఁబుట్టువులు కలరు. జాహానార్ అనునది షాహజహానునికి ప్రధాన సహాయకురాలు. షాహజహాన్ దానితో నాలోచింపక యేకార్యమును జేయువాఁడుకాఁడు. దానిమాటచొప్పున వర్తించి కీర్తికాముఁ డాయెను. వాఁడు తండ్రికి హితుఁడై యుండెను. అయినను వాఁడెంతటి పరిమాణగుణవిశిష్టతచే కార్యదక్షుఁడని పేర్కొనఁ బడుచుండినాఁడో అంతకంటె నెక్కువ పరిమాణముగల యింద్రియ లోలుఁడునై యుండినాఁడు. ఇంద్రియ పరితృప్తికై లెక్కలేని జనులు వాని యనుగ్రహమునకుఁ బాత్రులై యుండిరి. వారిపేర్ల నెల్ల యూరోపియన్ యాత్రికులు వర్ణించియున్నారు. అయినను మేము ఆచెడి పెలప్పేర్లను వ్రాయుటకు సాహసింపము.

రోషన్నార్, తండ్రిని విరోధించి ఔరంగజీబుపక్షము నవలంబించి యుండినది. ఇద్దియు జాహానార్ వలె రాజనీతివిశారదయై యుండినది. ఇంద్రియవిచారమునందు విచారహీనయై తుష్టినొందని దై యుండినది.

ఔరంగజేబు తండ్రిని పదచ్యుతుని కావించి చెఱలోనుండి రాజ్యాపహారముచేయుటకు ప్రయత్నపడినపుడు రోషన్నార్ వానికి సహాయమై యుండినది. ఔరంగజేబు దానిమాట జవదాటకుండి నాడు. ఔరంగజేబు రాజ్యకాలమునందు రోషన్నార్ రెండవపాదషాహాస్థాన మలంకరించినదై యధికారము చేయుచుండినది.

ఎవ్వరికైనను జయకాలము శాశ్వతము కాదు కదా ? రోషన్నార్ మహాపదవికి మహాపదసంభవించుకాలము సమకూడెను. దానికి ప్రతికృతియై మహాశక్తిశాలిని యొక్కతె తలయెత్తెను. ఔరంగజేబునకు ముగ్గురుకన్యకలు గలరు. చెఱయందున్న తన యన్నయొక్క యిర్వురు కొమారులకును తనకనిష్ఠపుత్రికల నిర్వురనిచ్చి పెండ్లిచేసెను. పెద్దదైన * జేబఉన్నీసా అనునది పెండ్లిచేసికొనక వసంతకాలభ్రమరమెట్లు ప్రతిపుష్పమునందలి మధువును గ్రోలుచు సంచరించునో అట్లు సంచరించుచుండినది. ఇంతమాత్రమేగాక, మేనత్తకు పోటియై మెలఁగుట కారంభించినది. మఱియు మేనత్తమహిమను తండ్రికి వివరించుచుండినది. తత్ఫలముగా రోషన్నార్ పృథివినుండి యదృశ్యయైనది. పిమ్మట, జేబఉన్నీసా మేనత్తయొక్క పదమర్యాదయు, దానిపదానతజనులను బొందినది.

పదమర్యాద యని చెప్పితిమి; దాని యభిప్రాయ మేమనఁగా, పాదుషాయొక్క అంతఃపురములో ఖోజాలకుతప్ప తక్కిన యేపురుషునకును ప్రవేశము లేదు; అంతఃపురసంరక్షణార్థమై యొక స్త్రీసేన కలదు. ఏలాగు హిందూరాజులు ముసల్మాన్ స్త్రీలను రాణివాసమునకు కావలి యుంతురో, ఆలాగు మొగలాయిరాజులు తమయంతఃపురమున తార్తారజాతి స్త్రీలను రక్షణార్థమై నియమించుచుండిరి. ఈ స్త్రీసైన్యమున కొక నాయిక కలదు. అది సేనాపతి స్థానమునందుండునది. దాని పదవిగొప్పది.

---

* మహమ్మదీయు లెల్లరు జేబ-ఉనీసా, లేక, జెయిబ-ఉన్నిసా అనెదరు. కొన్ని గ్రంథ ములందు జేబున్నీసా అని పొరఁబాటుపడి వ్రాసిరి.

దానికి తగిన జీతమును కలదు. ఈయధికారమునందు మున్ను రోషనార్ యుండినది. అది యున్నట్లుండి భూమియందుండి మాయమైపోయినది. అది మఱుఁగైపోయినమీఁద, ఆపదవిని జేబఉన్నీసా పొందినది. అది మొదలు *రంగమహాలునకు సర్వాధికారిణి యాయెను. స్త్రీలెల్లరును దానిమాటకు లోఁబడి నడచుకొనుచుండిరి. అనఁగా ప్రతీహారులు, ఖోజాలు, చాకిరిచేయువారు, కావలివారు, బోయీలు, వంటచేయువారు, అందఱును దానిమాటచొప్పున వర్తించుచుండిరి. కాఁబట్టి అది తనయిష్టము వచ్చిన మహాలులోనికి పోవుట కాటంకము లేకుండినది.

మఱియు నిరుతెగలవారికి మాత్రము అంతఃపురప్రవేశము కలదు. మొదటితెగవారు ప్రణయభాజనులు, రెండవతెగవారు సమాచారములను విక్రయించి ధనము గైకొని పోవువారు.

జేబఉన్నీసా రాజనీతియందతి సమర్థురాలని ముందే చెప్పియున్నాముకదా. మొగల్ సామ్రాజ్యమనెడి నావయొక్క చుక్కాని దానిచేతియందుండెను. అది మొగల్ సామ్రాజ్య నక్షత్ర మని పేరెత్తినట్టిది. రాజకార్యధురంధురుల కెప్పుడును వేగులవారితోఁ బనికలదని వేఱుగఁ జెప్పవలయునా? శ్రీరామచంద్రుఁడు మొదలుకొని బిస్మార్కువఱకును గలవారెల్లరు దీనికి ప్రమాణభూతులై యున్నారు. జేబఉన్నీసా ఈ రహస్యమును చక్కఁగా నెఱిఁగినట్టిది. అది పలుచోటులలోని వృత్తాంతములను సంగ్రహించుచుండినది. అందులకై కొందఱను నియమించియుండెను. వారిలో చిత్రములువ్రాయు ఖిజర్ షే కొకఁడు. వీనితల్లి పలుచోటులకేఁగి చిత్రములను విక్రయించుచు నచ్చటచ్చటఁగల వృత్తాంతములను దెలిసికొనివచ్చి కొమారునితోఁ జెప్పుచునుండును. ఖిజర్ షేక్ తనభార్యయైన ఫాతిమాతోఁ జెప్పును. అది దరియాతోఁ జెప్పును. దరియాబీబియొక్క అక్క సుర్మా అత్తరు మొదలగు వస్తువులను విక్రయించు

* పాదుషా అంతఃపురమునకు రంగమహాల్, లేక, మహాల్ అని పేరు.

నెపమున ఢిల్లీనగరములోని సమాచారములను సంగ్రహించికొనివచ్చి దరియాబీబికి చెప్పుచుండెను. దరియాబీబి జేబఉన్నీసాకు తెలియఁజేయు చుండును. జేబఉన్నీసా వారమునకొకసారి వృత్తాంతములను జెప్పువారికి ధన మిచ్చుచుండును. దీనికే 'సమాచారవిక్రయ' మని మున్ను చెప్పినారము. వార్తలను దెచ్చువారు ప్రవేశించుట కాటంకము లేకయుండు నిమిత్తమై అట్టివారికెల్ల జేబఉన్నీసా పరవానా యిచ్చియుండెను. అట్టి పరవానా దరియాబీబికిని కలదు. అది రహస్యమును శురులెఱుంగ కుండుటకై సుర్మావిక్రయించుదానివలె తనకిష్టమువచ్చినపు డంతయు రంగమహాలునకుఁ బోవుచుండును.

అయినను ఆదినము దరియాబీబి అంతఃపురమునకుఁ బోవునపుడు హఠాత్తుగా విఘ్నము సంభవించెను. ఆ వేళకు మబారకుఁడు రంగ మహాలునకుఁ బోయి యుండెను. అందువలన అది కొంచెముసేపు తాళి మహాలునకుఁ బోయెను. అట్లుపోయియు జేబఉన్నీసా విలాసగృహము నందే మబారకుఁ డుండెను. ఆ సంగతి నెఱింగి దరియాబీబి యేమియు నెఱుఁగనిదానివలె నొకచోట నొదిగియుండినది.

---

8. ఐశ్వర్యనరకము.

ఢిల్లియందు సారభూతమైనది ఢిల్లికోట. కోటయందు సారభూత మైనది రాజప్రాసాదమాలిక. ఈరాజప్రాసాదములం దున్నంత ధనరాశి యు, రత్నరాశియు, రూపరాశియు, పాపరాశియు, ఈభారతవర్షమునం దుండునవి యంతయు చేర్చినను అచ్చట నుండుదానికంటె చాలతక్కువ గనే యుండును. రాజప్రాసాదములందు సారభూతమైనది యంతః పురము. ఇది కుబేరకందర్పులరాజ్యమై యుండినది. సూర్యచంద్రులకు ప్రవేశము లేదు. యముఁడు గోప్యముగ ప్రవేశింపవచ్చునేగాని బహిరం గముగాఁ బ్రవేశింపఁడు, వాయువునకు గతిరోధమై యుండినది. అందలి

చిన్న చిన్న గదులు విచిత్రములై యుండును. ఆ గదులయొక్క అలంకారములును, అచ్చటి యువతీజనుల యలంకారములును విచిత్రములై కానంబడును. ఇట్టి రత్నఖచితమైనదియు ధవళశిలానిర్మితమైనదియు నగు కక్ష్యాంతరము లెచ్చోటను లేవు. ఇచ్చటఁగల నందనవనమును నిందించెడి యుద్యానవనములవలె వేఱెచ్చటను గానంబడవు. రంభాదులను తిరస్కరించు సుందరీజనులనుండలి యెయ్యెడను లేదు. ఇంతటి భోగవిలాసాదులు మఱెక్కడ నుండవు.

ఇంతటి రమ్యప్రదేశమునడుమ జేబ ఉన్నీసాయొక్క ఆమోదముకొఱకు నిర్మింపఁబడిన విలాసమందిరము కలదు. ఆమందిరము శ్వేతకృష్ణ శిలామయప్రదేశము. గోడలన్నియు శ్వేతమర్మరశిలానిర్మితములు. ఆ గోడలయందు రత్నములచే నిర్మింపఁబడిన లతలు, పుష్పములు, ఫలములను వివిధరత్ననిర్మితపక్షులాలతాదులను నాసాగ్రములతో పొడుచుచుండునట్లును; నీలరత్నభ్రమరములు రత్నపుష్పములందలి మధువును గ్రోలుచుండులాగునను నిర్మింపఁబడి యుండినవి. గోడలలో కొంచెముఎత్తున దర్పణములు వ్రేలఁగట్టఁబడి యుండినవి. అవి బంగారు కుచ్చులతో తనరారుచుండినవి. ఆప్రదేశమునందు నవనవ్యాసమాగమోద్గతమైనదియు కోమలమైనదియు నగు లేతపచ్చికకంటె మృదువైన రత్నకంబళము పఱచియుండినది. దానిమీఁదనున్న గజదంతములచే నిర్మింపఁబడిన పర్యంకమునందు జరీపనిచేసిన మొకమల్ మెత్త పఱవబడియుండెను. దానిచుట్టు చిన్న చిన్న బల్లలపై సుగంధపుష్పములు, వివిధపరిమళద్రవ్యములు, నానావిధములైన మద్యపూరిత కాచపాత్రములు, ప్రయత్నపూర్వకముగా సిద్ధముచేయఁబడిన తాంబూలము నుంపఁబడియుండినవి. ఇట్టి విలాసగృహమునం దర్ధరాత్రియందు వాతాయనపథమున ప్రౌఢమైన జేబ ఉన్నీసా అమూల్యవస్త్రాభరణాలంకృతయై పానపాత్రను చేతనుంచికొని నక్షత్రశోభను వీక్షించుచు, చల్లనిగాలిచే పుష్పమండితమస్తకమును శీత

వసుదేవాదులు ప్రస్తుతింపఁ గమలావర్ధిష్ణుఁ డావిష్ణుఁ డే
వసుదేవాత్మజుఁడై జనించె సుగుణవ్యాపారపారీణతన్. 120

క. నూతనలీలల నందుని, కేతనమునఁ బెరుఁగుచుండి కృష్ణుఁడు కడిమిం
బూతనయనియెడు నసురిన, చేతనఁ గావించె భువనచిత్రము గాఁగన్. 121

క. నికటమున దనుజమాయం, బ్రకటంబగుచుండు శౌరిఁ గని పటుబలయుతుఁడై
శకటంబొకటి ముకుందుఁడు, వికటంబుగఁ గూలఁదన్ని విబుధులు పొగడన్. 122

సీ. మాయతాసురుఁ ద్రుంచె మద్దులఁ బెకలించెఁ గినిసి వత్సాసురుఁ జంపెఁ దునిమె బకుని
నఘదానవునిఁ గూల్చె నలరి కాళియు నొంచె దవశిఖి ద్రుంచెఁ గోత్రము ధరించె
శంఖచూడునిఁ దేర్చె సాధించె వృషదైత్యుఁ గేశి నణంచె ముగించె వ్యోమునుఁ
జాణూరుఁ దెగటార్చెఁ జక్కాడెఁ గంసునిఁ దవిలి యొయ్యనఁ గాలయవనుఁ జిదిమె
నలజరాసంధముఖ్యులౌ ఖలులఁ దఱిమె, ద్వారకయనంగ నొకరాజధాని నిలిపె
బాంధవులకెల్ల నిత్యశుభంబు లొసఁగ, మనుజమాత్రుండె దేవకీతనయుఁ డరయ. 123

చ. సకలబుధానుసారి యదుశౌరికిఁ గన్య నొసంగి భూమినా
యక శుభలీలలన్ వెలయుటందము పొందుమనందు నీవు నే
యొకనృపసూతికిన్ వికసితోత్పలనేత్ర నొసంగఁ జూచుట
ల్లికట రసాలమొల్లక చలించి ముసిండిఫలంబుఁ గోరుటల్. 124

రుక్మి కృష్ణునిఁ దూలనాడుట.

క. అని సభ్యులాడు పలుకులు, తనచెవులకు ములుకులగుచుఁ దగిలినఁ గోపం
బునఁ గటములదర నందఱుఁ, గనుఁగొని యప్పుడనియె రుక్మి గర్వోద్ధతుఁడై. 125

చ. అవు నవు మంచిపెద్దలె బళా సరిపోలు నిమ్మూల నూరకే
చివుకులకొందుఁ జొప్పడని చేసలు వెట్టుచు గట్టిపట్టుగాఁ
జెవులకు ముల్కులై వినఁగఁ జెల్లని పల్కులు మాటిమాటికిం
దవిలి వచింపఁ జాఁగితిరి దబ్బరలింకను జాలు నూరకే. 126

తే. మదిని మీమాటె పరమధర్మంబటంచు, నమ్మియుండినఁ గార్య మెంతయును జెడదె
పెద్దలనియెడి గంపంత పేరె కాని, బుద్ధి ముదిమది దప్పినఁ గొద్దిగాదె. 127

ఉ. గొల్లలయిండ్లఁ బాల్పెరుగుఁ గొల్లలుగాఁ దిని సతతంబుఁ ద్రావి ను
ట్టిల్లి యరణ్యదేశములఁ ద్రిమ్మరు క్రేపులకాపరిన్ గడున్

బల్లిదుఁ డంచు నెన్నెదరు నవ్విదుభారి నెఱుంగ కియ్యెడం
దెల్లముగా గొల్లబోయనికి బింకము బంటుఁదనంబు గల్గునే. 128

చ. చిఱుతకనుండి బ్రొక్కుటయుఁ జెట్లు పెకల్చుట పాలొసంగు దా
నవి భుజగాలఁ ద్రొక్కుట వనంబునఁ బామును గొంగ నెద్దు వా
రకమును గర్దభంబును విరోధు లటంచుఁ దలంచి చంపుటల్
శివశివ విక్రమంబు లని చెప్పఁగఁ జిత్రములయ్యె నియ్యెడన్. 129

కం. మంచిది మామ లు కిష్టుఁడు, వంచింపఁగవలదు బాంధవమునకుఁ దగునే
క్రించుఁడయి మేనమామం, ద్రుంచిన ఖలుఁ డెంతబలయుతుం డైయున్నన్. 130

చ. సరిసరి మాపిచార ఖంకఁ జాలు శరీమసు మోపమానభా
సురసుకుమారయై సకలసూరిజనాభినుతోల్లసద్గుణా
కర యగు రుక్మిణిం బసులకాపరి కియ్య మదిం దలంతురే
గురుతరరత్నహార మొకక్రోఁతి మెడం దవిలింపఁ జూతురే. 131

కం. మీకిష్టం బని వరచా, మీకరనిభగాత్రి నెట్లు మీఁ దెఱుఁగక నేఁ
డాకటిగొల్లకొసంగుదురు, కాకి మెడం దొండపండు గట్టినభంగిన్. 132

చ. కటకట సర్వభూభరణకారణభూరిభుజాగ్రజాగ్రదు
త్కటపటుశింజినీనినదకార్ముకముక్తశరాహృతారిరా
ట్కటపటలుండు భీష్మకనృపాలుఁ డనం బ్రభమీటి యాతఁడే
కుటిలత నొంది గొల్లనికిఁ గూఁతు నొసంగిన నవ్వరే జనుల్. 133

కం. మావాక్యము గొఱగాదని, తా వేఱొకటనుట వడుచుఁదన మిది యనుచున్
భావింపక దయఁజూడుఁడు, వేవిధములఁ గేలు మొగిచి వేఁడెద మిమ్మున్. 134

తే. ఘనుల కెల్లను దమదెందమునకు నిష్టు మగుతెఱంగున నొనరింపఁదగును గార్య
'మాత్మబుద్ధిస్సుఖం చైవ' యనెడు వచన, మరయ నిర్ధారితిపై నిశ్చయంబు గాదె. 135

కం. శశిముఖి యగు రుక్మిణి న, వ్వసుపాలునకొసఁగ నొల్లఁ బదివేలైనన్
వశీకృతవరబలుఁ డగు, శిశుపాలున కిపుడు పెండ్లిసేయుదుఁ బ్రీతిన్. 136

ఉ. సంగరరంగరంగదరిసామజభీమజవప్రదీపితో
త్తుంగనృపేంద్రుఁ డంగభవతుల్యమనోహరమూర్తి భూమిభృ
త్పుంగవవర్ణనీయపరిపూర్ణగుణాకరుఁ డిందుచంద్రికా
భంగయశోన్వితుండు శిశుపాలుఁడు చూడ నృపాలమాత్రుఁడే. 137

తే. అనుచుఁ బెద్దల నదలించి యాడురుక్మి, మాట గాదన కపుడు భీష్మకన్నృపాలుఁ
డొనర న్వారాజునకుఁ గన్యనొసఁగఁదలఁచి, యవిరళామోదమానసుఁ డై చెలంగ. 138

క. అని శౌనకాదిమునులకు, ఘనుఁ డాసూతుండు దెలుపు గతిని పరీక్షి
జ్జనపతికి శుకుఁడు చెప్పిన, విని యవ్వలికథయుఁ దెలియ వినఁ గోరుటయు౯. 139

మ. పురహూతాబ్జభవాచ్యుతార్చితపదాంభోజాతకీర్త్యాపనీ
ధరకన్యాకుచకుంభసంభృతలసత్కస్తూరికాశాదమే
దురదోరంతరహారహీరశరగోదుగ్ధేందురత్నావళీ
శరదభ్రాభ్రధునీసితాభ్రశశభృత్సంశుభ్రగాత్రప్రభా. 140

క. కనకాచలరుచిరశరా, సనకాకోదరవిభూష సనకాదినుతా
వనకారణ గుహకరిముఖ, జనకా నుతచరిత దీనజనకాంక్షితదా. 141

తరల. సమరభీషణ సత్యభాషణ సారసాహితభూషణా
సమదవారణ చర్మధారణ సంతతాగసుకారణా
ప్రమథనాయక భద్రదాయక పద్మలోచనసాయకా
శమనశిక్షక సానురక్షక శత్రుగర్వవిమోచకా. 142

మాలిని. సరసగుణకలాపా సర్వలోకప్రదీపా
సురుచిరతరరూపా శోషితాశేషపాపా
పరిహృతసుమచాపా భాసురోగ్రప్రతాపా
నిరుపమహరిరోపా నిత్యసత్యానులాపా. 143

గద్యము. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్య ధురంధర
కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్త్ర బుధజనవిధేయ
తిమ్మయనామధేయ ప్రణీతంబైన రుక్మిణీపరిణయం
బను శృంగార ప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీకృష్ణాయనమః.

రుక్మిణీపరిణయము

ద్వితీయాశ్వాసము.

క. శ్రీరుచిరతరసితాంగా, కారుణ్యామయాంతరంగ కలుషవిభంగా
పారావారనిషంగా, గోరాజోన్నతతురంగ కుక్కుటలింగా. 1

తే. అవధరింపుము మును శౌనకాదిమునుల, కనఘుఁ డాసూతుఁ డెఱిఁగించినట్లు వ్యాస
సుతుఁడు సుమహితకౌతుకోన్నతిని భరత, కులున కవ్వలికథయును దెలుపఁ దొడఁగె.

క. నరవర విను భీష్మకభూ, వరుఁ డాక్రియఁ బుత్త్రినయను వశుఁడై పుత్త్రీ
పరిణయకార్యారంభ, స్ఫురణం జెలఁగె నొక్క శుభకరవేళన్. 3

భీష్మకుఁడు రుక్మిణిని శిశుపాలున కిచ్చునట్లు సందేశ మంపుట.

ఉ. రమ్ము రయంబె కుండినపురమ్మునకున్ సచివాప్తబంధుజా
తమ్ములఁగూడి నీ కవితథమ్ముగ నిచ్చెద రుక్మిణిన్ వివా
హమ్మొనరింతు రాజనివహమ్ములు మెచ్చఁగ నంచు జాళువా
కమ్మ లిఖించి పంచెఁ గౌతుకమ్మలరన్ శిశుపాలుపాలికిన్. 4

ఉ. పంచిన లేఖఁ గాంచి శిశుపాలుఁడు తద్దయు నుత్సహించి య
భ్యంచితకాంచనాంబరచయంబు రయంబున మాత కప్పడి
ప్పించి సమస్తబాంధవులఁ బెద్దల సంగడికాండ్ర నెల్ల రా
వించి వివాహలేఖఁ జదివించిన వారలు సంభ్రమించుచున్. 5

తే. మచ్చిపనియయ్యె నిపుడు భీష్మకునితోడఁ, జుట్టఱికమబ్బె నెంతయు సులభమగుచు
నిందలకు సంశయింపఁగ నేటి కింక, శోభనోద్యోగ మాచరించుట మతంబు. 6

చ. అదియునుగాక రుక్మిణి యొయారము సారమయూర సారెకున్
వదలక భూసురేంద్రు లనవద్యగతిన్ నుతియింతు రానవాం

బుధనికరోపమానకచంబోలరు పన్నగరాజకన్యలున్
సదమల సిద్ధసాధ్యసురచారణకన్యలు రాజకన్యలున్. 7

చ. అలికులవేణియుం బిసరుహాననమున్ నిడువాలుఁజూపులున్
జిలిబిలిపల్కులుం దళుకుఁజెక్కులు కెంజిగురాకుమోవియుం
గులుకుమిటారిగుబ్బలును గొప్పపిఱుందులు లేఁతనవ్వులుం
గల యలమక్షిణిం బొగడఁగాఁదరమే పరమేష్ఠికైనియున్. 8

ఉ. సారముముద్దుఁబల్కు ఘనసారము నిద్దపు మేనితావికా
సారము నాభిరంధ్రము విసారము తేటమిటారిమూపు శ్రీ
కారముకర్ణయుగ్మము చొకారమునవ్వు మొగంబు షట్పదా
కారముకొప్పు సన్మధువికారముమోవి వధూలలామకున్. 9

క. కనకంబె మెయివన్నియ, కనకంబే గళము విమలకమలేక్షణకున్
ఘనమేజఘనము మేచక, ఘనమే చకచకలనలరు కచ మంగనకున్. 10

క. లికుచంబులుగద జవరా, లికుచంబులు తేంట్లు సైఁదలికదంబులు లే
త కరంబులు కెందమ్ములు, మకరంబులుజంఘ లాహోమకరాననకున్. 11

తే. మందమానవ నెన్నడు మందమాన, భంబు సరసాళికనకకుంభంబులంబు
చందమామకుఁదులమోము చందమామ మ, నోజ్ఞతాపులుదాపులు రాజసుతకు.

సీ. తరుణేందుబింబంబుఁ దచ్చంద్రికాతతి నదలించు నానన హాసములను
దంతికుంభంబులఁ దద్గమనంబుల నపహసించు నురోజ యానములను
దర్పకాశుగములఁ దచ్ఛరాసనములఁ బూని రోదించు దృగ్భ్రూయుగములఁ
దామరపువ్వులఁ దద్బిసశ్రేణులఁ బరిభవించు పదాంఘ్రిబాహువులను
శరధివీచులఁ దన్మహాసైకతముల, గదుముఁబోదలు వళిత్రయకటితటములఁ
జంపకంబులఁ దన్మృదుసౌరభముల, మొనయు నాసాంగవాసనలను వధూటి. 13

క. ఆకామిని నుద్వాహం, బై కాముని గెల్చి చిరతరానందరసా
స్తోకగతిన్ వసియించుట, నాకాధికసౌఖ్యలీల నలరుట కాదే. 14

ఉ. మంచముకోటఁ దేనెయిడుమాడ్కిఁ దనంతనె తానె యిప్పుడా
చంచలనేత్ర నీఁదలఁచి సారయశుం డగుసుందివేశ్వరుం
డంచితలీలఁ గాంచనమయం బగుశోభనశోభియంపి పి
ల్పించినయప్పుడేచనవలెన్ మటి మేలగునంచు నెంచుచున్.

క. భృత్యులఁ దీర్పరు లైనయ, మాత్యులఁ గన్గొని ప్రమోదమతి నఖిలజన
స్తుత్యముగ మంగళోచిత, కృత్యము లొనరింపుఁ డనినఁ గేరుచు వారున్. 16

క. పరిపరివిధముల నమరన, గరిగరియన్ మెఱయుపురి జగన్నుతగతి వా
విరి విరివిగ నలరఁగఁజే, సిరి సిరి కిరవగుచుఁ గ్రొత్తచెలువు దలిర్పన్. 17

తే. శిల్పిక కళాద లేపక చిత్రకార, రజక మాలిక కుంభకారక కువింద
చర్మకారక ముఖ్యుల సరగఁ బిలిచి, వలయు నయ్యైప్రయోజనంబులు ఘటించి. 18

క. దివ్యము లగుకల్యాణ, ద్రవ్యములుం గూర్చి సప్తదంబున నిడఁ గ
ర్తవ్యం బెయ్యది యనుటయు, భవ్యమతిం బ్రోడలైన బందుగు లెల్లన్

గీ. నెమ్మి యగు పెండ్లిలగ్నంబు నిర్ణయించి, కమ్మవ్రాయించి యాభీష్మకక్షితీశు
భటునితోఁ గూర్చి మఱి తమభటుని నొకని, నొనరఁ గుండిననగరికిఁ బనుపుటయును.

క. ఆభటు లిరువురు బలజి, ద్వైభవుఁ డగుకుండినేంద్రుఁ దర్శించి వెసన్
శోభనపత్త్రిక యొసఁగఁ జి, రాభినవానందమందహాసాననుఁడై. 21

క. మణికల్యాణాంచితభూ, షణము లనేకంబు గానొసంగి నృపగ్రా
మణి కల్యాణాంచితభా, షణములఁ జేదీశభటుని సంతసపఱిచెన్. 22

ఉ. అంతట వాని వీడ్కొలిపి యాప్తులబాంధవకోటులన్ మహీ
కాంతులఁ బిల్వఁబంచి శుభకారణవస్తువు లెల్లఁ గూర్చి వీ
డంతయు వింతమీఱఁగ రయంబ యలంకృతి సేయుఁ డంచు న
త్యంతకుతూహలంబలర నాజ్ఞ యొసంగినఁ బౌరులందఱున్. 23

ఉ. గోడల నెల్లఁ జిత్తరువు గూరిచి నిద్దపుఁ జందమామరా
మేడ లలంకరించి జిగిమీఱఁగఁ బల్లవహల్లకంబులం
గూడిన రత్నతోరణపుఁ గోటులమర్చి బహిర్విహారపుం
జాడల వీథివీథులను జల్లిరి సారపటీరనీరముల్. 24

క. నిగనిగజిగిఁ బొగడఁ దగు, పగడపుఁ గంబములు నించి పఱుపు దలిర్పం
సొగసుగ ముత్తెపుఁ బందిరు, లగణితముగ నిల్పి రప్పు డాకసమొరయన్. 25

ఉ. రంగుగ మేలిబంగరు మెఱుంగుటరంగుల సంగనామణుల్
పొంగుచు రంగవల్లికలు ప్రోడతనంబుల వ్రాసి వాసిమీ
ఱంగ మృగీమదంబుఁ గపురంబును సాంకవమున్ మెదించి యు
త్తుంగకపోతపాలికల తోర మెలర్పఁగ మెత్తి రత్తఱిన్. 26

తే. పురములోపల రత్నగోపురము లెల్లఁ, గరము మెఱయ నలంకృతి నెఱిఁ నొనర్చి
భూరి శోభాసమేతప్రభూతశాత, కుంభకుంభంబు లావిర్చఁ గుదురుపఱిచి. 27

క. నగరులలోపలఁ గపురము, నగరులధూపములు వెట్టి యతిశయగతి న
న్నగరిపు నగరికి సరియౌ, న్నగ నగణితలీలఁ జెలువొనర్చిరి వరుసన్. 28

వ. అప్పు డప్పురవరంబు మరకతమణికృతవితతవిభావిభాసితోన్నతజాలక జాలకాంతర్నిష్క్రాంతాగరుధూపధూమశ్యామాభ్రభ్రమామిళితకామిత లీలాకేళిసలోలకేకానీల కంఠానీకంబును, ప్రతినికేతన కేతన నూతనవితానశతాగ్ర్యమణినికాయకాయమానవిరాజమానంబును, నవరత్నకీలితలాలిత శోభాసమానభాసమానానూనసూనవేశ నివేశద్వారాపారప్రమోదపూరణకారణతోరణావలంబి బింబఫలశంకాంకురకీరావళి కమలరాగోపలచాపలభావ ధావన్మహోత్సుక శుకనికరంబును, ఘనఘనసారసార సారంగమదామోదక హిమోదక ధారావారాభిషిక్త సంసక్తముక్తాఫలచూర్ణకీర్ణ నిరర్గళరాజమార్గంబును, సభాభవనభువనాద్భుతకరారచిత రుచిరతరవ్యాజరాజీవ రాజోన్మీలనారంభ సంరంభ సమయసమర్యాదాకుంచిత కపటకంఠీరవవ్యాఘ్రాకార విలోకనభీతభీతమాతంగప్రహితంబును, ధౌతధళ్యప్రభాపూరహీరశిలాబద్ధస్నిగ్ధసుధ్యాంతర్నిహిత మహితముకురనికురుంబబింబితాభ్యగ్ర స్వర్ణస్తంభోజ్జృంభమాణ మాణిక్యస్థగితపాంచాలికాబాలికావదనేందుబింబచుంబనలాలస బాలిశ యువజన భుజనాభిరామంబును, ప్రభూతశాతకుంభకుంభరంభాస్తంభకుంభదృబ్ధహర్మ్యాగ్రప్రదేశంబును, రంగత్తురంగమదాగరుచందన చంద్రికాలంక సంకుసుమచూడి కామోదశాదమేదుర వేదికాంగణ దేహళీమోహనంబును, సురుచిరవరివసహారాంతర నిరంతరనిద్రాగత ఘోరతరేభాహితోద్ధసన్నద్ధహేతుక కౌతుకప్రణాదితకిరితమురజదరఝర్ఝరపటుపటహ కాహళ భూరిభేరిభాంకారనినదంబును, సువాసినీకృతమంగళగానానుయాపతానమాన సంధానక గోపురోపరిపరిస్ఫుటత్కనకఘటాంతర్న్యస్తప్రశస్తలాసకందని ష్యందన్మకరందపానానందితసుందరేందిందిర బృందామందమధురఝంకారంబును, నిరతభరతకళాకౌశలప్రణర్తితనర్తకీజనఘనస్వేదోదకాపనోదకమహోద్యానసనానాసుగంధగంధిలసౌగంధిక సారససౌరభ్యసరస సరసీతలశీతలమారుత చారుతరంబును, ఫలిత ఫలకుసుమవిసరావసరనైవేద్య సద్యోఘృతయుతాపూపసూపాన్నధూపదీపపాటీరపిష్టీ రాజన్నీరాజనపూజనాలంకృతదేవతాయతనంబును, హాటకతాటంకకంకణ కింకిణీ వలయతులాకోటికోటీర హారకేయూరగళాభరణచరణకటకోర్మికాకాంచదాత్కాంచీముఖ నిఖిలవిభూషణాంబర మాల్యానులేపనప్రదీపిత సకల యువయువతిజనమనోహరం

బును, బహువిధవర్ణోల్లిఖిత చిత్రలీలాతిరస్కృత తిరస్కరిణీజాతజాతరూపవినిర్మిత
నిర్మలహర్మ్యభిత్తికా నిచయంబును, మకరనికరాహీనమీనతిమిఝషకుళీరదుర్ధర
దర్దురోద్రేకగాంభీర్య కుంభీకుంభీరనీరాధారపరిఖావిహారమాణమానసౌకశ్శోకాద్య
ఖిల ఖగకులకలకలరావానుకూల తాలప్రమాణమానిత పూర్ణకుంభసంభారాతి మంద
యానానుకరచిరంటీమంజుమంజీరనినదంబును, పవనజవననిరాఘాటఘోటకబంధుర
సింధురారోహణక్రోణకృపాణ బాణాబాణాసనాద్యనేకాయుధాభ్యసనాసనా
ప్రవీణధరణీవరకుమారవర్గంబును, చతురచతురాగమసారగోష్ఠీసురభూసురాశీర్వాద
నాదవేదనాదామోదకరంబునై త్రిదివంబునుంబోలె వివిధబుధప్రకరాకరంబై, వై
కుంఠపురంబునుంబోలె ననవరతలక్ష్మీనివాసంబై, కైలాసస్థానంబునుంబోలె సర్వ
మంగళాలంకృతంబై, సత్యలోకంబునుంబోలె నతులితకళాసంపదంబై, రసాతలం
బునుంబోలె నవిరళకంచుకి సమంచితంబై, యొప్పునంత. 29

రుక్మిణి చింతించుట.

క. ఇత్తెఱంగంతయుఁ దన చెలి, కత్తెఱఁగెఱిఁగింపఁ గని మొగంబున దైన్యం
బత్తుకొన నపుడు రుక్మిణి, చిత్తము దత్తరమునొందఁ జిడిముడిపడుచున్. 30

గీ. కటకటా రుక్మియను పాపకర్ముఁ డిపుడు, చేదిభూనాథునకుఁ బెండ్లిసేయుటకును
బూనియున్నాఁడు వానికీబుద్ధిమాన్పి, తవిలి శౌరికిఁ గూర్పవా రెవరుగలరు. 31

క. వినయవిహీనుం డగుచును, దన యానతివినాతితియగు తనయానుమతిం
బనియొనరింపఁగ దోఁకొనె, జనకుండును నేమఁగుచుఁ జంచలబుద్ధిన్. 32

చ. చెలువున బంధులుద్యమము సేయక బుద్ధివిహీనులైరి ఫలో
త్కరము మునిందిచెట్టునకుఁ గల్గఁగఁజేయుచు నున్నకైవడిన్
హరహర పాపజాతివిధి యౌవనమాలికిఁ గూర్ప నొల్లకీ
పరమనికృష్టుఁడైనశిశుపాలున కేక్రియఁగూర్పఁ జూచెనో. 33

చ. సరసగుణాభిపూర్ణుఁ డగు శౌరిపదాంబుజసేవసేయఁగా
మరి పురిగోరుచిత్త మిఁక మక్కువ నన్యులఁజేరఁగోరునే
నిరతశుభాకరామరధునీపృథునీరవిరాజమూర్తికా
పరిచితరాజహంస మొకపట్టున పచ్చికపట్టుఁ జేరునే. 34

క. హైమవతికిపుడు నా పై, ప్రేమ మదింగలిగనేని వెస నొనఁగూడున్
దామోదరసాంగత్యము, దామోదరసాభ్యుదయనిధానంబగుచున్. 35

ఫలపుష్పసుగంధద్రవ్యములు.

నానావిధము లైనవృక్షములు, వానివిత్తనములు, బొంబాయిమామిడి, మొదలగుసకలజాతులపండ్లచెట్లు, పండ్ల యితరములు కాదమ్ము లైన పుష్పదినుసులచెట్లు, వానివిత్తనములు, పుష్పములు, ఇంగ్లీషు ఇండియన్ కూరగాయలు, వానివిత్తనములు, మరియు, అగరువత్తులు, బిళ్లలు అత్తరు, మొదలైన సుగంధద్రవ్యములు, మాషాపునందు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. వలయువారు వి. పి. పోస్టుద్వారా గాని రైలువేద్వారా గాని తెప్పించుకొనవచ్చును. మావద్ద దొరకును పైన వివరించిన వానిని గాని, మరి యే యితరవస్తువులు గాని విశేషముగ తెలిసికొనఁ గోరువారు మార్కెటులాగుననె వ్రాసినయెడల సులభముగా పంపుదుము. వలయువారు ఈక్రిందివిలాసమునకు వ్రాసిన జవాబుగలదు.

గుర్రం మసాలా ఆకు విత్తనము		తూ 1 కి	రు 1-8-0
నరాక కసువు విత్తనము		,,	,, 1-8-0
క్యానరాక విత్తనము		,,	,, 1-8-0
ఇంగ్లీషు కూరగాయల విత్తనము	ప్యాకెట్లు 12 కి		,, 2-0-0
ఇండియన్ కూరగాయల విత్తనము	,,	,,	,, 2-0-0
పుష్పముల విత్తనములు	,,	,,	,, 1-0-0

తపాలా ఖర్చులు కొనువారు భరించవలెను.

T. N. Giriappa & son, టి. యన్. గిరియప్ప అండుసన్.
Lal bhag Road, లాలుభాగ్ రోడ్డు.
BANGALORE. బెంగుళూరు.

...త్త గ్రంథము! 400 పుటలు!!

ఆంధ్రుల చరిత్రము

...నిపటములు. (రెండవ భాగము.) కాలికో బైండింగు.

...పరిశోధన చేసి వ్రాయబడిన అద్వితీయ గ్రంథము. తెలుగు ...మిక్కిలి చక్కగ వర్ణింపబడినవి. రెడ్లు, కమ్మ ...ఓరుగంటి ప్రతాపరుద్రుడు, పల్నాటివీరులు, ...త్రలు మనోహరమగు శైలిని వర్ణింపబడినవి. ...వదువవలెను. వెల 1-8-0

...ంథకర్త. చిలుకూరి-వీరభద్రరావు గారు.

కలరా

తయారయినది !!

నూరుపుటలు. కాలికో బైండింగు.

ఇది డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారిచే రచింపబడినది. ఇందు కలరా రాకుండ గ్రామములను కాపాడు విధము, కలరా వచ్చినప్పుడు దానిని పోగొట్టు మార్గములు, చికిత్స సులభముగ అందరికి తెలియునట్లు వర్ణింపబడినది. తెలుగు వైద్యశాస్త్రి ప్రకారము, ఇంగ్లీషు వైద్య ప్రకారము మందులు, పథ్యపానీయాదులు వివరింపబడినవి. ఈ గ్రంథము ...చదివినవారు కలరాకు భయపడవలసిన పని లేదు. వెల 0-6-0

విజ్ఞానచంద్రికా గ్రంథమాలకు శాశ్వత చందాదారులగు వారికి పోస్టేజికోటి పై రెండు గ్రంథములు రు 1-4-0 లకే ఈయబడును.

...రనామా :—

మేనేజరు, విజ్ఞ...

1597

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జనపాడు

సంపుటము 9	1917సం॥ జనవరి ఫిబ్రవరి	సంచిక 1,2

విషయములు.

1. స్వవిషయము.
2. కృతివిమర్శనము. } పత్రికాధిపతి.
3. స్వర్ణకారవ్యవహారము.
4. శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్ర - కాయవరపు గవర్రాజు;
5. వర్ణవ్యవస్థ } శివపురపు వీరభద్రశాకయాజి / చివుకుల అప్పయ్యశాస్త్రి.
6. కన్యావిక్రయము - వెంకటశివకవులు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	2 0 0

చంద్రికాముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

2 రాజా వెల్లపురవలరాఘవేంద్రరావు బహద్దూర్, జాగిరిదారుగారు, నవాబుపేట.

పోషకులు.

1 పాములపాటి సుబ్బయ్యగారు, వితేజిమునబు, నిడుబ్రోలు.

2 రాజా నారయప్పారావు సింహాద్రప్పారావు బహాదరు బమీందారులు, నూజివీడు.

3 రామసింగుగారు నెల్లూట్ల పాపురవు సంస్థానముమేనేజరు నెల్లూట్ల.

5 రాజా గ్నాసిరెడ్డిచందిమాళీశ్వరప్రసాదు బహాదరుమన్నెసుల్తాన్ జమీందారుగారు, ముక్త్యాల.

6 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము జంగపల్లి.

8 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు ముక్తాదారు చోల్లేడు.

9 అనంతరెడ్డి దేశాయిగారు పోతారెడ్డిపేట.

సహాయులు.

1 తంగెడ నరసింహారావుగారు, కరణం, మాజణంపాడు.

2 చిప్రుకుల అప్పయ్యశాస్త్రిగారు, సికిందరాబాదా

3 వెలుగూరి పిచ్చయ్యగారు కొదమగుండ్ల

4 కాకుమాను హనుమయ్యగారు నర్సారావుపేట.

5 బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాదవరము.

6 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు నరసారావుపే

7 మల్లాది కామయ్యగారు, చింతపల్లిదొరసాని సంస్థానం గుంటూరు.

8 వెంకట నారసింహారెడ్డి దేశముఖుగారు-మిడిదొడ్డి.

9 మిదకు శేషారావు దేశముఖుగారు, వల్లబల్లి.

10 హాజీబు వెంకటరామారావుగారు వకీలు సిరిసిళ్ళ.

11 నరసింహారెడ్డి దేశాయిగారు, కాపరబాద.

12 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి.

13 తూము నరసింహారావుగారు కట్టెంపూడి

14 టేకుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమీదీపురం

15 ఉల్లగంటివీరరాఘవరావుగారు, ముక్తాదారు. ఆనేపురం

16 బీరకాయల రామారావు దేశముఖుగారు, రాయగిరి.

17 తొర్లకొండ హనుమంతరెడ్డిగారు ఆోలంవగైరా సేగ్దారు, యల్లారెడ్డిపల్లె

18 శివపురపు వీరభద్రపాకయాజిగారు, సికింద్రాబాదా.

19 శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు తహశీలుదారు జగితాల

అభినవసరస్వతి

సంపుటము ౧	జానపాదు ప్రభృత్య మహాభిమానములు.	సంచిక 1,2

స్వవిషయము.

మిత్రులారా!

మిత్ర మహాశయ్యులారా! నేను వ్యాసమునకు సంచికామిత్రత్వములిప్పుడ్డుక దా సార్థకములు కావలయును. పత్రిక ప్రారంభించిన రెండవయేట్నే నాకుం బుత్రుం డుదయించి రెండువత్సరముల పర్యంతము తనముద్దు జీవితాశపడదగినన్ని రోగములతో మనస్సంప్రీతి నంతగాం జేయుచున్నను నటుపై నమితోత్సాహమున నాకాకారగ్రాహి యౌల మాటలాడుచుండినందున మధ్యమధ్యవచ్చిన తన్మాతృగర్భత్రయసాతో ద్యనేకకష్టముల కాలవ్యాలమునయ్యును నీపవైద్యము ప్రతిసంచికం బ్రకటించుచు నీపత్రికను నానిముడిపం వత్సరములదనుక నీడ్చుకొనివచ్చితి. ఎవండు వంశోద్ధారకుండని మురిపము చుంటినో యెవండు కుశాగ్రబుద్ధియని పెద్దపండితులచేతనే పేర్కొనంబడుచుండెనో యెవని మాటలు తేటలునాకు క్షణక్షణసంతోషదాయకములయ్యెనో యెవండు పత్రికకాఖికంతటికి నత్యంతప్రీతిపాత్రమగుచుండెనో యట్టి నాబహిఃప్రాణము నాముగుణరాశి నాముద్దుల కొమరుండు నేను సమక్షమునంగూడ లేనిసమయమున నసివాగ్ద్యాధి పీడితుండై యాస్పత్రికింగొంపోవ మధ్యమార్గముననే మరణించి నాకడుపున మంటం బెట్టిపోవుటం జేసి నేనెంత ఘోరదుఃఖాంబుధింగూలియున్నది మీకెల్లరకుం దెలియునిమీరుగ్రహింపక మానరు. నాకున్న యుత్సాహముతో నీమానసికవ్యధ యెంతగా నపనయింపందలంచుకొను చున్నను «పుత్రదుఃఖం నిరంతరం» మన్మనుసన్మానివాక్యమునే సార్ధకపఱచుచు గవంతయు నిరాశమునం బొందదయ్యె. కుపుత్రమరణమునకే కృశించిపోవుజనులు వేనవేలుండ సత్పుత్రమరణమునకు సంతాపమందుట నాతలనే యుండలేదు. శ్లో॥ అపుత్రతా మహాద్దుఃఖం మహాద్దుఃఖం కుపుత్రతా। ద్వాభ్యామపి మహాద్దుఃఖం సత్పుత్రమరణం సుత! యను మృకండుమహర్షులవాక్య మేలవ్యర్థమగును? ఈదుస్సహదుఃఖాంబుధి నిమగ్నుండనగుటనే యుస్నేహితులపాలికిని నేగుదెంచుట కసమర్థుండనై కూపమండూకమువలె నింటనే పడి యుండవలసివచ్చె- ఇదికాక మీరు నానుండి యేదుపదేశలపిసనుముయాము. సకలధర్మవేత్తలగు కొల్లాపురసంస్థానపండితులు వెల్లాల సదాశివశాస్త్రిగారిట్లునిక ప్రాంతమప్రభువులచే నేండు బిరుదాభాంకలు పంపంజేసిరి. ఆటులనే మీమీచందాలను మీరేపంపి పత్రికం గొంతకాలము బ్రతికించుడు. లేదా పంపినప్పీలనైనం బరిగ్రహించుండు. ఉభయమార్గములనన్ను మీరాదరింపనినాండు పుత్రదుఃఖముతోపాటు పత్రికాపుత్రికాదుఃఖమునను గూడ బొందవలసినన్నును. నేనా యిట్టిదుఃఖముతో నిలువడలలేకుంటిని. పత్రిక యూ జరుగవలసియుండె. కొంకితమ్మునకాక ఉనయ్యె. కొంకితపుస్తకలయా మురికి పెరిగె. మద్రాసు తురకాలాధికారులు మేటిరుపంపిన మూడును లకెని పత్రికను మన్నించియున్నారు. వారిని దొందరపెట్టుటకా బాకీపడియుంటిమి. చందాలా సరిగంబంపవలెను. కాగ్వ

ములా ద్రవ్యసాధ్యములు. కావున దయయుంచి పత్రికాపరిపాలనమున నొకింత నాకుఁ బ్రోత్సాహ మొసంగుఁడు. వీపీలుచేసినను మీమీయశ్రద్ధవలననో పోష్టుఫ్యూనుల యశ్ర ద్ధ్యమువలననో సగము తిరిగియే వచ్చెడిని. కొందఱు వీపీచేయవే తగదనియుందురు. కావున మీరలే మీమీచందాలనంపి పత్రికం గొంతకాలము నిల్పుటకై ప్రార్థితులు.

కృతివిమర్శనము.

సుభద్రాకల్యాణము—— ఇది యష్టావధానులును దిరుపతి వెంకటేశ్వరకవుల శిష్యులును శికింద్రాబాదునగరవాస్తవ్యులును నగు ముదిగొండ నాగవీరేశ్వరశాస్త్రిగారిచే రచింపఁబడిన యొక నాటకము. ఇందలి యితివృత్తమును గ్రంథనామమే వ్యక్తీకరించుచున్నదికదా? కవిత్వము రసవంతమును సలక్షణమును బ్రౌఢమును నై యలరారు
... తిరుపతి వెంకటేశ్వరకవీశ్వర శిష్యత్వముఁ సార్థకపఱచుచున్న
...కీర్ణంబును శృంగారరసబంధురంబును నగు నీ రూపక
శ్లేష సంతోషదాయకమ్మై యీ యాలంకారికుల కత్యం
కవీంద్రులకుఁ గడుమనోహరంబై ప్రదర్శకుల
చూపరులకు సులభవేద్యంబై హృద్యంబై యుం
గాని యతిశయోక్తిగాదు. ఇందుఁ బ్రాతర్మ
లములును సూర్యచంద్రోదయాస్తమయములును
యున్నయవి. ఇందలి ప్రధానస్థితి యుక్తవరాన్వే
ణగా వరశుల్కములును గన్యావిక్రయములును
ణను విధవావివాహములును విక్రీతకన్యావివాహ
డియున్నయవి. తాళలయస్వరోపేతంబుగఁ బా
ంగురీతిఁ జిత్రిచిత్రివృత్తంబు లిందుఁ బెక్కు గా

)-0. వలయువారు సికిందరాబాదులోని జనర
వలువాది కోటిలింగము కంపెనీకి వ్రాసి తెప్పిం

శ్రీ సోమేశ్వరాయనమః

స్వర్ణకార వ్యవహారము.

చతుర్థ భాగము

కం॥ రంగపతీ! రంగనాయక! రంగేశ్వర! రంగధామ! రంగనివాసా!
రంగ! యనువారిపాపము। కంగారై పోవుగాక కస్తురిరంగా!
(కస్తురిరంగశతకము)

మ॥ అల మాన్యార్థ విక్రయంబు జేసిన వ్యయంబు బర్చింప సంబద్ధ భా
ములకుం జింతిలి కొన్ని రూపికలఁదా మర్యాదముల్ పాపెన
వ్వల నవ్వారికి లాభచంద్రము సుబ్రహ్మణ్యశాస్త్రుల్, తదం
ఘ్రులకున్ మ్రొక్కి యుపక్రమింతు నికఁ దీర్పుల్గల్గు నిభ్భాగముల్

కం॥ మాన్యత యొంబు దొనుకక। జేసినదగు యోజనంబు సిద్ధాంతిత్వము
* భాసిలు స్వాభిప్రాయము। గ్రాసక్ మున్సిఫుగారు వరుసక్ గనుఁడీ

---

* గుంటూరు అడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫు కోర్టులో

మహారాజరాజశ్రీ కనకపల్లి రంగనాయకులునాయుడుగారు, బియేబియల్

అడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫు

1912 సంవత్సరము మార్చి **30**వ తేది శనివారము

అ॥ నెం **26** ఆ **1911**

జానపాటి పట్టాభిరామశాస్త్రిగారు:— వాది

1 వోలేటి లక్ష్మయ్య 2 నందిగాను కాశీపతి 3 సిరపురపు భిక్షాపతి 4 నందిగాను చినబ్రహ్మము 5 జాజ్జూరి మల్లయ్య, } ప్రతివాదులు

1912 వ సం॥ **20** వ ఫిబ్రివరి మంగళవారమున వాదితరఫు ప్లీడరులగు మహారాజశ్రీ రంగావఝ్ఝుల హనుమయ్య కాకాని పుండరీకాక్షుడు గార్లయొక్కయు 2, 3, 4, 5 ప్రతివాదుల ప్లీడరులగు, ఉన్నవ లక్ష్మీనారాయణ, పి. అంకమ్మనాయుడు, జే. డి. సామియేల్ గార్లయొక్కయు సమక్షమున నిదావా హీరింగునకు రాఁబడుటయు నది మొదలుకొని యాలోచననిమిత్తముంచి యారోజున దీర్పు చెప్పబడినది. వ్యవహారమధ్యమున 1 ప్రతివాది చచ్చిపోయినాఁడు.

కం॥ ఈతీరునఁ గలిగిన। నీతులకుం జాలవరకు నిగ్గెసఁ జవా
జే తానిడియెఁ జడ్జియు। జాతురుగాఁ గంపుముందు సుజ్ఞజనంబుల్

జడ్జిమెంటు.

(1) పాలేరమ్మ పాతపాటమ్మల యాలయములలోఁ బ్రాణప్రతిష్టచేయునధికారము తనకును దనకుల్లపుబ్రాహ్మణులకు నే కలదనియుఁ బ్రతివాదులకును దద్వర్ణపువారికిని లేదనియు నిర్ధారణచేయుటకును బ్రతివాదులుగాని తత్సంఘమువారుగాని యింకమీఁదటఁ బ్రాణప్రతిష్టగాని మఱి యేవిధమయినసంస్కారముగాని చేయకుండను త్తరువిచ్చుటకును దిరిగి వాదిసంఘపుబ్రాహ్మణులు ప్రతిష్ఠచేయుటకుఁ గావలసిన రు 190లు ప్రతివాదులనుండి తమ కిప్పించుటకును వాదిచే నీదావా తేఁబడినది.

(2) వాది బ్రాహ్మణుఁడై తద్బ్రాహ్మణులకుమట్టుకే యాగుళ్లలో విగ్రహప్రతిష్ఠచేయుట కధికారముకలిగియుండి యీదావాకుఁబూర్వము నాలుగుసంవత్సరముల నాఁడు వాదియు నితరబ్రాహ్మణులును వైశ్యులసాహాయ్యముతో బానపాటిలో నదివఱకుండినవిగ్రహములు ప్రాతవై పూజానర్హతను బొందియుండినందువలనఁ దిరిగి ప్రతిష్ఠించియుండఁగా సంకీర్ణసంకరులగుటచే యాజనకర్మములోఁ జేరిన ప్రతిష్ఠచేయుట కధికారములేని ప్రతివాదులు 1906 వ సం॥ జూలై 22వ తారీఖున శూద్రుల తోట్పాటుతో సంప్రోక్షణమును వంకపెట్టుకొని విగ్రహముల నంటుపఱచి యుత్తములైన మూడుజాతులవారికిని బూజానర్హములఁ జేయుటమూలమున వాదికిని నుత్తములైన మూడుజాతులవారికిని బ్రస్తుతపువిగ్రహములఁ ద్రోసివేసి పునఃప్రతిష్ఠచేయవలసినంత యవసరముగలిగి యందులకు రు 190లు కర్చుపెట్టవలసివచ్చి యీజరిగినపని ప్రతివాదుల కొంటెతనమువలనగనుక వారాసొమ్మియవలసియుండుటయు వాదియుఁ దత్సంఘములోని యితరబ్రాహ్మణులును బునఃప్రతిష్ఠచేసినతర్వాతఁ బ్రతివాదులు మరల నపవిత్రపఱుపకుండురీతి నొక యుత్తరువుకూడ నవసరమయియుండుటయు నీదావా తెచ్చుటకుఁ గారణములుగాఁ జూపబడినవి.

(3) వాదితో స్థాటీగ్రామములోని బ్రాహ్మణులందఱు నీప్రతిష్ఠవిషయమునందయి యిష్టములేనివారు కారుకావున వారందఱిపక్షమున నీయనయొక్కఁడే దావా తెచ్చుటకు వీలులేదనియు నీరెండుగ్రామదేవతల బ్రాహ్మణులకుఁ బూజానర్హములఁ జేయువలెననికాక విగ్రహములు ప్రాతవై పూర్తిగా శిథిలములైనందువలన

కం॥ ఆయతన వదలినవిషయము
లాయాభాగములఁ గొన్ని యలరించఁగానన్
వ్యాయస్మృతిననుసరించుచుఁ
జేయవలె విమర్శము మనచే నగుదనుకన్ 4

చం॥ శిలలు పురాతనంబులయి చెప్పడియుండఁగ నూతనంబులన్
నిలిపితి మంతెకాని కమనీయ ప్రతిష్ఠ మొనర్ప లేదటం,
చల ప్రతివాదులందఱును నాన్సరులోన లిఖింపఁజేసినన్
నలిపినటుల్ ప్రతిష్ఠ తమ సాక్షులచేఁ బలికించిరి య్యెడన్ 5

మేము నూతన విగ్రహములఁ స్థాపించినారమే కాని ప్రతిష్ఠ చేయలేదనియు మేము యోజనములోఁ జేరిన ప్రతిష్ఠాదికర్మలం చేయుట కష్టమనియు నిప్పుడు తిరిగి ప్రతిష్ఠ చేయవలసిన యవసరమే లేదనియుఁ బ్రతిష్ఠచేసినను దావా మొత్తము చాల తక్కువగునన్నదనియు వాది యేవిధమైనపరిహారమునకు నర్హుడు కాఁడనియుఁ బ్రతివాదులు పోరాడుచున్నారు.

(4) వాది ప్రాత సివిల్ ప్రొసీజరుకోడు 30 వ సెక్షను ప్రకారము దావా తెచ్చుట కుత్తరువునిమిత్తము పిటీషన్నిచ్చినాఁడు-అది నర్సారావుపేట డిస్ట్రిక్టుమున్సిఫుగారు కొట్టివేసిరి-ఈకోర్టునకు, ట్రాన్స్ఫరైనతర్వాతఁ బ్రతివాదులు ముందుగా నిల్వనేరదను దానినిగురించి«యీప్రస్తుతపు దావా యొకటవయార్డరు 8 వ రూలుప్రకారము కోర్టువారి యుత్తరవులేకుండ నిల్వదగినదేనా?యను సారాంశ మెత్తిరి-మఱునాఁడీసారాంశమునుగూర్చి కొంతవఱకు వాదింపఁబడినతర్వాత వాది సంఘముతరఫున దావా తెచ్చుట కుత్తర్వునుగోరుచు 1 వ యార్డరు 8 వ రూలుప్రకారము పిటీషను పెట్టినాఁడు. 1911 వ సం॥ అగష్టు 28 వ తారీఖున నీయబడిన యుత్తరువులోని కారణములనుబట్టి యది కొట్టివేయఁబడెను-ఆదినముననే వాది తనయొకనిచేతనే ప్లెయింటు దాఖలుచేయఁబడినట్లు సవరింపవలసినదని మఱియొకపిటీషను పెట్టెను-1911 వ సం॥ అగష్టు 24 వ తేది యుత్తరువులోని కారణములనుబట్టి యీప్లెయింటు సవరింపఁబడెను-నర్సారావుపేట డిస్ట్రిక్టుమున్సిఫుగారు ఏర్పాటుచేసిన మొదటిసారాంశము మార్పునుబొందింపఁబడెను-విచారణనున్న సారాంశములు.

ఉ॥ ఇంతటిభేదముండినను నించుకయైనది యెత్తుకోక యు
త్యంతము వారివాదముల నాత్మను నమ్ముట యెట్టిగజ్జనో
సుంత వివేకమున్న మనుజుల్ గుఱుతింపకపోవ, రింతకే
యింతయబద్ధమున్న నిఁక నెంతగనుండెడి వ్యాజ్యమంతటన్॥ 6

---

(1) ఈదావాగుళ్ళలో వాదినలును వారుమాత్రమే ప్రతిష్ఠచేయునధికారము కలిగియున్నారా?

(2) ప్రతివాదులు 1306 వ సంవత్సరములోఁ బ్రతిష్ఠచేయుటమూలమున నపవిత్రకార్యముచేసినారా?

(3) వాది తానుగోరిన యుత్తరువునకును నష్టమునకును నర్హుఁడేనా?

(5) వాదిపక్షమున 14 మందియుఁ బ్రతివాదులపక్షమున 17 మందియు విచారింపఁబడిరి. విచారింపఁబడినయంశముల ఋజువుచేయుటకై సంస్కృతగ్రంథములు ప్రమాణములుగా నీయఁబడినవి. అవి క్రిందఁ జెప్పఁబడును. ఈదావా తీర్మానము కాకముందే మొదటిప్రతివాది కాలధర్మము నొందెను. వాది తక్కినప్రతివాదులమీఁద మాత్రము చర్యజరిపినాఁడు.

(6) మొదటిసారాంశము—ఈసారాంశములోని ముఖ్యాంశములమాత్రమే చెప్పిన బాగుగా నుండెడిని. ప్రతివాదులు విగ్రహములఁ దాఁకినందువల్ల నపవిత్రములై బ్రాహ్మణులకుఁ బూజానర్హములైనవని తిరిగి పవిత్రములఁజేయుటకుఁగాను వాది యొక్కఁడే సొంతహోదాతో నీదావా నడపినాఁడు. తాను విగ్రహములఁ బరిశుద్ధములఁగాను బూజార్హములఁగాను జేయ నధికారముగల హైందవసంఘములో నొకఁడైనందువలన నిపుడు తననిమిత్తమును దక్షిణ బ్రాహ్మణవైశ్యాదులనిమిత్తమును జాల ధనమువ్యయపడిచేయు ప్రతిష్ఠ వ్యర్థమగును గావునఁ బ్రతివాదులు విగ్రహముల ముట్టుకొనుటచే నంటుపడినట్లు నిర్ధారణచేయవలసినదనియు నందువలననే పునఃప్రతిష్ఠకుఁ గావలసినద్రవ్యము వారివలన నిప్పింపవలసినదనియు వారు మరల గుళ్ళలో సంబంధము కలుగఁజేసికొనకుండులాగున నాజ్ఞాపింపవలసినదనియు వాది చెప్పెను. ఆయన బ్రాహ్మణుఁడననియు బ్రాహ్మణులకుమాత్రమే ప్రతిష్ఠాధికారము కలదనియు సంకీర్ణసంకరులైనప్రతివాదులకు మతగ్రంథములుచెప్పెడిప్రకారము గుళ్ళలోఁ బ్రతిష్ఠచేయుటకధికారములేదనియు వారు తాఁకినమాత్రాన నైమిలసోఁకు నగును నక్రమముగాను నశాస్త్రీయముగాను వారు ప్రతిష్ఠచేయుటవలన

ప్రస్తుతపువిగ్రహము లపూజ్యములైనవనియుఁ బునఃప్రతిష్ఠను వ్యయములనిప్పించు చుఁ దాను బూజచేయునట్లు చేయవలసినదనియుఁ బ్రతివాదు లందుతో సంబంధము కలుగఁజేసికొనకుండ వాస్థాపింపవలసినదనియుఁ జెప్పుకొనుచు.

(7) ప్రతివాదులు ప్రస్తుతపు విగ్రహములఁ బ్రతిష్ఠించినవారని యొప్పుకొనుచు హైందవులందఱికిని బూజ్యములగుటకై విగ్రహములఁ బ్రతిష్ఠించు నధికారము తమ కున్నదనియు సంకీర్ణసంకరులము కామనియు నందువలన మైలపోలేకపునికిఁ బునఃప్రతిష్ఠ యనవసరమనియు వాదించుచున్నారు.

(8) వాది చెప్పెడిరీతిని బ్రతివాదులు ప్రతిష్ఠాధికారము లేనివారలము వారు తాఁకినమాత్రమున దేవతాశిల లపవిత్రములయ్యెడివో విగ్రహాలోనిశిల లపూజ్యములైనవని యాయన యాక్షేపించుట యుక్తమే. అప్పు డెవరికన్నను నైనను మఱల ప్రతిష్ఠ చేయవలసినచోఁ బ్రతివాదులు మఱల నా దేవతాశిలల నపవిత్రములఁ జేయకుండునట్లుగా న వాక్యము బొందుట కర్హులు. ఈ సారాంశములో మనము విచారింపవలసిన ప్రస్తుతపువిగ్రహములు పూజార్హములైనవా యను నంశము.

(9) ఈ సారాంశముక్రింద నాలోచింపవలసిన యంశములు

(ఎ) గ్రామదేవతలైన పోలేరమ్మ పాతపాటమ్మలు హైందవులందఱికిని బూజ్యములగురీతిని స్థాపించు నధికారముగలవా రేసులము వారా?

(బి) ఆకులమునను హైందవులందఱును సామాన్యముగా వ్యవహరించునట్లు పేరు చాలునా? లేక ప్రతిష్ఠచేయుటకుఁగా వారలము వారికిలరగణాము లేమైన నుండవలయునా?

(సి) ప్రతివాదు లట్టివారలమునకుఁ జేరియుండలేరా? వారియందుఁ బ్రతిష్ఠచేయుటకుఁదగినగుణములు లేవా?

హైందవులకుఁ బ్రమాణములైనసంస్కృతగ్రంథములఁగూర్చియు నేప్రశ్నలనుబట్టి వాబుచెప్పవలసియుండును. పార్టీలు తెచ్చినగ్రంథములు నాకు నాగమ మను యోగశాస్త్రమువరకును విరుద్ధములుగానున్నప్పటికి హైందవసిద్ధాంతములను స్పష్టముగానుండనంతవఱకు నేను వాని ననుసరించితీరవలయును. ఆగ్రంథములకుఁ బరస్పరవిరోధముకలిగినప్పుడుమాత్రము మత సంబంధమని వారివారి నమ్మకముల ననుసరించి వ్యవహరించినప్పటికిఁ గేవల హేతువాదములకే సంబంధపెట్టుటకంటె నాయున్న యుక్తియుక్తమగు నభిప్రాయముతో రెంటిలో నేది సమంజసమో దానినే తీసికొనవలసియుండును. వ్యాఖ్యాతవ్యుల్పత్తికొనను యుక్తశాస్త్రి

* తే॥ బ్రాహ్మణుండని పేర్కొనంబడెడిపదము
యాజనమె వృత్తిగాఁగల యార్యజనులఁ
దెలియఁజేయు నటంచని తెలియ కెవ్వ
రొప్పికొనిరో రికార్థునం దుండ దెచట॥ 7

కం॥ జీవికయగు బ్రాహ్మణునకు। భావింపన్ యాజనంబు, పదమునకర్థం
బావిధమునఁ జెప్పంజన। రేవారు నొకింత జ్ఞానమే యుండినచోన్॥ 8

నుగుణ్యముగా న్యాయమును బరిశీలింపవలసిన హిందూదేశములోని న్యాయసభలకుఁ శాస్త్రీలు వచ్చినప్పుడు వారి నమ్మకముల ప్రకారము పోవుటకు వీలులేదు మతవిషయములోఁ దర్కముపయోగించుటకు వీలులేదని యొకప్లీడరు చెప్పినట్లు నాకు జ్ఞాపకమున్నది కాని యైనను న్యాయకర్తకు యుక్తియుక్తమగునా కాదాయని విచారించుట ముఖ్యగుణము గనుక నాగుణమును నేను నిల్పుకొందును.

(10) మతగ్రంథములను వానివాని తారతమ్యానుసారము తరగతులుగా నేర్పఱచుట యవసరము. 1 శ్రుతులు. 2 స్మృతులు. 3 పురాణములు. 4 ఇతిహాసములు. వీనిలోఁ బరస్పరభేదము కలిగినప్పుడు క్రిందితరగతి పైతరగతికి లోఁబడియుండవలె.

(11) మతసంబంధములైన పనులు బ్రాహ్మణులు చేయవలెననియు నవి షట్కర్మలనియు నవి యాచరించుటకు బ్రాహ్మణులమట్టుకే యధికారము కలదనియు వాది చెప్పుచున్నాఁడు. ఆయా షట్కర్మలలో నొకటి యాజనము. యాజనమనఁగా విగ్రహముల స్థాపనచేసి మనుష్యులయొక్క ప్రార్థనలకుఁ బ్రతీకారము చేయుటకై ప్రాణము పోయుటయైయున్నయది. ఈప్రతిష్ఠ యెవరు చేయవలసినదియు నేవిధముగాఁ జేయవలసినదియు నాగమములలోఁ బూర్తిగాఁ జెప్పఁబడియున్నదని ప్రతివాదులు చెప్పుచున్నారు. అదికూడ యాజనములోనిభాగమే యైయున్నది. యాజనాధికారముగలవారు ప్రతిష్ఠాధికారముకూడఁ గలవారైయున్నారు. ఏయాగమములు ప్రస్తుతోపయోగములో వేనిఁ బ్రమాణములుగాఁ దీసికొనవలయునో యందువిషయమై వాదిప్రతివాదులు భిన్నాభిప్రాయులైయున్నారు. ప్రస్తుతము విచారింపవలసినవిషయము యాజనకర్మ మేకులమువారు చేయవలెననునది.

* (12) బ్రాహ్మణశబ్దము యాజనమే వృత్తిగాఁగలవారిని దెలియఁజేయునని పార్టీలొప్పుకొనుచున్నారు. బ్రాహ్మణశబ్ద మెవరియందు సార్థకమగునో యది తెల్పుటమాత్రము కష్టము. మనుధర్మశాస్త్రములో బ్రాహ్మణేతరుల కెవరికిని

§ తే॥ బ్రహ్మకులమునందుఁ బ్రభవమందిన వాఁడు
బ్రహ్మమందు నిష్ఠఁబరఁగు వాఁడు
బ్రాహ్మణుండనంగఁబడునంచు నమరంపు
వ్యాఖ్య తెలియఁజేయు నరయుఁడుండు॥ 9

తే॥ చాల దిదికూడ బ్రాహ్మణశబ్దమునకు
బాగుగా నర్థమందెల్పఁ బ్రాజ్ఞులార!
కాంచుఁడొకమాఱు మనుల స్మృగ్రంథమందె
మీఱు బ్రాహ్మణశబ్దవిచార మీఱు॥ 10

యాజనకర్మాధికారము లేదని చెప్పఁబడియున్నది. వాది తాను బ్రాహ్మణుఁడననియుఁ బ్రతివాదులు కారనియుఁ జెప్పుచున్నాఁడు. ప్రతిస్వాధికారముకలవారని ధర్మశాస్త్రములలోఁ జెప్పఁబడిన బ్రాహ్మణు లెవరని చెప్పవలె?

(13) బ్రాహ్మణశబ్దము తనకులమువారికే వర్తించుననియుఁ దానును దనకులమువారు మాత్రమే బ్రాహ్మణులనియు మనుధర్మశాస్త్రమందుఁ జెప్పబడిన బ్రాహ్మణులు తమ రేయానియుఁ గాకపోయినచోఁ దముపూర్వులు బ్రహ్మణశబ్దముచే వ్యవహరింపఁబడరనియుఁ బ్రతివాదులు బ్రాహ్మణులుగా వ్యవహరింపఁబడక మఱియొకరీతి వ్యవహరింపఁబడుచున్నందున వారిని బ్రాహ్మణులఁగా నెంచుటకు వీలు లేదనియు వాది చెప్పెడిని. మనుష్యుఁడు తాను వ్యవహరింపఁబడుదానినిబట్టి గాక తన నిజస్థితినిబట్టి విచారింపఁబడవలసియుండును గావున వాది సామాన్యముగా బ్రాహ్మణుఁడుగా వ్యవహరింపఁబడినను వాస్తవమునకుఁ గాఁడని చెప్పుచుఁ బీటరనిపిలువఁబడువాఁడు మొదట జావయినను దాఁ జెప్పుకొనుదానినిబట్టి లోకము పీటరని పిలువక తప్పదని దృష్టాంతప్రదర్శనపురస్సరంబుగఁ బ్రతివాదులు వాదించుచున్నారు. ఈవివాదముయొక్క పర్యవసానమిట్లు నామాటలతోఁ జెప్పనయ్యెను.

(14) వివాదపర్యవసానమేమిటన? మనుస్మృతిలోఁ జెప్పఁబడిన బ్రాహ్మణుఁడు బ్రాహ్మణకులములో జాతమాత్రుఁడేనా లేక బ్రాహ్మణుఁడు చేయవలసినకర్మల నుండవలసిన గుణములుకలిగియున్నవాఁడా యనునది. వాదిప్రతివాదు లుభయులు

---

§ గురుబాలప్రబోధిక ద్వితీయకాండము బ్రహ్మవర్గము
బ్రహ్మణి పరబ్రహ్మణి నిష్ఠావత్వాత్ బ్రాహ్మణః బ్రహ్మమందునిష్ఠగలవాఁడు
బ్రహ్మణః కులే భవత్వాద్వా బ్రాహ్మణః బ్రహ్మకులమందుఁ బుట్టినవాఁడు.

కం॥ తత్తత్కృతికరణార్హులు। తత్తద్గుణములలట్టి ధన్యులె కాని
రిత్తగ బ్రహ్మణులాదిక। మిత్తతిఁగలవారు కాక యెన్నఁగననుచున్॥

కం॥ దృష్టాంతపూర్వకంబుగ। స్పష్టంబుగ వ్రాయఁబడిన జడ్జ్మెంటునొగిన్
గష్టమునక పఠియించినఁ। దుష్టులుగాకుండరెవరుఁ దోడ్త్రోమనలోన్॥

కం॥ గుణములె ప్రధానమైన త
ద్గుణయుక్తులె కొన్నిక్రియలకుం జాలెడిచోన్
గుణగణములనటులె క్రియా
గణమునె సృష్టింపవలయుఁగద ప్రథమమునన్ 13

ఆ॥ అట్లుకాక బ్రాహ్మణాదివర్ణంబుల
నెందుకేరుపఱిచె నీశ్వరుండు
వేరుపడినకులము లేమిప్రయోజన
మాచరించినట్లు లరసిచూడ॥ 14

లునుమనుష్యులనియెంచఁబడుటకు సమానాధికారముగలిగి యున్నవారు. ఒక పనిచేయుటకు వారికిఁ బ్రత్యేక మధికారముండ ప్రతివాదులకు లేకపోవుటయనునది యాపనిచేయుటకుఁదగిన యోగ్యత వారియం దుండియుండుటవలననైయుండవలె. మనుష్యుని సత్తననుసరించి విధులేర్పడినవి కాని విధులముందేర్పడి యందునిమిత్తమై యామనుష్యుఁడు సృష్టింపఁబడలేదు-భగవంతుఁడు సృష్ట్యాదిని విధుల ముందేర్పఱిచి యందునిమిత్తమైన మనుష్యులఁ దరువాత నేర్పఱిచినాఁడన్నను నట్లుచేయుటయందుఁ దనకుఁగల యుద్దేశముననుసరించియే చేసియుండవలె. అట్లేర్పడినమనుష్యు లాయుద్దేశితమైన పనుల కవసరమగు యోగ్యతలుగలిగియుండవలెను-స్థూలాకార మందఱికి నొకవిధముగానే యుండును గావున నీగుణములు మానసికములును నీతికిని మతమునకును సంబంధించినవియుఁగా నుండవలయును-పూజార్హములగు విగ్రహాదులకు సంబంధించి యుండవలసిన మతవిషయములో మనస్సును నాత్మనే చూడవలయును గాని చర్మచక్షుర్గోచరముగుస్థూలాకారము జూడఁగూడదు- ఈ హేతువులనుబట్టి బ్రాహ్మణశబ్దము గుణవద్వాచకమగుఁగాని జాతివాచకము కానేరదు- బ్రాహ్మణత్వ వ్యవహారమాత్రము బ్రాహ్మణశబ్దము సార్థకము కాదు- ఈప్రకారము మతసంబంధ కార్యముల నెరవేర్చుట కుండవలసినగుణములును మతవిషయముగు నధికారమును నొకపర్యా

శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము.

ప్రథమాశ్వాసము.

చ॥ సిరిగడియించి తండ్రియనుచెల్వన వేల్పయి యొాగిఁ బ్రొద్దుచూ
ల్పురుఁడయి రాయవర్పుకొలపుం బెనుసంద్రపుఁ జందమామయై
గరుసును వెన్నునింగొలుచుకర్జము సత్తెము వీడకుండఁగాఁ
బరఁగిన వీరరాఘవుఁడు బ్రాపయిప్రోవుత నన్ను నిచ్చలున్॥

ఉ॥ పుట్టువు పెంపు మిత్తి గల ముజ్జగముల్ దనలోననుంచి మేల్
మెట్టుచు మేనిదాల్పులకు మేరలొసంగుచుఁ గన్నతల్లియై
యిట్టటులెంచరానినైన రెంతయుఁబూనిన వెంకమాంబ యి
క్కట్టులనెల్లఁ బోనాడిచి కావుత సత్తిగొనాలమిన్న నన్॥ 2

మ॥ వరుసన్ మాటల గల్గులన్ గెలుపులన్ వాసింగనంగూర్పు చ
బ్బురమానత్తుల కన్న మేనులను నింపుల్ గుల్కఁగాఁదాల్చి దే
వరదైమ్రొక్కాలెడి నిండువెల్గు పలుకుల్ బల్సిగ్గు మేల్పత్తువల్
తిరమానట్టుల నన్ను నేలుతఁ గడిందిన్ నిచ్చలుం బాపుచున్॥ 3

ఉ॥ మానిను లేనిఁ దొల్దొలుత మానక కొల్తురు ముజ్జగంబులం
దేనికమోముచేత నెవఁ డెంతయుఁ గ్రాలెను గట్టుపట్టి యొ
వ్వానిని ముద్దుపెట్టుకొని పాయనిప్రేముడిఁజూపుచుండు నెం
తేనియుఁ గర్జపుం జెరుపు లేలు నెవం డతనిం దలంచెదన్॥ 4

మ॥ కడలిన్ దాటిన మేటి రక్కసుల ప్రక్కల్వ్రేయు మేలీటి న
క్కుడుకన్ వేలుపుసామి సాటి నుడివాల్గొన్నట్టి జేజేలరా
యుడుగుందమ్ములఁదేటిఁ గీఁడుగమి డయ్యన్ వేల్పునద్దున్న చీ
టి దొంగన్ద్రెచ్చెడిస్నూటి గాలికొడుకున్ డీల్పాటుగో వేడెదన్॥ 5

ఉ॥ చిన్నతనంబునం గయితఁ జెప్పెడినేర్పునొసంగి విద్దెలం
దన్నిట మిన్నవాడవని యాదటమీఱఁగ నానతిచ్చి నన్

వన్నెకుఁ దెచ్చి కొంతియనువంగడమందున వెల్గు రామశా
స్త్రి న్ననయుంచఁ గొల్చెద మదిం దిరమైతగు నెజ్జబత్తిచేన్॥ 6
ఉ॥ కాఁపురమున్ దొనంగుగమి గాంచక మూఁడుగొనాల కావలన్
బ్రాపగునిండువెల్గఁగని పాయనిసంతసమొందఁ జేయు నా
యోపిక పేర్మిఁ గొనిడిన యొజ్జను నాపినతండ్రిఁ దాల్మిచే
నేపగువంగడంపుసెల నెమ్మదిఁ గొండలరాపు నిత్తెమున్॥ 7
చ॥ తెనుఁగున నచ్చతెన్గునను దేటగు వెలుపుబాసఁ గబ్బముల్
పొనరఁగ వెన్క నిప్పుడిఁక ముందటఁ గైతలు గూర్చు పెద్దలన్
నెనరునఁ దప్పులంగనక నిగ్గులనే కనుచుండ వేడెదన్
బనివడి దోసముల్వెదకువారలజోక్యము నాకిఁ కేటికిన్॥ 8

వ॥ నిత్తెంబులగ్గులొసంగుటకు నాయొనర్పంబూనిన సత్యహరిశ్చం
ద్రుచరిత్రమునకు వ్రాయమొదలునట్టి దిట్టతనంబగు నెమ్మదినుండునంత

సీ॥ సైరణచేత నిజ్జగమునఁ బొగడంగఁ
బడి తేగమున గొప్పపరువుదాల్చి
సత్తుచేఁ బేరొంది జమునూడుగొల్వంగ
నిత్తెమా నెమ్మదిబత్తిఁగల్గి
ఆల బాఁపనుల బోనాలచేఁ దనియించి
పెద్దలఁ బిన్నలఁ బ్రేమఁ బెన్చి
గడియించు నేర్పునఁ గడిమిగలాఁడునై
యన్నయానతి దాట నగడుఁజెంది
మూలపేటనుపల్లెలోఁ జాల నసము
వెలయఁగా రాయవరపునకొలమునకును
దివ్వెయై వీరరాఘవదేవరదగు
నన్నుఁగన్నట్టివాఁడు గొనాలమిన్న॥ 10

చం॥ అతఁడొకనాఁడు పాదుకల నక్కజమొప్పఁగఁ గానుపించి "కూ
వతనముచేతఁ గబ్బముపొనర్పఁగఁ జూచెదు, బాపు, యైన నీ

జతనము సనందు సాయపడి సాగఁగఁ జేసెదఁ బట్టివాట, నే
కత దెసఁ గింతొ యందె నను గాదకుఁదొల్తను బేరుకొమ్మొగిన్

చం॥ కొడుకవు నీవు, నిన్ననుట కోరిక తల్లను నావి పండఁగాఁ
బనుట యొకాదె, తండ్రి పెర వాఁడొకొ వేలుపు గాక, యెంచఁగా
బుడుతవు గావు నీ కెటుక పో, యదిగాక యు నాదు పేరు నీ
వెడఁద నుగొల్చు వెన్ను సిదె, యెన్న మున న్నటు గ్గానఁ దొల్తఁగాన్

ఆ॥ ఇదియుఁ గాక వినము యింకొక్క యుబ్రింబు
నీకుఁ గూఁతు సంతె నెగడఁ గాని
కొడుకు సంతు లేదు, కొమరుసిగ నుసట్టి
చెలువు గూడ దీనఁ గలుగు,, ననియె 4

మ॥ అనియిట్టుల్ కలగాంచి మేలుకని నా కయ్యారె! నా తండ్రిఁ గ
న్గొను మే ల్సేకురె నేఁటికంచు బలు కుల్కుం జెంది యేనెన్న వె
న్ననుముచ్చిల్లెడి నల్ల వాఁడె యిటు గానన్ వచ్చెఁ గన్నట్టియా
యనఁగా నంచును బత్తి సంతసము లొందై ముప్పిరింబొందఁగాన్ 14

కం॥ కల నైన నిజము దప్పని
బలు తేఁడని పేసు పడయు వానికి తన్ నేఁ
దెలుఁగింతునంట, తండ్రిని
తొలుతం గొండాడు దునఁటదొనములు న్న 15

తే॥ తండ్రి పల్కులు నెర వేర్పఁ దడయకుంట
యనము లగ్గులు నొందించునదియుగాన
కన్నయాతనియానతి గడవకుండి
తొలుత నా వంగడం బెన్నుదును గడంక॥ 16

ఉ॥ తాలిమి మీఱి నిలయను తామరకంటియు నేల చేడయున్
గ్రాలుచు నంజదమ్ములఁ దిరంబుగ నొత్తఁగఁ జాలవల్లిలోఁ
దేలిన మట్టి యాకుపయిఁ దేజన నిద్దుర వోవుచుండు వే
సాలు పందింటి దాలిచిన సామికిఁ బొక్కిలి దమ్మి వింతగాన్ 17

సీ॥ నలుమొగంబులఁ దోలిపలుకులనాల్గింటి
సారముదప్పక చెప్ప బిరుదువాఁడు
పాటలుఁబద్దెముల్ పరఁగువిద్దెలురెండు
పాలిండ్లుగలయింతి నేలువాఁడు
నలువుగా నొడలిదాల్పులమూఁకఁబుట్టించి
నొసళులవ్రాఁతల నొసఁగువాఁడు
తెలి వినుద్రిమ్మరితేజిపై మసలుచుఁ
దమ్మిగద్దెను గొల్వుదాల్చువాఁడు
బమ్మ తెరగంటులకుఁబెద్ద తమ్మిచూలి
తాత తగవులజడదారితండ్రి నల్వ
నిక్కువపుజగమునేలెడి నేర్పుకాఁడు
పుట్టు తనయంతగలిగిజెట్టి పుట్టె॥ 18

క॥ అట్టినలువ మజ్జగములఁ
బుట్టింపఁగ నొదవిరవుడు మొగము బుజములన్
గట్టడఁగ దొడల నడుగుల
బెట్టుమగలు పార్లు ఱేండ్లు బేరులు కాఁపుల్॥ 19

క॥ ఆనాల్గుమేనిదాల్పుల। లోనెంతయుఁబార్లు వేల్పులుగఁబలుకుబడిన్
బూనిరి, గౌతముఁడందులఁ। గానయునికిపట్లఁబెద్దగా ననముగొనెన్ ॥20

సీ॥ దోసాలతిట్టలఁ దోలఁగించునీర్వాని
వెలయువాఁక జగాన నిలిపెనెవఁడు
సొగసుదియనుమరుల్ చూఱఁబుచ్చియుఁ దప్పఁ
జేయునాలిని రాయిఁజేసెనెవఁడు
వెన్నునేడవపుట్టు మన్ననవడసిన
బంటుతల్లిని గన్నవాఁడెవండు
తనకుఁబుట్టిరొ లేదొయని పట్టి దుగనేటఁ
ద్రోసి కోఁతులుగాఁగఁ జేసెనెవఁడు

అట్టిజడదారి గోత్రము నను గుకొలము
బంతిలో రాయవరపు వంగడంబు
డంబుగ మనగొని సిగి కడ్డంకిలేక
తోడరు బిరుదములను మంతురులు వెలయ॥ 21

ఉ॥ అందుల నొప్పెఁ బెగ్గడయు సంతతిబంధులవిందు వెన్నె
నిం దగఁ దేర్చు మరునిం దెగడందగు మేనిగున్నయు
బ్బొందఁదు కీర్తిఁజూఫఁ దురు కుత్తలపాటులు సున్న సుబ్బరా
వందులవిందులం దిరము నందినకీర్తిగన్న మేటియై॥ 22

సీ॥ బాసలెన్నియొ పల్కు రాయసుజదువను
బలునేర్పుగలిగిన బల్లిదుండు
పగఱనందఱ నని బరిమార్పు కైదువ
పోడిమియుతెంగిన నాడెకాఁడు
కలనైన బెరతాకుంట్లఁ గన్నవారిఁగ నెంచి
లాంతిపైఁడియుటన్నఁ జేతఁగోనఁడు
పేదలకిడుటన్న లేదు కేలునకు నె
మ్మెగతాళికైన బొంకెఱుఁగఁ డెపుడు
పలికలకెల్ల మేఖలఁ జాలఁగూర్చి
పెగ్గడలలోన మిక్కిలి పేరుపడసి
అందఱకు నోటిలో నాల్కయట్ల కలసి
మెలసి యాసుబ్బరాయుండు చెలఁగుచుండు॥ 23

సీ॥ మువ్వేల్పుమిన్నల పుట్టులకెక్కయరా
బమ్మతోనైన నేర్పరియునంగ
ప్రొద్దుచూలిరీతిఁ బుట్టొంచెనోయని
బిచ్చగాండ్రందఱుఁ బేర్చఁబొగడ
తాత ప్రాఁతకు తోటుదగుఁగొన్ని యితని య
క్కఱమునఁ గొదవ పేదరికమనఁగ

ఓరుపు మగఱాపునాఁడెనోయని చూప
ఱులకెల్ల సంతసంబొలుకుచుండ
తేజు నేమంబు నిక్కంబు తెగువ మంచి
యడఁకువయు నొక్క మేనివై యడరెననఁగఁ
గీరితిని సుబ్బరాయండు పేరువడసె
మానిసియె వేలుపతఁడు జగానఁగాని 24

ఆ॥ అట్టిసుబ్బరాయఁడనుఁగుఁగాఁ జేపట్టె। శంబమ్మ నెడిముద్దుచాననోర్తు
ఆమె నేలకూన నైనఁగుబ్బలిపట్టి। నైన మెచ్చునట్టియున్నగరిత॥ 25

కం॥ వల్లూరిపేరుగలవు। ట్టిల్లును మెట్టినయునంపుటిల్లును వాసిన్
డిల్లపడకుండసిరులన్। బెల్లుగ శంబమ్మ మనిపి పేరును గాంచెన్॥ 26

సీ॥ మగనిసామేన నిల్పుగొనంబు లేకున్నఁ
జలిగట్టుచూలా లామెసవత్తు వచ్చు
ఇంటింటఁ బెఱవారి నెనయుట లేకున్నఁ
బుడమిచూలా లామెకుఁ బురుడు వచ్చు
బాసలలోఁ బలుపాట్లఁ బొందక యున్న
బొమ్మచేడియ యామెఁ బోలవచ్చు
మేనులేనట్టి పెన్మిటిఁ బొందకుండిన
మరునిముద్దియ యామె మాఱుదివచ్చు
ననుచుఁ దనపాటిపువుబోఁడు లనుకొనంగ
నవ్వుమొగమును జిన్నారిపువ్వుమేను
మంచిగొనములు పజల మన్నించునేర్పు
గలిగి శంబమ యలరె లగ్గులు చెలంగ॥ 27

కం॥ ఆసుబ్బరాయశంబమ। లీసిసుమంతైన లేనియిరుకొమరులఁబల్
వాసిగఁబడసిరి కొంటెలు। వేసర సంజీవరాయవీర్రాఘువులన్॥ 28

తే॥ వరుసలేమిని నొకరంగువాఁరుగామి
బంతితేరులకొపట్ల పసను దెగడి

కన్న దొక్కటియూట నిక్కంబుగాఁగఁ
గ్రాలె సంజీవవీర రాఘవుల జంట॥ 29
కం॥ గొనముల మేనుల గుర్తుల
ననువుగలుగువారె,యైన నొఁ బుట్టువు వే
అని కట్టినలువు వేల్పుల
తనివిగొనరు రెండు లేనితనమున వారల్॥ 30
ఆ॥ కన్న వానిఁ జోడఁ గయ్యమాడక యున్న
నిరువు రొక్క మాటు పోరయకున్నఁ
బుడమికొమిరెపట్లు పురుడగు సంజీవ
రాయునకును వీర రాఘవునకు॥ 31
సీ॥ అన్న మాటకు మాఱులని పగనొందిన
మగపదికంటి సైదోడు నెన్ని
కొలముకట్టడ మానుకొని కన్న వానిన
దూఱుపొంబువ్యవహా ల్దారి నేతి
పాటఁబాడుచు బత్తిబరఁగిన ట్లాడెడి
కయ్యంపుఁదినుబోతుఁ గాసిఁ జేసి
నేమంబుదిగ నాడి నీచు రాలిన పొందు
కావిగోచుల సామి కలిమినులిమి
పలుకుదిరమును నేమంబు తెలివి గరుసు
గలిగి చెలిమియుఁ గూర్మియుఁ జెలువ మెఱపుఁ
జెలఁగఁ గ్రాలుదు రెపుడు సంజీవరాయ
వీరరాఘవమంతురుల్ బీరమునను 32

కం॥ ఆయిద్దఱిలోఁ బెద్దయి
యేయెడ సంజీవరాయఁ డేపుమిగిలెన
బ్బా!యితఁ డెంతటిబలుగనుఁ
డో యని పజ లెల్లఁబొగడ నోపికగనిమ్మో 33

సీ॥ వ్రాసెనా వెయికలాల్ వరలుచెల్వొనవ్రాయు
నక్కరంబులు ముత్తియములఁబోల
చదివెనా పసివాఁడునయితము తెలిసికొ
నంగ వక్కాణ మెఱుంగఁజేయు
పల్కెనా రచ్చలో బళిరా!యనంగ మేల్
పొత్తాలదోరణి పొత్తుపఱచు
కాంచెనా చూపఱుల్ గట్టివాఁడితఁడంచు
నెంచ ౚయాపుఁజూపు నెనయఁజేయు
మూలపేటను వెలసిన యూలగాప
రిని జగన్నాథుఁ గొల్చు కోరికదలర్చ
నెదకుఁ జెరచూపులేని యింపొదవఁగూర్చి
యడరెసంజీవరాయప్రెగ్గడసతంబు॥ 34

కం॥ సంజీవరాయఁడల సిరి
కిం జతగ వరమ్మయనఁగఁగెరలు ముగుదమి
న్నం జేపట్టెను మఱపను
నంజయిరులగములఁగలఁచు చందురు వెలుఁగుల్॥ 35

కం॥ ఆయన కాపెకుఁ బుట్టిరి
నాయముచే వాసి కెక్కి నమ్మినవారిల్
జేయూఁతనిచ్చిమనుపఁగ
వాయిచెడనివారు ముగురు పరువగుకొడుకుల్॥ 36

తే॥ జగములో సుబ్బరావన సాంబమూర్తి
యనఁగ హన్మంతరావన నలరిరి ముగు
రొప్పువారన గొనముల మెప్పువారు
ననఁగఁ బెంపుమీగనుచు మేలెనయఁగలిగి॥

కం॥ ఆముగురఁబెద్దవాఁడై సామిదిరూనింగిలీషుచదువునగనియై
బామెవరిపోఁకకుండఁగ నోమెఁబజలసుబ్బరాయఁడొప్పగువేరల్॥ 4

శ్రీసనాతన ధర్మ హార్మ్యము.

వర్ణవ్యవస్థాత్మక ప్రథమసోపానము.

ఈహార్మ్యము సకలసనాతనధర్మానుష్ఠాతృజనానామసుఖసంధానసంవిధానావధానియగు పరమేశ్వరుని యాజ్ఞానుసారముగా సనాతనధర్మహార్మ్యనిర్మాణచాతురీధురీణులగు మను, యాజ్ఞవల్క్య, వసిష్ఠ, భరద్వాజ, పరాశర, వ్యాసాగస్త్య, నారదాది మహర్షివరేణ్యులచే నిర్మింపఁబడినది. "సనాతన శాశ్వతమైన, ధర్మ లోకములనెల్ల ధరించు లేక లోకములచే ధరింపఁబడు, హార్మ్యము సౌధము" అని యర్థము. దీనివలన ధర్మదైవతములకు భేదము లేదని బోధపడుచున్నది. అట్టి సనాతనధర్మహార్మ్యము నారోహణము చేయుటకు అనువుగా వర్ణాశ్రమాచారములను నిరపాయములైన సోపానములుగూడ నిర్మింపఁబడియున్నవి. వీనికన్న మిన్నలైన సోపానములు లోకములనెల్ల గడిగి గాలించినను గానరావు. ఇది సత్యమని పరదేశపండితమండలాఖండలులుగూడ నుడివియున్నారు. విషయమిట్లుండ మనసోదరులఁ గొందఱు పరసోదరుల బోధలకు లోనయి సంఘసంస్కారులను పేరిడికొని "తాఁజెడ్డకోతి వనమెల్లఁజెఱచె" నన్న లోకోక్తిని సార్థకము చేయఁ గంకణముకట్టుకొని పైనఁదెల్పినసోపానములనెల్ల మొదలంటఁ దీసివేసి మన మొక్కసారిగ సౌధముపై కెగయుదమని యుపదేశించుచు సోపానములను నిర్మూలించుట కుపక్రమించియున్నారు. కాని వారి నిర్మూలనసాధనము లత్యల్పశక్తికలవగుటచే వానిని మొదలంటఁదీసివేయుటకు సమర్థములుగావు. కాకపోయినను వానిచే నీ సోపానములయందచ్చటచ్చటఁ గొన్ని మఱుఁగులను బెట్టియున్నారు. కావున సనాతనధర్మహార్మ్యారోహణతత్పరుల మెల్లరము మన సంస్కారసోదరులఁ బారఁద్రోలి యీ సోపానములను సంస్కరించుకొని కాపాడుకొనవలసియున్నది. అందులకై మా యోపినరీతిని క్రమముగా సోపానసంస్కరణాత్మక విమర్శనగ్రంథములను వ్రాయఁబూనితిమి. కావున సనాతనధర్మాభిమానులందరును మాయుద్యమమునకుఁ దోడ్పడి మాగ్రంథముల నాదరించి సనాతనధర్మోద్ధరణము గావింతురుగాత.

ఇట్లు, సనాతనధర్మాభిమాన విధేయులు.

ప్రశ్నోత్తర వాఖ్యానము.

సుజనవర్యులారా!

ఇది కలికాలముకదా! కలి, తనప్రభావమును నలుగడల వెలిగింపఁదలఁచి ధర్మముల నధర్మములఁగాను నధర్మముల ధర్మములగాను బోధించు బోధకులను సిద్ధముసేసి లోకమునం దెల్లెడలను వారిని బ్రవేశపెట్టియున్నవాఁడు. వారు కలి కటాక్షమున నపొండిత్యమునందును, లోకవంచకత్వమునందును, ననన్యసామాన్యశక్తులను సంపాదించినవారలు కానఁ దమమతమున కెదురైన పండితుల నెల్ల బూతులపాండిత్యమున నోడించుచుఁ గలిమహాపురుషుని కోరికలఁ గొన్నిటిని గొంతవట్టు గొనసాగించుచున్నవారు. కవిరాజునకుఁగాని, యాతని సేవకసముదాయమునకుగాని, మన సనాతనధర్మముల నిర్మూలించుటయే ముఖ్యకర్తవ్యమైయున్నది.

అందులకై వారు పలుసమాజరూపముల ధరించి నలుదెసలఁ బరిభ్రమించుచున్నవారు వారి వేషభాషాచారములలోఁ గొన్నిటినిఁ గ్రమముగా నీదిగువ నుదాహరించుచున్నవారము కాన వీని సావధానమానసములఁ బరికించి సత్యసారమును గ్రహింతురుగాత.

కలిచోదిత మతములు.

ఇవి సనాతనధర్మనిర్మూలనమునకుఁ గంకణముఁగట్టుకొనికొన్ని శతాబ్దములనుండి పనిఁజేయుచున్నవి. వీనిలో మొదటిది మహమ్మదీయమతము. ఇది బోధను వెనుకను బాధను ముందును నిడుకొని ప్రవర్తించుటచేఁ దానే యోడిపోవలసివచ్చెను.

అటుపై నాపనిమీఁదఁ బయలువెడలిన రెండవమతము క్రైస్తవము. క్రైస్తవమతనతీతిలకము పైదానివలె బాధను సాధనముగా నిడుకొనక శాంతమును బూని తన వన్నెలఁ జిన్నెలఁ జూపుచు ధనాశ గొలిపి మన హైందవ సోదరులలోఁ గొందఱి వ్యామోహితులఁగావించి యా ధర్మచ్యుతులగువారితో సంయోగసంతోష మనుభవింప మొదలిడెను. అటుపై సనాతనధర్మపరాయణులు తమసోదరులు పరరీసోదరత్వమును వీడి కామాయత్తులై చరించుట కని విషాదమునుఁ

బొంది సోదరీసంగమము నరకహేతువని బోధింపసాగిరి. తొలుతఁ దెలియక చెడినవారు చెడినను దరువాతివారు పెద్దలయుపదేశముల ననుసరించి యీ పెడత్రోవను గన్నెత్తిచూచుటకుఁగూడ నోడిరి.

తరువాత నాక్రైస్తవమతవనితామణి తనప్రయత్నము విఫలముగుటకు వ్యసనపడి చలమూని తానిఁకఁ గపటోపాయము నాశ్రయించి మాఱువేసములు వేసినఁగాని తనకోరికలు కొనసాగవనియెంచి హిందూసుందరిసింబోలు వేదశాస్త్రాచారవిరుద్ధప్రవర్తనముగల బ్రహ్మసమాజమను భూమికను దాల్చి "నేను మీజాతికన్నియనే కాని యన్యకన్యను గాను గాన నన్నుఁగూడి సుఖింపుఁడ"ని బోధించి లోకజ్ఞానశూన్యులగుమనబాలురఁ గొందఱఁ దనవలపను వలలోనఁ జొనుపుకొనఁజొచ్చెను. అటుపై మనలోని ధర్మజ్ఞులా మర్మమునుఁ గనిపెట్టి తనసోదరుల కాగుట్టుఁదెలిపి సోదరివేషము వేసినంతనె దానితోడి కూడిక నరకహేతువు కాకపోదని ఘోషింపసాగిరి. అంతకుముందే చెడిపోయినవారు పోయినను మిగిలినవారా మోసమెఱిఁగి యీబ్రహ్మసమాజకన్యయెడ సామాన్యబుద్ధివహించి విరమింప మొదలిడిరి.

పిదప నాక్రైస్తవమతసతీమణి కామరూపిణి కావున నాభూమికను నట్లుంచియే కపటపూర్వకముగ వేదశాస్త్రాచారవర్తనముగల యార్యసమాజమను వేషమును వేసికొని నిష్కపటవేదశాస్త్రాచారాభిమానులగు హిందువులలోని కొందఱసోదరులను స్వకటాక్షానుచరులనుఁ గావించుకొనెను. ఆపైనఁ బూర్వాచారపరాయణులా యార్యసమాజకన్యకయొక్క కృత్రిమచర్యలనుఁ దెలిసికొని తమసోదరులకు వానిని విప్పిచెప్పసాగిరి. అందువలనఁ దనమనోరథ మీడేరమినిఁ గనుఁగొని యాక్రైస్తవమతలలనాలలామ యీ యార్యసమాజవేషమును నట్టుంచి "దివ్యజ్ఞానసమాజము,, అను దివ్యసుందరవేషమును వేసికొని తన (ఎవరెవరి వేదశాస్త్రానుకూలములగు జాతిమతాచారములందు వారు వారుండి యొక జ్ఞానజిజ్ఞాసఁ జేసికొనుసమయమునందుమాత్రమె యందఱదివ్యజ్ఞానసమాజము) తోఁ గూడుచుండుఁడని కోర మొదలిడినది. పరభాషాపండితులగు మనసోదరు లాకలికిపలుకుల విని యీవలపులబోటి

కూటమివలనఁ దమ కేవిధమగునష్టమును లేదని భ్రాంతిపడి యీదివ్య ముందరినిఁ బొందుట కారంభించిరి. అట్లు పొందినవారలలో మొదటని న్నఁదగినవారు శ్రీయుత జిడ్డు నారాయణయ్యరుగారు. వీరాదివ్యసుంద రదనపొందునఁ బొందఁగోరి తొలుతఁ దనపుత్రులనుగూడఁ గానుకగా సమర్పించి యామెతోఁగూడి సుఖమనుభవించి యాసుఖము పయో ముఖవిషకుంభమ్మువలెఁ గన్పడి తనను బాధించినతోడనె తోడిసోదరుల మేలుఁగోరి యీవిషయమును జగద్వ్యాపనముఁగావించిరి. అందువలన సామాన్యజనులకందఱికి నాదివ్యసుందరిమీఁదనుగూడఁ గామము సన్న గిలసాగెను.

అటుపైఁ బైనఁదెలుపఁబడిన కన్యలకొఱకయి తమతమమతము లనుండి విడివడిపోయిన యీకాముకులు వెనుకకుమరలుట కిష్టముండి నను వీలులేమి లోకమునుఁ దమలోకమునఁ జేర్చుకొనుటకై మొదల సంఘసంస్కరణపక్ష మవలంబించితిమని సహ్యాచారములఁ దెలుపు శాస్త్రప్రబంధముల (ఉపన్యాసములను, వ్యాసములను) వినిపించి దానివలనను ఫలమునుగానక యెట్లైన నాయాచారముల సంఘమున నెలకొలుపవలయునని యెంచి దృశ్యప్రబంధములు జనాకర్షణసమర్థము లనితలఁచి యీసమాజకామినుల స్త్రీపాత్రలనుగానిచుకొని సంఘసం స్కరణనాటకములలోఁ బ్రధానములనఁదగిన (1) ఏకజాతి (వర్ణసాం కర్యము) (2) రజస్వలావివాహము (3) విధవావివాహము (4) విదేశ గమనము (5) నిమ్నజాత్యుద్ధరణము, అనెడి యైదునాటకములను నా డుటకుఁ బ్రారంభించిరి. ఇవియుఁ బండితాసహ్యకరములై సంఘవినా శకారకములై యుండుటనుబట్టి సామాన్యజనులుగూడ వానియెడ విముఖులైరి. అగుచున్నారు. కాఁగలరు. కాని సామాన్యజనోప కారమై ప్రతివాదులవాదములను నిరసించుటకుఁ బూనుకొని మనము వారియుపన్యాసములకుఁ బ్రతిగాఁ విమర్శోపన్యాసములను జేసియు, వారివ్యాసములకుబదులుగాఁ విమర్శనవ్యాసములు వ్రాసియు, వారి గ్రంథములకు వ్యతిరేకముగా విమర్శనగ్రంథముల రచించియు మనప్రతి వాదులతోఁ దలపడి పోరాడి సనాతనధర్మోద్ధరణము గావించుకొన

వలసియున్నది. ఆపని నుపక్రమించి నా యోపినంతవఱకు నుపన్యాసములఁ జేయుచు వ్యాసములను వ్రాయుచు నిప్పుడు శ్రమచేసి సంస్కరణ నాటకవిమర్శనగ్రంథములను వ్రాయఁబూని యందు మొదటిదగు "నేకజాతి" నాటకవిమర్శనమనఁదగునీ

ప్రశ్నార్ణవాపోశనము.

అను చిన్నిపొత్తమును రచించితిమి. ఈపుస్తకము "ప్రశ్నార్ణవాపోశనము" అనుపేరువడయుటకుఁ గారణము కొందఱకుఁదెలియక పోవునేమోయనితలఁచి యావిషయ మిందుఁ గొంత విన్నవించుచున్నారము.

పూర్వమున రక్కసులు సముద్రమునదాగియుండి దేవతలు పరాకుననున్నతఱి వారిపైఁబడి బాధించి వారెదిరించినంతనే పరుగిడి పారావారమున మునిగియుండ మొదలిడిరి. దానసురలాయసురుల రూపుమాపలేక బాధలకుఁతాళఁజాలక యగస్త్యమహామునిపాలికిఁజని పాదములపైబడి రక్షింపుమని వేడిరి. ఆపుడాశ్రితావనతత్పరుండగు నామహర్షి దానవులు దేవతలచేతఁ బట్టుపడునట్లుగా "అర్ణవాపోశనము" గావించెనను కథగలదుగదా? కలదు. అట్లే ప్రశ్నార్ణవమున దురాచారరాక్షసులు దాగియుండి సనాతనధర్మదేవతలనఁదగు సామాన్యజను లేమరియున్నతఱి వారిపైఁబడి బాధింపసాగిరి. ఆబాధలు పడలేక వారీగ్రంథాగస్త్యమహర్షి శరణుఁజొచ్చిరి. శరణాగతరక్షణదీక్షాపరతంత్రుండగు నీగ్రంథాగస్త్యుఁడు దురాచారరాక్షసులు ధర్మదేవతాపరావతారులనదగు సామాన్యజనులచేతఁ బట్టుబడునట్లు ప్రశ్నార్ణవాపోశన (ఖండన) ము గావించియుండుటచే నీగ్రంథరాజమునకుఁ బ్రశ్నార్ణవాపోశనమని పేరువచ్చినది

ప్రశ్నార్ణవము.

చరిత్రఁదెలియని సామాన్యజనులకుఁ "బ్రశ్నార్ణవాపోశనగ్రంథపఠనమువలని ప్రయోజన మంతగాఁ గానరాదు. అందులకై ప్రశ్నార్ణవచరిత్ర సించుక నిట వ్రాయుచున్నారము. ఇయ్యది హిందూపురనివాసులగు శ్రీమ దార్యనారాయణమూర్తిగారిచే రచింపఁబడినది. ఇందు

జాతులు మృగములందు నిత్యములును వర్ణములు మానవులందు గుణ
కర్మానుసారముగాను నుండునని శ్రుతులును, బూహ్యలును, జెప్పి
వర్ణవ్యవస్థనుఁ గావించినట్లు వ్రాసియున్నారు. వారివ్రాతనుబట్టి
చూడ మూతీఁగా రార్యసామాజికులైనట్లు తోఁచెడిని.

ఆర్యసమాజము.

ఇది క్రైస్తవమతమువలె హిందూమతమునకుఁ బ్రత్యక్షవిరోధి
గాకయు బ్రహ్మసమాజమువలె వేదశాస్త్రాది సర్వప్రమాణసన్న్యాస
మును గావించకయు, దివ్యజ్ఞానసమాజమువలె "జాతివర్ణకులస్త్రీ
పురుషాదిభేదముల" నిర్మూలించకయుఁ బ్రవర్తించుచున్నట్లు పైకిం
తనటించినను లోలోపల సర్వాభిప్రాయములందును నాటిసమాజముల
ననుకరించి పేరునకు మాత్రమే ప్రత్యేకముగానున్నట్లు వివేకలోకము
నకు గోచరించును. కాన నీయార్యసమాజముకూడ జాతిభేదనిర్మూల
నమునకుఁ గంకణముఁగట్టుకొనినట్లు చెప్పకతప్పదు. దీనికిచ్చెడిప్రత్యు
త్తరములే మిగిలినసమాజములన్నిటికిఁ బ్రత్యుత్తరములై యున్నవి.
కావున వారును నీగ్రంథమునకు నుత్తరవాదులగుచున్నారని గ్రహిం
తురుగాత! ఈయార్యసమాజమును సంస్థాపించినవారలు

శ్రీదయానంద సరస్వతీస్వాములవారు.

వీరు పాంచాల(పంజాబు)దేశముననున్న సదాచార సంపన్న
మగు ఘనతఁబొందిన బ్రాహ్మణజాతియందు జన్మించినవారు. వీరిఛా
యాపటమునుఁగాంచినవారికి విరాటునికొలువుకూటములోనికివచ్చిన
మల్లునియాకారవర్ణనము జ్ఞప్తికివచ్చును. వీరికి సంస్కృతమున మిడి
మిడిజ్ఞానముమాత్రమె యున్నట్లు వారి సత్యార్థప్రకాశనామకగ్రంథమె
చాటుచున్నది! ఈవిషయ మీవిమర్శనమువలనఁ దెలిసికొనఁగలరు.
సంస్కృతపాండిత్య మెంతయుండినను వారు బహుగ్రంథదర్శు
లని వారుసంగ్రహించున వచనములు దెలుపుచున్నవి. కాని యేవ
చనములనేంసందర్భమునశతునకుకొనవలయు
నో యాసంగతి వారికిఁ దెల్తియదని చెప్పకొనవచ్చును. తమకేయర్థ
ముగావలసియుండునో యాయర్థమునె యావచనములకు వ్రాయు

చుందురు. కొన్ని యెడల విరుద్ధార్థములంగూడఁ జేయుచుందురు. మరికొన్ని యెడల మూలములో లేనియర్థమునుగూడ గూర్చుచుందురు. ఇంతియేగాక తమవాదమును నిర్మూలించెడివచనముల నెత్తుకొనక వానినిఁ జల్లగ జాఱవిడిచి లోకవంచనముగావింతురు. ఇట్టిమహానుభావులుస్థాపించిన యార్యసమాజమునందు మనసోదరులు గొందఱు చేరి " విన్నన్న చెప్పినదే వేదము " న్నట్లు వారుచెప్పినవే పరమప్రమాణములనితలంచి మూలగ్రంథములనుఁ జూడక వారిపలుకసారమునె చిలుకలవలె ననుకరించి మరికొన్నిగ్రంథముల వ్రాయుచున్నవారు. అట్టిగ్రంథకర్తలలో నాంధ్రదేశమున వైనారాయణమూర్తిగారును వార్యనారాయణమూర్తిగారును ముఖ్యులని చెప్పనొప్పును. మొదటివారు " ఈశ్వర రహస్యసారహిందూ వైవాహికాదిగ్రంథములను" రెండవవారు"ప్రశ్నార్ణవాదిగ్రంథపుష్పములఁగూర్చిన" వైదికాంధ్రగ్రంథమాలికను బ్రకటించియున్నవారు. వీరికి

ప్రమాణగ్రంథములు

ఏవియోమనము తెలిసికొనవలసియున్నది. వారు వైదికాంధ్రగ్రంథమాలనుఁబ్రకటించుచున్నామనుటచే వారికి వేదములు పరమప్రమాణములైనట్లు తెలియవచ్చుచున్నది ఇది నిర్వివాదాంశము. " స్మృతులను బాటింపనివారు వర్ణసంకరులుగారా ?" యనియు "శూద్రోబ్రాహ్మతామేత్యాది ప్రమాణముల ప్రకారము వర్తింపనివారు వర్ణబాహ్యులుకారా? " యనియు " చాతుర్వర్ణ్యంమయాసృష్టం అనుదానినినమ్మకపోయినచో.........నాస్తికులుకారా ? " యనియుఁ బ్రశ్నార్ణవనామకగ్రంథమునఁ బ్రశ్నించియుండుటచే మననారాయణమూర్తిగారికి స్మృతులును, భగవద్గీత, లోనగు పురాణేతిహాసములునుఁబ్రమాణములైనట్లు ధృవపడుచున్నది. ఇంతియగాక వీరు భారత వాయుపుర్రాణ హరివంశాదిగ్రంథములనుండి వచనములను గ్రహించియున్నవారు. కాన నవిఁగూడ వీరి కఙ్గీకారములైనట్లు తెలియవచ్చుచున్నది. ఇందులకు మా

ప్రతిజ్ఞ.

వినుఁడు. మననారాయణమూర్తిగారు స్వవాదపోషణమునకై గ్రహించిన ప్రమాణగ్రంథములుబట్టియే వారివాదమును ఖండించి యాఖండనము స్థిరమైనదని తెలుపుటకు మఱికొన్ని గ్రంథములనుండి వచనములను సంగ్రహించుచు వారివాదము శ్రుతిస్మృతిసూత్రపురాణేతిహాస జ్యోతిశ్శాస్త్ర స్వశ్రుత యుక్తి హేత్వనుభవ చరిత్రాదులకుఁ బరమవిరుద్ధముగానున్నట్లు నిరూపించుచున్నవారము. ఈమాప్రతిజ్ఞను వీనులారవిని కొందఱు—

సనాతనధర్మరక్షణభారము.

అంతయు శికింద్రాబాదునందుండు మహబూబుకాలేజి ప్రధాన సహాయాంధ్రోపాధ్యాయులగు శివపురపువీరభద్రపాకయాజి చివుకుల అప్పయ్యశాస్త్రి శిరస్సులమీఁద భగవంతుఁడుకాని, ప్రజలుకాని పెట్టినారా? వీరేలయుపన్యాసములఁజేయవలెను? వ్యాసములనేల వ్రాయవలయును? గ్రంథముల నేలరచింపవలెను? అని శంకింపవచ్చును. కాన వారికి సమాధానమేమన? భగవంతుఁడు సర్వులయందును స్వజాత్యాశ్రమధర్మరక్షణభారమును నిడియున్నవాఁడు జనులొకప్పు డొనఁగకపోయినను భారమునువహించి వివేకియగువాఁడు పనిచేయుట విరుద్ధముకాదు. ఇది ప్రతివానికిని విధియైయున్నది. అట్లొనరించనివాఁడు దోషదూషితుఁడగునని కూడఁ జెప్పుటకు సాహసించుచున్నవారము. ఇందువలన మేము స్వజాత్యాశ్రమధర్మరక్షణభారమును వహించి పనిచేయవలసినవారమని తేలినది. అట్లేని ప్రతిమనుజుని యుపన్యాసవ్యాసగ్రంథములను విమర్శించుటకు మీకుశక్తికలదా? దానివలన మీకు ఫలముకలదా? లేనిచో నీవిమర్శనములకుఁ గారణములేమి? అని కొందఱనుగవచ్చును. వారికిఁ బ్రత్యుత్తరముగా నాకుఁగల—

విమర్శనకారణములు.

కొన్నిటినిప్పుడు నివేదించుకొనుచున్నారము. ఏమనుజుఁడు తానశక్తుఁడైయుండియు శ్రద్ధచే స్వధర్మస్థాపనమున నుద్యుక్తుఁడగునో వాఁడు

ఉపోద్ఘాతము

ఆర్యులారా!

తోటవల్లూరు గ్రామనివాసియగు రాయప్రోలు చలపతిగారి కోరికపై నీగ్రంథము నాలుగైదుగంటల కాలములోనే రచింపబడినట్లు ప్రథమముద్రణమందలి పీఠికవలనఁ దెలియవచ్చుచున్నయది. గ్రంథకర్తలు శ్రీతిరుపతి వేంకటేశ్వరకవుల శిష్యులను సభిమానముతోనే వారి కోరికపై నీగ్రంథమును నాపత్రికయందుఁ బ్రచురించుట కియ్యకొని యిప్పటికి సంవత్సరముక్రిందనే పరిగ్రహించితిని గాని యిప్పుడు సవిమర్శముగ గ్రంథమామూలాగ్రముం జూడనైతిని, సంవత్సరము నుండియు నిది ప్రచురించుట కవకాశము దొరకమి నూరకుండి ప్రకృతము ప్రచురణమునకుఁ బాపుటకై యెత్తి వ్రాయఁ గొన్ని సంశయములు కానవచ్చినను గన్యావిక్రయరూప దుర్వ్యాపారుల కొకింత శాసకమైన గ్రంథమై బహుకాలమునుండి నేనుగూడ వ్రాయఁదలఁచిన విషయమగుట శీఘ్రకాలములో సాధ్యమయినంతవఱకు నొకింత మార్చి వ్రాసితి. ప్రథమము నాశుధారలోఁ బూర్తి చేయఁబడినదైనను ద్వితీయముద్రణమున నొకింత మార్పును బొందించియే యిచ్చిరి కాని గ్రంథము నేలసరిగ సంస్కరించుకొనరో మనకుఁ దెలియదు. స్వల్పాంశము లేవియెట్లున్నను విషయము చాలమంచిదై ధారయు రసమును గలకవిత్వమగుట సనాతనధర్మానుయాయులు చాల శ్రద్ధతోఁ బఠింపఁదగిన గ్రంథమనుటకు మాత్రము నిస్సంశయము.

జానపాటి పట్టాభిరామశాస్త్రి
ఎడిటర్
అభినవసరస్వతి

చిన్నికొమారుం డొకడ
మన్నుం బ్రతికినపుడుకాదె మన మన్నవలెన్॥ 196

సీ॥ ఆవ్వను దేఁగ నీడ్చికొనుచ దెడిబెబ్బులిన్వ్రాలె పిరికికే
చెవదలిర్పఁ దిట్టుచును జేతుల ముట్టుచుఁ గాఁకఁ జూపి కొం
పోవుచునుండె, నిట్టి మొరపోతగు బాఁపఁడు వీఁడు పిరికి కే
...వరుదారనిల్లనొకొ, తుంటరి వీఁడొక నేలవేఁడి పే॥ 197

సీ॥ పుస్తకము విప్పఁడు చెప్పడెకాని మనుగఁడు
సంధ్యవార్చఁడు కడు బందెకాఁడు
పొత్తంబుఁ గేలనొప్పఁగఁ దాల్చునేకాని
యోనమాలనఁగ నేమో యెఱుఁగఁడు
జాందెంబు మెడలోనఁ బొందియుండుటకాని
మంతరంబుల బూతుమాటలనును
బూదిరేకలు మొగంబునఁ దాల్చునేకాని
వెలివాడనింటింట బిచ్చమెత్తు
తబము తోలిమిన్క చదువు లీతనికిని ల్లె
తాల్మిమంచియు నీతని దరిని లేవు
బాపనిగ నెట్లు పుట్టించె బమ్మ వీని
వీనికంటెను దెలికవాఁడైన మేలుఁగు॥ 198

కం॥ తద్దయుడబ్బుండుటచేఁ
బెద్దలు మనవారు వీని వెలిబుచ్చరుగా
కద్దిర బాఁపఁడె యీతం
డొద్దికఁ బైకంబు జగమునెంచునుగాదే"॥ 199

చ॥ అని యిట్లాతని దూఱుచాయువిదకై యాబిడ్డకై కుంది మూఁ
గిన పోరియాలుల గాలకౌశికుఁడు వేకినొండి చేగట్టినై
...మనఁ గోల్కొనఁ వాకిలం దఱును సందుల్ గొందులం బొచ్చి రం
తను బాఁపఁడు చారిఁగొంచుఁ దన యింటం జేరఁగా నేగుచుః॥

శ్రీదక్షిణామూర్తయేనమః

కన్యావిక్రయము

సీ॥ శ్రీభామినీశ రాజీవాసనప్రము
ఖామరస్తుతులచే నలరువాఁడు
జ్ఞానముద్రా సుపుస్తకవల్లకీ జప
మాలలు కేల్గుమిం గ్రాలువాఁడు
సారవిహీన సంసారవారిధినీఁదఁ
గాంచు భక్తావళిఁ గాచువాఁడు
తప్తహేమచ్ఛాయఁదనరు జటాజూట
మున నిర్ఝరాపగఁ బూనువాఁడు
చిన్నరేఁతేనిఁ దల నిడుకొన్నవాఁడు
చక్కనా వెల్లగిబ్బను నెక్కువాఁడు
అట్టి శ్రీదక్షిణామూర్తి యమలకీర్తి
శ్రీలొసంగుత వేంకటశివుల కెపుడు॥ 1

మ॥ అకటా! యీకలికాల మెట్టిదొకదా యన్యాయవృత్తిం బ్రజల్
ప్రకటశ్రీప్రతసన్వకీయవిమలవ్యాపారము న్మాఱఁదో
లి కృపావిత్తుణదక్షులై స్వకులజాళిన్ దుర్గతిం జేర్చి నా
రకతప్తత్రపుపాత్రమందు నతితీవ్రవ్యాధిసం బొందెదుర్॥ 2

సీ॥ తమకుమారునకిచ్చెదను నాకుమారికన్
వేయిరూపాయల నీయఁగలరె
తమకుమారునకిచ్చెదను నాకుమారికన్
లక్షనీయఁగలరె యీక్షణమున

తనకుమారునకిచ్చెదను నాకుమారికన్
బెద్దకానులసేరు పెట్టఁగలరె
తనకుమారునకిచ్చెదను నాకుమారిక
నించుకభూమి మాకీయఁగలరె
వేయివల్కంగనేల నాబిడ్డనిడుదు
ఋణముదీర్చుటకిపుడు మీకిష్టమైనఁ
జెప్పుఁడనుచును దమతమసిగ్గువిడిచి
పలుకుచుందురు కన్నె చేఁబట్టువారు॥ 3

ఉ॥ రొక్కమొకండెముఖ్యమని రూఢిగ నాత్మఁదలంచి కన్నియన్
జిక్కులఁబెట్టఁ దాల్మినిద్యజించి శతాబ్దములుండినన్ సరే
యెక్కువవిత్తమిచ్చునొక వృద్ధవరున్ జగమెల్లఁజూచి వే
యొక్కమలాక్షి నిచ్చెద రహో!తల లుర్వికి వంచ బందుగుల్॥ 4

ఉ॥ కన్నియనిచ్చి శుల్కమును గైకొని ప్రాణములిచ్చుకంటె నా
పన్నగదంష్ట్రనిర్గళితభంజనశీలవిషప్రవాహముల్
గ్రన్ననఁద్రావి నిశ్చలతఁ గాయముఁబాయుట హాయిగాని యీ
కన్నెలవిక్రయించుటలకన్న నఘంబు మఱొండుగల్గునే॥ 5

శా॥ కన్యాప్రాణలతాలవిత్రులు మహాకాఠిన్యచిత్తుల్ సుతా
దైన్యోద్దీపనకారణుల్ విగతసన్మానుల్ దరిద్రుల్ కృపా
శూన్యుల్ నిర్మలపుణ్యహీనులు ధనాస్తోకప్రమోదాఢ్యులై
కన్యావిక్రియవక్రజీవనులు లోకంబందు వర్తించెడిన్॥ 6

ఉ॥ కూలియొ నాలియో సలిపికొంచును బూడ్చుకొనంగరాదె యా
శాంతికావృతోదర విశాలగుహాళిని, లేక స్వేచ్ఛమై
హాలికవృత్తిఁ గైకొనఁగ న్యాయముకాదె,కటా సుతాక్రయం
బెల్లగ్రహింపఁగావలయు నిట్టిపనుల్ సుఖదాయకంబులే॥ 7

ఉ॥ కన్నియనమ్మి యాధనము గైకొనినప్పటికూడఁ దృప్తికిన్
దెన్నునుగాంచలేని జడధీయుతు లాత్మతనూజలెంతయున్
బన్నములొందఁగా ముసలివాండ్రకునిచ్చుటకన్న మున్నగన్

గ్రన్నఁ బ్రాణముల్ విడువఁగాఁ దగదౌశ్వ నిసంబు గ్రోలుచున్

తే॥ కుక్షినింపుటకింత వ్యాకులత నేల
కూడుగుడ్డలనొసఁగు సుతులు లేరె
ప్రాణములువిడువఁగ ద్రోవవటులు లేవె
యేలకన్యాక్రయంబు గ్రహింపవలయు 9

శా॥ విద్యాశక్తియు సాధనశక్తియును శ్రీవిద్వజ్జనాసక్తియున్
హృద్యంబైనయశోమరశక్తియు నసద్ధర్మత్యాగనైర్మల్యమున్
సద్యస్సాఫల్యప్రదంబగు నిరాశావృత్తియున్ లేమిచే
బోద్యత్ జ్ఞానముగోల్పోదు రనిశంబుం బుత్రవిక్రేతకుల్॥ 10

మ॥ జనకుండే తమముందు చెడ్డల గణించంజాలువాఁడంచు నా
త్మను విశ్వాసముఁబూను కన్యలు ఖేదం బెంతయుంబొంద వృ
ద్ధునిచేతన్ మెడలోన వారలు సదంతుంగోరి కట్టింప న
మ్మనదోద్వాహంబును జేయువాఁడనుచు నెమ్మిన్ రోయరే ధీవరుల్॥ 11

చం॥ తనుజల నమ్మినట్టియిన ధారుణియందున నల్పసౌఖ్యముల్
గనెదరు, నారకంబున నఖండప్రేతవిభు ప్రకింకర
స్వనదురువేత్రతాడనకశాహతిముద్గర, దల్పసౌఖ్య మే
యనువాఁ ప్రభూతకష్టము బుధాదరణీయమె యాత్మ నెన్నుఁడీ॥

చం॥ మనమునఁ గోపమందకుఁడు మమ్మిటుదూషణ చేయునాఁ డటం
చును, సుతనమ్మితిన్ మిగులఁజొప్పడులాభము గాంతుగాక, యిం
దున నిఁక నేని మారటుల దుష్కృత్యము లూనకుండుగా
త, నయవుగల్గి శ్రేయము సుతాక్రయజీవనులార! పొందుఁడీ॥ 13

కం॥ స్కాందపురాణాంతర్గతమును
దుష్కృతబృందహారము బుధవరులకు నా
నందకరంబును జాఁడి దాసిం
దెలిఁగించెదము వినుఁడి నేమమొలర్పన్॥ 14

కం॥ ఆరయ ద్వాపరమందు సు। వీరుండను వంగరాజు విగతనయుండై
ధారుణిఁబరిపాలించెను। క్రూరాత్ముండను సుజనులు బాధిఁగఁ బల్కన్

సీ॥ గొప్పవాఁడనుచు నుగోవిదు లేగిన నీచవృత్తిని వారిఁ జూచువాఁడు
రాజనిదర్శింపఁ బ్రజలురా బైటికి భృత్యులచేత నదలించువాఁడు
దాతియంచును పేదలే తేరఁ గాసైనఁ గేలనుంచక పైకి గెంటువాఁడు
న్యాయకర్తయటంచు న్యాయమ్ముఁగోరంగఁ గట్టిపుల్లింగముల్ వెట్టువాఁడు
క్షితియుండుగ దాయంచు జనము వేడ
నాడ్యకో శాతకిని బోలె నాస్వయంబు
సార్థకముగాక యుండు నవ్రతిసమంబు
గర్వితుండను వంచకుండు నాస్తికిధవుండు॥ 16

తే॥ ఎంతశక్తియునుండిన నేమిఫలము
ఎంతయైశ్వర్యముండిన నేమిఫలము
పరుల కుపకృతిగాదేని, హాముపడగ
మీఁదమరణియుండినంత నేమిఫలమొదపు॥ 17

తే॥ మానవాధిపుఁడధికదుర్మార్గచరుఁడు
నుతికిమీఱిన గణవతి యతని పడఁతి
ముండ్లతోఁగూడిన గులాబిపువ్వుపోల్కి
నలరెసిరు పురదాంపత్యముపనిలోన॥ 18

సీ॥ అతివకన్నులతీరు శతపత్రములగేరుఁ
జాబిమోము మించు వెన్నెలహసించు
అనబోఁడికెమోవి యమృతంపుదీవి యూరు
రదనశోదంతాళి కుందములపాళి
కలికిఫాలంబు శేకలువ రాతిమల్యంబు
కంబుసామ్యంబు శ్రీకంధరంబు
కమలాక్షిపాలిండ్లు గబ్బిబంగరుగిండ్లు
వనితకు మధ్యగన్గొనఁగ మిధ్య
హేమరంభాప్రభాకార మింతియూరు
బాలపాక్కిలిమొన్న సోయగపుఁబొన్న

యూపకరములు మిగుల శోభాకరములు
భూమపదములు మాగికొన్నదియు నరయ॥ 19

ఉ॥ ఇట్టిమహాసురూపయగు నింతినిగూడి యువంగ రాజ్యమున్
బట్టముగట్టుకొంచు విభవమ్మున నుండఁగ దైవికాజ్ఞచే
జట్టుగ వచ్చిజ్ఞాతులు ప్రజాధనమెల్లయు నంతనొందఁగన్
రట్టడిఁ జేసి తత్క్షణము రాజ్యములాగిరి నిర్భయంబుగన్॥ 20

మ॥ సిరిసంపత్తులుగల్గునప్పుడు మనస్సౌఖ్యంబు పెంపారు శ్రీ
శ్వరుడే నిందలపాలయా రాత్మనయానన్ నా ప్రమాజ్యవిస్తారజ
న్య రజోభారముచేఁ గపాలయుగ దానవా ప్రమాదంబు త్రిఁ గే
సరినింజూడని సింహరాజమువలెన్ సన్మార్గులన్ దుర్మతుల్ 21

తే॥ కాలమాహాత్మ్యమగు నెడఁ గర్మఫలము
లనుభవింపక తప్పని పనసిలోన
అటుల దాయాదహృత రాజ్యుఁడగు నృపుఁడు
డడవికిఁ బ్రయాణమయ్యె నాపదఁ దీఁగఁగూడి॥ 22

ఉ॥ ఊదినమెంత దుర్గినమొ యీవిధిసప్పనము చిత్రమౌంద దా
యాదులు రాజ్యమంతయు హరింపఁగ నిక్కోపనంబు నాత్మలో
ఖేదములుప్పతిల్లఁ గ నెఁ గీర్తికినాలవి పాలపాలమై
మోదితకీరజాలమును భూరిమ్మగాధివిశాలమానసిన్॥ 23

సీ॥ పైఁడిమంచముమీఁదఁ బవళించుటోయ్యాలి
కొండబండలమీఁదఁ బండుకొనియె
కలువపూరులఁ ద్రొక్కఁగమలెడున్నద్యంగి
కంటకయుక్తమార్గములనడచె
ఇష్టభోజ్యాన్నంబు లిచ్ఛగించెడిభామ
వనకందమూలముల్ తినుచునుండె
బలురత్నఖచితభూషలధరించెడి లేమ
పర్ణాదిభూషణావళులఁ దాల్చె

భూధవాజ్ఞాపితయగుచుఁ బుణ్యకాంత
యకట! యత్యంతకష్టంబులైన యట్టి
పనులఁ జేయుచునుండెఁ దాపసులగుంపు
స్వాంతమునఁ జింతనొందఁ బర్వములను॥

తే॥ ధాన్యమొందుటకయి తదాధారమైన
పాత్రమును సింధునటుల నాపరమసుస్త్రీ
తోడఁ బరితాపమొందదు నాశ్రయజాక్షి
ధరఁ బతివ్రతయన సిట్టి తరుణిగాదె॥

చ॥ విలువగలట్టిచీరలను వేలకువేలు ఖరీదుగల్గు భూ
షలును బరిమళంబు వెదఁజల్లెడు చందనపుష్పమాలికా
వలులనొసంగు సాధులను బజ్జకుఁ జేరిచి యీయఁ జేసిచో
నలిగెడు కాంత యెన్నటికినైనఁ బతివ్రతగానగే ధరన్॥

తే॥ ఇద్దిగృహమునయున్నది యిద్ది లేద
టంచుఁ బలుక దెన్నండు నాయమలచరిత
కలియొ గంజియొ త్రాగుచుఁ గలుగువస్తు
వులనె కాలమ్ముగడపుదు రలఘుమతులు॥

ఉ॥ ఈవిధినుండ నయ్యడవినే బహుకాలముఁ గష్టమొందుచున్
ఆవనజాతలోచన కుచానతగాత్రి మహాగుణాఢ్య సా
ధ్వీవనితాకులోత్తమ సువీరువిలాసిని నొందె గర్భమున్
భావజు చేగటారియన బాల మిటారిని గాంచె వేడుకన్॥

క॥ ఆపుట్టినకన్యక శోభాపూర్ణతఁ దనర మిగులఁ భాసిలి నిత్యం
బేపారు శుక్లపక్ష నిశాపతికలయో యనంగ జనులెంచంగన్

సీ॥ నీరజంబులనైన నిరసించు చేతితోఁ
బాలాశదండంబు పర్యగుచుండ
కమలశత్రునితోడఁ గలహించు మోమున
బూదిరేఖలు మూడు పొలుపుగాంచ

అలకవాటమున్నైన గెలుచు నవకుంబున
జందెంపుఁబోగులు చంచలింప
భవతిభిక్షాందేహి వాక్యంబు మొగమున
మించు తేజంబుఁ బొందించుచుండ॥
చేతియుందనఁ జిలుచెంబు చెలఁగుచుండ
దీప్తముగు బ్రహ్మణ్యమున్న తేజమునఁగ
వేదపారాయణముగొప్ప వెలుఁగుఁజూప
వెలుఁడుచునుదెంచె నా రాజవాసమునకు॥ 30

వచ్చి మహిసురగిమునకు వాకిలియందున నాసుముందు నా
మచ్చరిరాజపుత్రికను మంజులగాత్రినిఁ జూచి సుందమం
దెచ్చుగమోహామంది యటుచేయుదియుఁదోఁపక మాటిమాటికిన్
అచ్చపలాక్షిఁజూచియతిఁ డాత్మను వర్ణన సేయు నిట్టులన్ 31

పల్లవాధరి మోవిపానకమ్మానక
గౌరవంబును బొందఁగల పెరదము
లంభోజలోచన రంభోరులొందక
గౌరవంబును బొందఁగల పెనుఖము
లన్నులమిన్న కుచాద్రుల నెక్కక
గౌరవంబులు బొందఁగల నెకరము
లంబుజగంధి గండంబు చుంబింపక
గౌరవంబును బొందఁగల వెపెదవు
లతివ వాక్కులు వినక యె శ్రుతులు పొందఁ
గలవె గౌరవముకట! యీనలువ చెలువ
చెలువు రూపును సృజియించె, చిలువతోని
కైనఁ దరమాన పొగడఁగా మానితముగ॥ 32

అనుచు లతాంగి రూపమును నాత్మను వర్ణన సేయుచుండ నా
జనపతి వచ్చి యావటునిచక్కదనంబును జూచి "యోయి! యీ

వనమున కేమి హేతువున వచ్చితి? చెప్పుఁడు విప్ర?" నా ననెన్
మనమున మోహ మొంద ననుమానము లేక నతండు రాజుతోన్ ||

చం|| "నరపతివర్య! నేను మునినందనుఁడన్, నిగమాగమంబులన్
గరముఁ బఠించియుండెడిఁ బటుండఁ, గాపురమిన్వసినాము, భిక్షకై
యరుగుచు నీసుతం గసితి, నప్పటినుండి సుదీయుచిత్త మీ
సరసిజనేత్రిపైఁ బడియె, చయ్యనఁ బుత్రికనిమ్ము నెమ్మమి" || 34

చం|| అనఁగ సువీరుఁ డిట్లనియె, "నయ్యా! దరిద్రుఁడ నేను, విత్తముల్
గొని యిటులిచ్చెదు త్తతిసి గూఁతుని భార్యగఁ గ" న్నుటంచనన్
మునివర పుత్రుఁ డిట్టులనె మోహము పెంపునుబొంద, "భూధవా!
ధనమున కేమి యిచ్చెదను దామరసాక్షిని పెండ్లిసేయుము" || 35

చం|| అనుచు సువీరునాజ్ఞఁగొని యావటుఁడేగెను నర్మదాతటం
బునఁ దపమాచరించి సుతపోమహిమమ్మున జాలపిత్తముల్
గొనివెదనంచు నమ్మికము గూర్చి, యనంతర మాసృపాలను
ష్టునిసతి యిత్కథన్ విని కడున్ నయముల్ భయముం బెనంగొనన్ ||

చం|| పలికెను రాజుతోడఁ, "దమవంటి మహాత్ములకేను చెప్పఁగాఁ
గలనె, సుతాక్రయంబు నరకంబిడునంచు నపంప్రచుండఁ బె
ద్దలవలవింటఁ గాపున యథావిధినుంచుట చేత నల్లవా
రలకులభించు శ్రేయము, తిరంబుగు కీర్తికూడఁ గల్గడున్ 37

ఉ|| ఎక్కువ సౌఖ్యముంగలుగ నిట్టులఁ జేయునటంచు రాకసుతం
బెక్కడ సౌఖ్యవారిధికి, నీవసనీమను గంధము లమిల
బొక్కుచు నిట్లు కాలమును బుచ్చఁగ సిద్ధి సుఖంబుగాదె, పెం
పెక్కఁడుగాదె త్రుంచిన నిప్పును వాంఛలు బ్రహ్మదండనా ||

మ|| తమపైనుండిన చన్వుచేత నిదమిత్థంబంచు వాక్రుచ్చనా
ను మహాత్మా! మతియొక్కరీతి మనమందుం(గాంచఁ)బోకయ్యా
నిక్కము మీపాదములాన" యంచు బలుకంగం గించుద్రికత్త "
పమనస్కుండయి భార్యతోడ నిటులంబల్కం గతోరార్భటిన్ 39

చం॥ "తగుదునటంచు నాకిపుడు ధర్మము చెప్పఁగవచ్చినావె, తో
నగరె విచిత్రమంచును వినంగను లోకులు, చాలుచాలు నో
ముగుదర ధర్మశాస్త్రము బ్రమాణము చేసి నటింపఁ గుక్కపి
ల్లగలిగెనా స్మృగట్టులఁ బ్రలాపములాడెద వేల చెప్పుమా॥ 40

చం॥ అలఘుసుఖంబుగల్గు నభయంబున వద్దనునట్టి మందభా
గ్యులుగలరే, శ్రుతుల్ స్మృతులు సూర్జితకీర్తి ననూర్జనక్రియా
సలనము సేయు నప్పుడె వికస్వరచిత్తులు పాటిసేసెడిన్
స్థలులవలో ధర్మశాస్త్రములు లోఁ దనచే నెద రస్ట కార్యముల్॥ 41

ఉ॥ శంఖధరుండుగాని గిరిజాపతిగాని విధాతగాని
శృంఖలితత్వమేర్పడఁగ స్వీయసమర్థతఁ జూచిరే? శ్రుతి
ప్రేంఖణము న్చరించెదరు, పిరలు ప్రాజ్ఞలోకో, శరీరమా
ద్యంబులుధర్మసాధనమటంచును మాత్రము పల్కవే స్మృతుల్ 42

తే॥ ఏదియేమైనఁగాని నే నికు నారి
నమ్మెదనటంచుఁ బల్కుడు నంతలోన
పటుఁడు చను దెంచి యా రాజవాసమునకు
ద్రవ్యమంతయు నిచ్చె సంతసము మీఱ 43

చం॥ ముదమును బొంది డెందమునఁ బుత్రికఁ బాలునిబిడ్డకిచ్చి త
త్సదనమునన్ వివాహవిధనల్పి కుమారితనంపిభర్తతోఁ
గదలిక తేని సౌఖ్యమును గాంచుచునుండఁగ నంతలోన భూ
మిదయితు భార్య వెండియును మేటికుమారికఁ గాంచె వేడుకన్ 44

ఉ॥ కూఁతును జూచి నాకునిఁక క్షుద్రతఁ దీర్పను బుట్టెనిమ్మొ, సం
భూతపురాణపుణ్యమున భూరిధనమ్ము లభించు నాకు, నీ
నాతి నినమ్మెదన్ బహుధనమ్మునొసంగెడివారికంచు నా
భూతలనాథుఁ డెంతయును బూర్ణముదంబును బొందెనత్తఱిన్ 45

శా॥ "బ్రహ్మైవాస్మి శివోఽహ"మంచుఁ గరముల్ భాషింపుచుం గేవల
బ్రహ్మజ్ఞానపరాయణుండు గతపాపస్తోముఁ డుద్దాముఁడున్

చం॥ అనయతినాథుఁడిట్లనియె, "నక్కట మూఢునిరీతినీవుని
పనినొనరింపఁ బాడియె, శుభంబె సుతాక్రియవ్మత్తిచేతజీ
వనముగ జేయువార లసివత్రిముఁ జేరుదు రంచెరింగవే
మొనయకయిట్లు చేయుటని యెదికి సౌఖ్యము ౘప్పఁబావరా!॥ 53

క॥ కన్నియ నమ్ముధనమ్మునఁ
గ్రన్నన దేవర్షి పితల కార్యమ్ముల సం
పన్నత నెవ్వఁడు చేయును
య న్నరు శపియింత్రు పితరు లనపత్యునిగాన్ 54

శా॥ ప్రాయశ్చిత్తము చెప్పుచుందురిల నేపాపాన కైనన్ బుధుల్
ఏయే హేతువునో సుతాక్రియము పై సృష్టింపరో భూధవా!
మాయాదప్రియసుఖం బశాశ్వతము సుమ్మా! స్థైర్యమై దేవతా
గేయంబాగతిఁబొందశక్యుఁడవు సూక్తిన్ విన్న చో వేగమే॥ 55

ఉ॥ ఇమ్ముగవిప్రవర్యులకు నిచ్చి వివాహము చేయుచు న్ యథో
క్తమ్ముగనీదు రెండవసుతామణి నీపితృదేవతల్ ప్రమో
దమ్మునుబొంది డెందమునఁ ద్వత్కులమంతయువృద్ధిసేసి ని
త్యమ్ము భృశమ్ము శపిన్తురుదు,, రంచును బల్కఁగ రాజునిట్లనెన్॥ 56

సీ॥ కల్ల నెఱుంగఁ డుకద హరిశ్చంద్రుండు
చండాలునకుఁగూలి సలుప లేదె
న్యాయవంతుఁ డెగద నలమహీనాథుండు
కాంతావియోగమ్ము గాంచలేదె
నిత్యదానక్రియా నిరతుఁడుకద నృగుం
డూసరవెల్లిరూపొంద లేదె
ధర్మవంతుఁడెకదా ధర్మరాజను వాఁడు
వనవివాసము చేయఁ జనగలేదె
ద్రవ్యసంపాదనము సేయఁ దలఁచి ద్విజులు
శ్రుతులు స్మృతులంచుఁ జెప్పుచుందురరయ

నక్కఁ ఆకలివచ్చునే ధర్మమొక్కఁ పనికి
నైన యోజింపు మాత్మను యతివరేణ్య!॥ 57

ఉ॥ దానము ధర్మముం దపము దాంతియుశాంతియు సత్క్రియా క్రియల్
మానము జ్ఞానముల్ నిరవమానము మానముచే బ్రయోజనం
బూని ధరన్ నిజంబు సమయంబు మనంబు ముదంబు దంబుగా
మానవుఁడుండె భోగియగును త్రయమానవుఁడే సుధన్యుఁడౌ "॥ 58

కం॥ అనవిని మునిఁడిట్లనె నా
జనపతితో వసుమతీశ! చయ్యనవినినా
మానమున ముద మొనఁగూర్పను
వనజాక్షుండనిరు నిఖిలభాగ్యము లిచ్చున్॥ 59

సీ॥ తనకళేబరము యాచన మొనరించు డే
గకు నిచ్చి శిబి కీర్తిగాంచలేదె
ఘనుఁడగు దుర్వాసమునిపాదము లెకోర్చి
యంబరీషుఁడు సుఖమందలేదె
కూలిసేయుచు గుణశాలి పురూరవుం
డఖిలభాగ్యంబుల నందలేదె
దావాగ్ని చేత సంతాపమునంది యూ
(యటువిమొల్లను ఫలింపటయుఁగనమె)
జ్ఞానులగువారు ముందు కష్టములకోర్చి
పూనుదురు వెనుక గొప్పసౌఖ్యానుభవము
ధర్మపవజయతియంచుఁ దలఁచుమయ్య
కన్యకాదానమునఁగోర్కె గాంచుమయ్య "॥ 60

కం॥ నావినిమునితోనిట్లనె! నావసుధాధిపుఁడు " మునివరా! వినుమానా
భావముధర్మము నొప్పదు! జీవించెడఁగన్యనమ్మ నిర్ఘృణమనవా" ॥ 61

ఉ॥ అంతటఁజింతనొంది మనమందున నామని నర్మదానదీ
ప్రాంతమువీడియేగెను స్వవాసముకై, కుటిలుండు రాజు తా

సంతసమునొందె, నీ తటిబలాఢ్యులకేని కృతంబుతప్పునే
యంత్రకబంధులవచ్చి మహాభయకారణదేహధారులై॥ 62

సీ॥ కడిఁది పట్టపుకొళ్ళఁ గానిపికటి కోఁత
ములఁ జేయు కాయకాంతులు చెలంగ
సంసారములకు నసారమ్ములని కాఁపు
రము సేయు సుఖకందరమ్ములలర
దర్శించుమాత్రఁ జత్తము నుచ్చఁజేయు స
ర్పాళి కరాళ దంష్ట్రములు దనర
సర్పవృశ్చిక విహార ప్రయోజనముగాఁ
గలిగిన వృక్షగోపములు చెలంగ
వాడిగల్గినగోళ్ళకుందోఁచు భీకి
వాలకి నాల ప్రముఖా ముధాలు వెలల
సలుంకృతులఁ జేయు వాయుముకింశకులను
జూచిపాతింతు మనిపాల నాడు ద్రష్ట్రపుడుసు॥ 63

మ॥ అకటా! యెంతయుదృష్టహీనుఁడనొ నాదౌర్భాగ్యముంగోరి మా
మక మోహాంధకారయుక్ మదిలోఁగలిజన్మప్రాప్యపుణ్యంబునన్
సుకృపాదృష్టి నవశ్య గ్రహయుతయుక్ సూక్ష్మల వచింపన్ గ్రహిం
పకయుంటి, నుహిక్ "భవ తి భవినో భావా" యనంగల్లయే॥ 64

శా॥ అయ్యో! పాపము సేసితింత యిట ద్యాయం బేమియున్ లేక నా
కుయ్యాలింపకలోక మూఁడగ కు గోత్రధాగ్య దిపింప, నే
యయ్యల్ సత్కృపఁ బ్రాఁజ దాఁగలరియాది శ్రమముద్రింబు, నే
మయ్యో! నాదగృహంబు, నేమయురో భార్యాపుత్రికా పుత్రికుల్॥

చం॥ కృతసుకృతప్రమదుష్కృతము లీ తన వెంటను వచ్చు, గేహమున్
సుతలును మానుఁడు జనకుసుందరియుం దన వెంట రారు, జీ
వితుఁడఁటయున్న కాలము నె పెంపుగఁ బుణ్యము సేయకిట్టులన్
గతజలసేతుబంధనముగా మదిఁజింతిలు టేమిలాభమా॥ 66

సీ॥ సలసలగాఁగుసీసమ్ము దప్పికేఁగాఁగ
వెల పలలములె జేమనముగాఁగ
నడునడుమని గడగడ వడఁకించు వా
క్యమ్ములే కర్ణ పేయములుగాఁగ
భగభగజ్వాలఁ బ్రజ్వల దయస్స్తంభ సం
శ్లేషమే ప్రియగాఁగిలింతగాఁగ
రక్తప్రవాను రక్తనానాపక్షి
సముదయమే సహచరులుగాఁగ
వినినమాత్రనె మన మతిభీతినందఁ
జేఁయుకష్టంబులన్నియు స్వీకరించి
యాసువీరుఁడు యముపాలికరిగెనహహ!
కర్మఫలమును దప్పింగఁగా వశంబె॥ 67

ఉ॥ ఆయమధర్మరాజు విదితాఖిలభూపచరిత్రుఁడై దుహీం
నాయకుతోడఁబల్కె నదుణప్రభఁజిమ్ముచునుండ నేత్రముల్
"ఓయి! మృదూక్తిచేత ముని యొప్పుగఁజెప్ప నిరాకరించితే
పాయకనీవునిప్పు డసిపత్రము పాపలవిత్రి మొందుమూ"॥ 68

చం॥ యమపతియాజ్ఞనొంది భటులాకుటిలాత్మసి బట్టికొట్టి వే
గమ యసిపత్రనామనారకంబునఁ ద్రోసిరి, తత్ప్రపీడనం
శమునజనించిరుయుక్కఁడు జన్మములెన్నియొపన్నుచుండి లో
కము శ్రుతికీర్తినాఁ బిలువఁగా విలసిల్లుచునాతఁడత్తఱిన్॥ 69

శా॥ సోపానంబులుగాఁగజన్మములు తత్స్వర్గంబునంజేర్చె, సం
తాపంబొంద సహిర పాపమున దూతవ్రాతముల్ వేగ ని
ష్పాపుండై శ్రుతికీర్తిఁ దెండనుచుఁ దాఁ బంపెన్ యముండంత, సు
ద్దీపక్రోధమునొందిబంట్లు శ్రుతికీర్తింబట్టి రాహాయనన్॥ 70

కం॥ శ్రుతికీర్తి మనమునందున
నతులితధైర్యమ్మునూని యటునకునని యోగా

"చతురతనిట్టుల శమనా!
మతిమంతులకిదియతగుట మహిలోఁగలదే॥ 71

సీ॥ అగ్ని సాక్షిగ వివాహము సేసికొను సతి
నేకాని పరసతి నేనెఱుంగ
దేహియం చర్థిసమూహంబు వేడంగ
(నేం తేనియీక పంపించి) యెఱుంగ
పదిమందితోడ సాపాటు సేసితిఁ గాని
చెలఁగి (యొక్కండనై) చేసియెఱుంగ
జన్నంబులన్ని సంపన్నతఁ జేసితిఁ
గాని (లోపంబించుకేని) యెఱుంగ
కలను (నేని) యబద్ధంబు పలికి యెఱుంగ
మంచివారల నెన్డు దూషించి యెఱుంగ
నిట్టిగతి నొందఁ గారణమేమొ చెప్పుమ
విహతజంతుసమూహ! యోమహిషవాహ!"॥ 72

మ॥ శ్రుతకీర్తిరిత వాగ్విలాసములు తచ్ఛ్రోత్రంబులన్ నాటఁద
త్పితృనాథుండిటు పల్కె, "నోయి! శ్రుతకీర్తీ! సద్గుణా! నీదుసం
తతిజన్మించి సువీరనాముఁడొకఁ డాత్మప్రాప్తగర్వంబునన్
సుతనమ్మన్ మునినాథపుత్రకునకిచ్చోద్యంబునున్ వింటివే॥ 73

చ॥ కనుక నెనీవునిప్డు నరకంబును బొందితి" వంచుఁ బల్కనా
జనపతి వంశజుం డిటు విచారము చేఁ బలుకంగఁ జొచ్చె, "నో
యనఘుఁడ! నాకెటుల్ గురితమంతయు నంతము నొందుఁ జెప్పు" మం
చనవినియాయముండు తన యాత్మ దయాఘుతనొంద నిట్లనెన్॥ 74

చ॥ "విను మదిఁ జింతనొందక సువీరుని రెండవపుత్రికన్ లస
ద్వినయవిధేయతాదిగుణవిస్ఫురితకీర్తికి నిచ్చి పెండ్లిచే
సిన సిదితప్పు" నంచనఁగఁ "జిత్త" మటంచును నర్మదాతటం
బునకుఁజనెన్, మహద్వచనమున్ జవచాటుదురే సుధీవరుల్॥ 75

ఉ॥ చేరి సువీరుభార్యఁగని చిత్రచరిత్రమునంత చెప్పి యా
తీరము వీడి యొక్కపరదేశముఁ జేరి యటఁ వసించి యొ
ప్పారుగొనమ్ములందనరు పాఱుని నొక్కనిఁజూచి "సుందరా
కారుఁడు సద్గుణంబులును గల్గువరుం డిటనుండెనే బుధా!"॥ 76

ఆ॥ అనుచుఁబల్క విప్రుఁ డతనికిట్లను
" (గ్రా)మమేది? నీదునామమేది?)
యెవరవీవు" నా క్షితీశుండుఁబల్కెను
నతనితోడఁ జరితమంత వేగ॥ 77

క॥ నావిని భూసురుఁడప్పుడు। భూవిభునకుఁ జెప్పఁదొడఁగె మోదముతో "సం
భావితుఁడిప్పుర నాథుం। డీవసుధాధిపుని నెన్న నెవరితరంబా॥ 78

సీ॥ అళులగుంపుల పెంపు నణఁగింపు జిగినింపు
చొక్కంపుఁగురులచే నిక్కువాఁడు
చిల్కకల్కి వాలుమాయిఁ జీకాకుపడఁజేయు
మిసమిసలాడు నెమ్మోమువాఁడు
ఇందునియందంబు చిందఱవందఱ
పొందించు మోము పసందువాఁడు
మీలజాలంబును మేలమాడు విశాల
మైయొప్పు నేత్రద్వయంబువాఁడు
న్యాయమార్గంబుదప్పక నడచువాఁడు
పరుల కుపకారమున గట్టిపట్టువాఁడు
ఖలులశిక్షఁ గంకణమును గట్టువాఁడు
దేవదత్తుఁడు నాఁగ వర్తించువాఁడు॥ 79

ఉ॥ చోరుల నక్కడక్కడకుఁ జక్కనిచుక్కను దెండటంచు నా
భూరమణుండు పంపఁగను బోయినవారలు గాంచలేక నేఁ
డూరికిఁ జేరి "రంచనఁగ నొప్పుగుకల్కి ఫొటోను జూపి యా
పాఱుని వెంటఁ బెట్టికొని పార్థివుఁ డేగెను రాజుచెంతకున్॥ 80

ఉ॥ పోయి పురోహితుండు పువుబోణిపటంబునుజూపి "హరి సం
స్త్యాఘము నర్మదాతటమునంమననున్నది" యంచు మేదినీ
నాయకుతోడఁ దత్కథ మనంబు ముదంబునుబొందఁజెప్ప నా
పోయుగ(మొల్లజూచి పడి చోద్యము చేసెను దానివర్ణనల్॥, 81

మ॥ మొగమా యాతోగతేనినవ్వు, బొమలా పూవిల్లుసింగాణులా
సొగసౌనాసికమా తుపాకి, వనితా శ్రోత్రంబులా, శ్రీకృతుల్
నగవా బల్మగతాలమించుఁ, గనులానాళీకములోవ్వాలు, స్తోం
పగుగుబ్బల్గలపీని నెప్పు దహాహా! యూశ్లేషముం జే(తునో)॥ 82

క॥ అని కొంతతడవు మనమం
దున (వర్ణించుచుఁ) బురోహితునితో లగ్నం
బును (యోజించియు) శ్రుతకీ
ర్తినిబంపెను దత్ప్రియత్నరీతిని జేయన్॥ 83

ఉ॥ పిమ్మట దేవదత్తుఁడును బెండ్లికి వేగమె సేనతోడ నె
క్కుమ్మడిగాబయల్వెడలి కొండొకదూరముపోయి మార్గమ
ధ్యమ్మునఁ గంజపుంజము ముదంబునొనర్చు మహాతటాకతీ
రమ్మును జేరి యొక్కశిబిరమ్మున వాసముసేసె వాసిగన్॥ 84

సీ॥ చంచలించెడు తమ్మిపంచల రాయంచ
లించగుమించుల సంచరించ
పంకజంబులఁ దేంట్లు ఝుంకారములుసల్పి
మకరందమాని భ్రమణము సేయ
నన్యోన్యమును బరిహాస మాడుచుఁ బోంట్లు
కలకలధ్వనుల గేళులనొనర్ప
మత్తగజౌఘంబు తత్తరంబున నీరు
గ్రోలి వప్రక్రీడ లీలఁ జేయ
పుష్పాదులఁజిమ్ము తెమ్మెర లొప్పగు నల
సారభాగారడిండీరనీరపూర

సారకాసారతీరవిహారమవుడు
భూమిపాలున కత్యంతమఁద మొనర్చె॥ 85

ఉ॥ బారులు(తీరి)గూడులకుఁ బక్షిసమూహము(లెల్లఁ)జేరె, నా
సారసపల్లవాశ్మములచాయలు జాఱె, మరీచికావరో
ధారల పెంపుతీఱె, భువిఁ దమ్ములశోభలు నాఱె, నీరజా
ధారుఁడు తార్కెలోలకుముదమ్ముల కాంతులు మీఱెన త్తఱిఁ॥ 86

సీ॥ పశ్చిమదిక్కాంత పతిచెంత కేగను
ధరియించు కెంబట్టుదట్టియనఁగ
అంధకారమ్మను గంధగజమున క
లంకృతిసేయు పల్యాణమనఁగ
అస్తాద్రియనురాజు మస్తకంబునఁ దాల్చు
దాసానిపువ్వులదండయనఁగ
కైరవప్రియసమాగమనలాలస నిశా
కల్పితహల్లక తల్పమనఁగ
కృత్తమత్తగజాసురసత్త్వుఁడగుచు
తాండవోత్సవ మొనరించుచండికేశు
రక్తచర్మప్రదీప్తిసంపత్తియనఁగ
నాకమందున సంజకెంజాయ యలరె॥ 87

తే॥ సమయమృగరిపు వంధకారమదకుంభి
కుంభతలమున బంజిచేఁగొట్ట వేగ
జలజలను రాలుమౌక్తికంబులన నవుడు
గగనవీధిని దారకాగణములమరె 88

సీ॥ భువననాటకమందుఁ బురుషోత్తమునిచేత
లలిగ వెల్గించు గ్యాస్లైటనంగ
ప్రాగ్దిశారమణి తోరంపుఁ బేరిమమ్మునఁ
భూనిన వజ్రంపుఁబోగనంగ

అమరు లోకపథమునకై వియద్విత్రికిఁ
దద్దయు నిడు వెన్నుకుద్దయనఁగ
శంకరారాధనసల్పుటకై భక్తిఁ
బాకారికోను పుండరీక మనఁగ
పుష్కరవితానమునఁ బొలుపుగాంచు
పాదరసపాత్రి యనఁగ విభాసమాన
మానమహాశేష భూతసజ్ఞానధామ
సోముఁ డుదయించె నావ్యోమసీమ నపుడు॥ 89

ఉ॥ అత్త్రతటీదేవదత్తుఁ డనఁగాముఁడునై మలయానిలంబుచే
బిత్తరిజింకదా ల్పులరుపిల్లుల వేదనచేఁ గృశించి తా
ను త్తలపాటు చెందిమది నోపక వారినిదూరి యానిశీ
ద త్తటమందునే గడపదర్శితమయ్యెను వేరువంతటన్॥ 90

ఉ॥ చక్కలిడాలుమాసి, బరిశుద్ధతమై ద్విజరాజి స్నానముల్
చక్కఁగఁ జేసి సంధ్యలనుసల్పుచునుండిరి, పక్కులెల్ల సొం
పెక్కఁ గులాయముల్ విడిచి యింపుగ శాఖల గానకేళులన్
బెక్కురు మెచ్చునట్లుగను నీటుగఁ జేయుచునుండె వింతగన్॥ 91

సీ॥ - ఘనపదపీశ్యామ కైరవమందున
రంజించు కింజల్క పుంజమనఁగ
ప్రాగ్దిశారమణికి స్వర్ణకారుఁడొసంగు
కనకమయంపు నాగరమనంగ
శుంభదైరావణకుంభప్రదేశస
ల్లలిత జాంబూనదకలశమనఁగ
లోలకాలవ్యాళఫాలభాగంబునఁ
దళతళమెఱయు రత్నంబనంగ
ఖండితసరోజినీమిహికాదృగంబు
వులను దుడుచుటకై కరమ్ములనుబంపె

నోయనుచు భువిసంశయ మొందుచుండ
భానుఁ డుదయించెఁ బూర్వదిగ్భాగమందు॥ 92

క॥ అంతట భూకాంతుఁడు తన| స్వాంతమునన్ నైర్మల్య మొంద స్నానాదుల న
త్యంతాసక్తిని జేసి య| ఘాంతకుని నిట్లు వేడె నంజలిధరుఁడై॥ 93

చ॥ ఉదయమునందు బ్రహ్మ యని యుగ్రుఁ డవంచు పరాహ్ణమందు దై
త్యదమనుఁడవంచు సాయమున దాసులు గొల్వఁగ ప్రేమతో సుఖ
ప్రదుఁడవు నిను సూర్య! యనివార్యపరాక్రమ! కర్మసాక్షి! స
మ్మదమున నర్చ మొందు మనమున! ప్రభాకర! సద్గుణాకరా!॥ 94

సీ॥ దానోదకాసారలీన భృంగధ్వని
ద్విరదసంఘంబు ఘీంకరణమున
రింఖాసముద్ధూతరేణువృతాంబర
విలసత్తురంగహేషలు చెలంగ
నిటునటు నాభీలహేలచ్ఛటాచ్ఛాయ
భటసమూహంబు విభ్రాంతి నొంద
మార్గసంసక్తసామంతపృథ్వీపాలు
రెలమిని గట్నంబు లిచ్చుచుండ
సరససంగీతశాస్త్రవిశారదులును
వేద వేదాంతవిద్యాప్రవీణమతులు
వేశ్యకాంతలు దాసీలు వెంటనంట
దేవదత్తుఁడు వీఁడెఁ ద త్తీరమంత॥ 95

సీ॥ పాలకుండలఁ బెట్టి బట్టలఁ దలఁజుట్టి
వడిగఁ దెప్పలనీఁదువారితోడ
పూని సరంగు చుక్కాని వేయ గడల
వేవేగఁ ద్రోయు నావికులతోడ
పశువుల నీటిలోఁ బడఁగొట్టి తోఁక చేఁ
బట్టి యీఁతలు గొట్టువారితోడ
నంజపికాయుక్తై సఖులతో డింగిల

పైనెక్కి పోయెడు వారితోడ
రంగదుత్తుంగభంగవిహంగసంఘ
మిథునకేళులు వింతగా మెలఁగుచుండ
ద్విజవరుల స్నానసంధ్యాదివిధులెసంగ
నర్మదానదిఁ జేరె నా నరవరుండు॥ 96

శా॥ ఆవార్తన్ శ్రుతకీర్తి సేవకులచే నావేదితుండై వెసన్
ఆవేశించి నృపాలు చెంగటకు నాహ్వానంబునుం జేసి స్వీ
యావాసంబునుఁ జేర్చి వే వరుస కళ్యాంగమ్మునుం జేసి యా
త్మావిర్భూతముదంబుతో నలిపెఁ గన్యాదానముం భక్తిగన్॥ 97

మ॥ కర మాశీర్వచనంబు భూసురులు వేడ్కన్ సల్పఁ బూఁబోండ్లు ప
ళ్ళెరముం జేతను బట్టి పాటలను హాళింబాడ వాల్గొప్పుపా
తరకత్తెల్ నటనంబొనర్పఁగను వాద్యంబుల్ కనున్ మ్రోయ పా
దరవృత్తిం దలబ్రాలు నోసికొని రాధ్యాత్రీసుఁడుం గన్యయున్ 98

తే॥ పంచదినములు తమకిచ్చువచ్చినటుల
నిష్టభోజ్యాన్నములచేతఁ దృప్తినంది
బహుమతులనొంది సేనతోఁ బయనమయ్యె
దేవదత్తుఁడు పట్టపుదేవిఁ గూడి॥ 99

చం॥ పదపడి సూర్యనందనుని పాలికి నా శ్రుతకీర్తి చేరి త
త్పదచరుఁడౌ సువీరునికి బాగుగ నాకథఁ జెప్పి దేవతా
పదవికి వెంటఁ బెట్టుకొని వైశ్యుఁ గాఁ జని తద్దినంబునన్
గదలిక లేని సౌఖ్యములఁ గాంచిరి దేవతలున్ స్తుతింపఁగన్॥ 100

ఉ॥ ఆరయఁ గన్యకాక్రయమె హైందవులందఱుఁ గ్లేశమొందఁగన్
గారణ, మట్టికార్యమునఁ గల్గుదోసంగులఁ జెప్పనీకృతిన్
గారవమొంచి యందఱును గాంచి యథావిధినుండ్రుగాక, స
త్కారుణిక స్వభావమునఁ దప్పులఁ బ్రోతురు గాక కోవిదుల్॥ 101

ఇట్లు జంధ్యాల వెంకటశివకవులు.

[illegible]

1 శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు

రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహదరు సమూరజమీందారు గారు, గంపలగూడెం.

ఈ నెలసొమ్ము చెల్లించిన చందాదారులు

వాఝిల్లాల సీతారామశాస్త్రిగారు-జిల్లాకోర్టుప్లీడరు గుంటూరు.

సీలంరాజు జానకిరామయ్యగారు నర్సారావుపేట.

భీమరాజు లక్ష్మీనారాయణరావుగారు ప్లీడరు నంగప్రోలు.

కంచిరాజు లక్ష్మీనరసింహముగారు హైకోర్టుప్లీడరు కుమారస్వా [illegible] కడప.

పెద్దిభట్ల పెదనాగేశ్వరరావుగారు తహశీల్దారు రేపల్లె.

ప్రభల వెంకటసుబ్బయ్యగారు స్పెషల్ రిజిష్ట్రేయిన స్పెక్టరు రేపల్లె

చిప్పకుల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు నల్లకోన.

తాడేపల్లి పూర్ణయ్యగారు హెడ్డుకానిస్టేబు నర్సారావుపేట.

చతుర్వేదుల నరసింహముగారు విప్పర్లపల్లె.

కూచిభట్ల వెంకటసుబ్బయ్యగారు రిజిష్ట్రేయిన స్పెక్టరు ఉప్పలపాలెం.

వేమూరు వెంకటసుబ్బయ్యగారు వేమూరు.

చక్రవర్తుల లక్ష్మణాచార్యులుగారు అంతర్వేదిపాలెం.

తురిమెళ్ల హనుమంతరావుగారు కలెక్టరాఫీసు గుంటూరు. 1

14. వల్లంకి సీతారామబ్రహ్మశాస్త్రిగారు-గుంటూరు. 1

అభినవసరస్వతి.

పత్రికాధిపతి జానపాటి పట్టాభిరామశాస్త్రి

ఇది యొక మాసపత్రిక- ఇందు ప్రాచీననవీనాంధ్రప్రబంధములును, నాటకములును, విమర్శనములును, విద్యావిషయిక నవీనవిషయిక వ్యాసములును ప్రకటింపబడును. ప్రోత్సాహసన్మతులగు తాత్కాలికవ్యాసములవలనఁగలుగు సానందము గాక చందాదారులకు సం||కు 2-3 అపూర్వగ్రంథము లలవడును. చందా సం|| 1కి, రు 2-0-0

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	అళ్వయాచార్యవిజయము	...	...	0-4-0
2	కఠినోద్ధారిణి (ప్రౌఢకవిరత్నభద్రకవి)	...	...	0-4-0
3	వాసంతికా పరిణయము } ఇవి రెండు నాటకములు.		...	0-4-0
4	కంసవధము		...	0-2-0
5	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		...	0-4-0
6	విరూపాక్షపీఠగురుపరంపర	...	...	0-2-0
7	నీతిగీతులు (సుమతి శతకమునకు సంస్కృతము)		...	0-2-0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		...	0-2-0
9	విగ్రహారాధనఖండనఖండనము	...	...	0-4-0
10	చిత్తూరిజిల్లా తీర్పువిమర్శనము (పత్రికాధిపతి)		...	0-4-0
11	సంగదోషము	...	...	0-3-0
12	వీరభాగవతము (మురిగొండవీరభద్రకవి)	...	...	1-4-0
13	పుళింబావివాహము (పత్రికాధిపతి)	...	...	0-4-0
14	గుంటిగింజ, వల్లలనీతిశతకము, వ్యాసనిష్కాసనము, విప్రవేమనము		...	0-4-0
15	శ్రీవాదం లహరి (తంగెడ రామకృష్ణకవి)	...	...	0-4-0
16	లక్ష్మీవిలాసము (రాయసము వెంకటపతి)	...	...	0-4-0
17	నెల్లూరుపేట శతావధానము (తిరుపతి వేంకటీయము)		...	0-8-0
18	పశ్వంపశ్వాం ,,	...	...	0-2-0
19	పశ్వశబ్దవిచారము ,,	...	...	0-2-0
20	పునశ్చరణము ,,	...	...	0-2-0
21	అత్యద్భుతవిమర్శనము (ఇది వెంకటరామకృష్ణకవుల అవధానముల పైనివిమర్శనము)	...	...	0-5-0
22	శంతనురాజచరిత్ర	...	...	0-14-0
23	రజస్వలావివాహఖండనము	...	...	0-8-0

అభినవసరస్వతి కార్యస్థానము

జానపాటి-వినుగురాళ్ళపాళెము, గుంటూరు జిల్లా.

Reg. No. 7

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.
గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 10	1918 సం॥ సెప్టెంబరు	సంచిక 9.

విషయములు.

1 స్వవిషయము.
2 బ్రాహ్మణస్వభావము.
3 బ్రాహ్మణేతరపౌరోహిత్యము.
4 కలరాజాడ్యములు.
5 శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్ర-రాయసంపు నవ్యశాస్త్రి.
6 నూతసంహిత-కొప్పరాజు నరసింగయ్య.

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Gunt

and published at Janapadu, by the Ed

Janapati Pattabhira

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

పోషకులు.

1 రాజా వాసిరెడ్డి చంద్రమౌళీశ్వరప్రసాదు బహదరుమన్నెసుల్తాను గారు, ము
2 రాజా నారయప్పారావు సింహాద్రిఅప్పారావు బహదరు జమీందార్లు, నూజ
3 రామసింగుగారు నెల్లుట్ల షాపురపు సంస్థానము మేనేజరు, నెల్లుట్ల.
4 జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు కారంచేడు
5 ఇల్లాడి లక్ష్మణరావుగారు కరణం జంగపల్లి.
6 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు ముక్తాదారు చౌళ్లేరు.
8 రంగావఝ్ఝుల హనుమంతయ్యగారు జిల్లాకోర్టు వకీలు, గుంటూరు.
9 ఆలా నారాయణరెడ్డి దేశముఖుగారు, వన్నాజీపేట.

సహాయులు.

1 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజెర్లంపాడు.
2 చివుకుల అప్పయ్యశాస్త్రిగారు, సికింద్రాబాదా
3 రాయప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసు సబిన్స్పెక్టరు. బాచేపల్లి
4 కాకుమాను హనుమయ్యగారు నర్సారావుపేట.
5 బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాదవరము.
6 పిల్లలమఱ్ఱి సోమయాజులుగారు, తహసీలుదారు రేపల్లె.
7 పాపట్ల లక్ష్మీకాంతయ్యగారు, జగ్గయ్యపేట.
8 మొదకు శేషారావుదేశముఖుగారు, నల్లబల్లి.
9 హేజీబు వెంకటరామారావుగారు వకీలు సిరిసిళ్ళ.
10 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి.
11 టేకుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమిదీపురం.
12 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి.
13 తోళ్లకొండ హనుమంతరెడ్డిగారు రామడుగు వగైరా సేక్‌దారు, రామడు
14 శివపురపు వీరభద్రపాకయాజిగారు, సికింద్రాబాదా.
15 శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు తహసీలుదారు జెగితాల.
16 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట.
17 జావులూరి వెంకటరత్నంగారు వకీలు, గుంటూరు.
18 నారపరాజు వెంకటలక్ష్మీనృసింహారావుదేశముఖుగారు. ఉమ్మవరం
19 వెలమకన్ని శోభనాద్రిరావుగారు అడ్లూరుసివారు.
20 కంచిరాజు శంభయ్యగారు కరణం మల్లారెడ్డిగూడెం.
21 తూము రామానుజరావుగారు కట్టెంపూడి.
22 పాములపాటి సుబ్బయ్యగారు, విలేజిమునసిఫ్, నిడుబ్రోలు.
23 మల్లాది కామయ్యగారు, చింతపల్లిదొరసాని సంస్థానం గుంటూరు.
24 కొల్లూరి కేశవరావుదేశముఖుగారు, నెల్లుట్ల
25 పత్తెనర్సం సీతారామారావుగారు, వకీలు కంభంమెట్టు.

అభినవసరస్వతి.

సంపుటము 10	జానపాడు. కాళయుక్తి సం॥ భాద్రపదమాసము	సంచిక—9

స్వవిషయము.

చదువరులారా!

సంచికలు మీకుఁ జాలఁ దడవుగాఁ బంపుచుంటిమి. ఇందులకుఁ బ్రధానకారణము కాకితపుదారిద్ర్యమే కాని వేఱొండు కాదు. ఇదిగాక యేడేండ్ల కొడుకు నన్నిడిచి పోవుటయు నేటేట నొక్కశిశువు పుట్టుచుం బోవుచునుంటచేఁ దద్దుఃఖనిమగ్నుఁడనై తన్నివారక కృత్యకరణములోఁ బడియుండుటయుఁ బైయంశమున కొక కారణమై యున్నది. చదువరులు చందాలు సకాలములో పంపకపోవుట మఱియొక కారణము. ఇట్టి కారణములచేనయిన కాలయాపనమును క్షమించుఁడు.

బ్రాహ్మణ స్వభావము.

భారతవర్షమంతయు మతాంతరస్థుల పరిపాలనమునకులోనై హైందవమతధర్మములఁ బొత్తిగా విడనాడఁదగిన స్థితి ఘటించియున్న యిట్టి కాలములో మన హైందవసంఘమున నైకమత్యభంజకమును బరస్పర విద్వేషావహమును నైన యొక నూతన వివాదాంశము ఘటించినది. అదియే బ్రామిన్సనియు నా॥ బ్రామిన్సనియు రెండుసంఘములుగా పిలువఁబడుచున్నది. విమర్శించి చూచిన సృష్ట్యాదినుండియు నీ రెండు సంఘముల పరస్పరమైత్రికే పలువిధములగు కారణములు కనుపించుచున్నయవి. నేటివరకు భరతఖండములోని యన్నిజాతులవారును బరస్పరసఖ్యముతోనే ప్రవర్తించుచున్నవారు. ఇపుడేని యిట్టి కలహములంకురించుటకు న్యాయములైన హేతువులు బుద్ధిశాలురకుఁ గనుపింపవని నానమ్మకము. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు వృత్తులు వేఱువేఱుగానుండి యొకరితో నొకరికిఁ బనికలిగియుండుటచే మైత్రియే వాటిల్లవలెఁ గాని విరోధము ఘటింపఁగూడదు. ఇద్దఱు మనుష్యులు నొక లాభమునకే యపేక్షించినపుడు కదా విరోధము గలుగుట? ఏకభాగాభిలాషులగు నన్నదమ్ములకు సహజము విద్వేషముండుటయు మేనత్త మేనమామ కొడుకులు మొదలయినవారితో సహజముగా మైత్రియుండుటయు నిందులకొక తార్కాణము. బ్రాహ్మణులు పరిపాలనాం

దమకు దోషము వ్యాపిల్లుననియుఁ బ్రతిఫలశూన్యంబుగ ధర్మశాస్త్రములందు భరతా ధులే నుడివియుండిరి. ఇట్టికరుణాశాలురగు బ్రాహ్మణులు బతుకుపాతులన నెట్లుచెల్లును ధన్వంతరి వాహట చరకాదిమునులచే నాయుర్వేదమనఁబడు వైద్యశాస్త్రము బహు శాఖాపరిభేదంబుగ నిరూపింపఁబడియు నిట్టి భైషజ్యమాచరించుట బ్రాహ్మణులకు నింద్యమని చెప్పఁబడియుండె. ఇయ్యదియు నితరవర్ణస్థులకే యీయఁబడియుండెను వేయేల ఇప్పుడు గౌరవపాత్రమని యందరచేఁ గోరఁబడుచుండెడి యుద్యోగము (నౌకరి) యన్నునదమాడ "శ్వవృత్త్యాకద్వాచన" యని బ్రాహ్మణ ధర్మము కాదనియు బ్రాహ్మణులు దాని నభిలషించుట తప్పనియు మహర్షులు ధర్మశాస్త్రములందు నుడివియున్నవారు. బ్రాహ్మణులే యీవృత్తులు గల్పించిరన్నను జీవనసాధనములని లోకులందఱు నెంచునట్టి యీ యాముఖ్యవృత్తులను గురుశాస్త్రదృష్టి చే నాయావర్ణజనులకొసంగి విశేషముగ నర్థసాధనముగాని యాజనాధ్యాపనప్రతిగ్ర హములమాత్రమే తామంగీకరించి దానిలోనను విశేషతృష్ణకూడదయుఁ జెప్పుకొని యుండిరి. ఇటుల స్వప్రయోజనము నేలెక్కగొనక లోకోపకారార్థమై పాటుపడెడి బ్రాహ్మణులపై ననూయవహించుట న్యాయదృష్టితోఁ జూచిన యుక్తముగాఁగనఁబడదు. శ్లో॥ ప్రతిగ్రహోయాజనస్యాన్యథాత్రార్థంతు సమాహరేత్ స్థిత్యర్థాదధికం గృహ్ణన్బ్రాహ్మణోయాత్యధోగతిం॥ వృత్తిసంకోచమన్విచ్ఛేన్నేహేతధనవిస్తరం। ధనలాభే ప్రవృత్తస్తు బ్రాహ్మణ్యాదేవహీయతే॥ అని వ్యాసమహర్షి వచించియున్నాఁడు. ఆవిధముగనే పూర్వికులందఱును నటించియున్నవారు. ఒకవేళ నిప్పటిబ్రాహ్మణులు స్వకులధర్మములుమాని యుద్యోగనిరతులై యితరవర్ణోద్యోగములఁగూడఁ జామాచరించుచు వర్తించుచున్నవారలు. ఇట్టివార లితరవర్ణములయెడఁ గనికరములేక తామే ఘనత నొందఁగోరి తక్కినవారిని బాధించుచుందురుగాన వీరు దూషణార్హులనిరెంచెదమా? ఈసంగతియు విచారణార్హమైయున్నది. ఇప్పటినవనాగరికాగ్రేసరులగు బ్రాహ్మణవంశజులు తమకులధర్మములగు యజ్ఞాదులను దుదకు సంధ్యావందనాదులను బరిత్యజించి వను వర్ణాశ్రమములయందాదరములేనివారైనను శ్రోత్రియవ్రాత్యులగుటంజేసి మహర్షులవలేశమందుఁబోడమిన హేతువుచేత నేఁకాఁబోలు నిమ్నజాత్యుద్ధరణ మను పేరుతో శూద్రులు మొదలు చండాలురవరకుగల యాయాజాతులవారికి విద్యాలాభములఁ గూర్చియు ధనలాభములఁ గూర్చియు ఘనపూర్వకముగా వేవేలయత్నములఁ జేయుచున్నవారలు ఈసంగతి ప్రపంచజ్ఞానముగల వార్తాపత్రికాపాఠకులకందఱకును విశదమే. ఈబ్రా

హ్మణనవనాగరికులు శూద్రాదుల కెట్టి పనులఁ జేసిన మేలు ఘటించునో యాసంగతులు శాస్త్రానుసారముగా గ్రహింపనందున భ్రాంతులైనను వారియుద్దేశములు శూద్రాదిజాతులకు మేలుచేయుటయందే సదుత్సాహముగలిగియున్నవి. శాస్త్రజ్ఞానము గలిగి పూర్వాచారపరాయణులగు బ్రాహ్మణులన్ననో శూద్రాదులఁ దత్తద్వర్ణోచితస్థితులయందుంచి వారికి దేవబ్రాహ్మణభక్తినిగఱపి కృషిశిల్పాదికర్మములందుఁ బ్రోత్సాహపఱచి వారికే జన్మాంతరములందుఁగూడ దుఃఖమువాటిల్లకుండునటుల సర్వవిధములఁ బాటుపడుచున్నవారలు. గాన నవనాగరికబ్రాహ్మణులుగాని సనాతనధర్మప్రవణులుగాని వర్ణాంతరస్థుల శ్రేయోలాభభంజకులుగారు. ఇప్పటివరకు శూద్రులు మొదలగువారలు బ్రాహ్మణుల కుద్యోగములీయఁగూడదనియు వారి కుపకార్యయుండఁగూడదనియు వేనోళ్ళఁ బత్రికలలోఁగాని సభాముఖంబులఁగాని సువిస్తృతముగ నుపపాదించుచున్నవారలు. బ్రాహ్మణులలో నొక్కరుఁడేని శూద్రుల కుద్యోగములీయఁగూడదనికాని వారు గౌరవార్హులు కారనికాని వాక్రుచ్చుటలేదు. ఇదియే బ్రాహ్మణుల పరశ్రేయస్సహనమునకు సమాజశాంతికిని ముఖ్యనిదర్శనము కాకమానదు. "శూద్రోపిదశమీంగతః" యని వృద్ధుఁడగు శూద్రుఁడు గౌరవార్హుఁడని మనువునుడివెను. ఒకవేళ ధర్మశాస్త్రములందు నమస్కారాదులవిషయమై బ్రాహ్మణుల కితరవర్ణములవారు నమస్కరింపవలెననియు నితరవర్ణస్థులకు బ్రాహ్మణులు నమస్కరింపనక్కఱలేదనియుఁ జెప్పఁబడియున్నందున వారు స్వగౌరవమునకొఱకయియే యత్నించిరని తలఁతమా? అదియును న్యాయ్యము కాదు. అరణ్యములలోవసించి శాకమూలఫలాదులతో దేహయాత్రనడపుచు శీతవాతాతపములసహించి పరలోకప్రధానులైవర్తించువారలకుఁ జెఱవారలు నమస్కారార్హులనుట యొకవింత గాదు. ప్రజాపరిపాలనముచేయు చక్రవర్తులనివాసభూమియగు ద్వీపాంతరమందునివసించెడి తెల్లవారల తెగవాఁడగనిన వానియందే యధికారము లేకపోయినను నా తెగవాఁడు కదా యను గౌరవముచే గుడ్మార్నింగు పెడుహాండు మొదలగు గౌరవ కృత్యముల నెరపెడి శూద్రాదులలోని ప్రముఖులుగూడ నిందులకు నిదర్శనము. ఇట్టి బ్రాహ్మణ్యులతెగవారిచే నమస్కారము పొందఁదగిన యైహిక యోగ్యత గలిగియున్నను నటు నమస్కారమునందుట పారలౌకికదుఃఖ సంపాదకమగు పాపమునొనఁగూర్చునుగానఁ బూర్వికులగు సచ్ఛూద్రులు ప్రభువులైయుండినను విద్వత్తములైయుండినను గృష్ణదేవరాయలు సర్వజ్ఞసింగమనీఁడు బుక్కక్షోణిపాలుఁడు మొదలగువారు బ్రాహ్మణులకు

నమస్కరించి బ్రాహ్మణులవలన నమస్కారాది గౌరవములనందక ధర్మవ్యవస్థాపకులై వర్తించియున్నవారలు. ఇప్పుడాక్షేపించెడి శూద్రులలో సత్పండితులున్నట్లు కనపట్టదు. కృష్ణదేవరాయలు ప్రసిద్ధమగు విష్ణుచిత్తీయము రచించెను. మఱియొకరమరుకవ్యాఖ్యానము రచించిరి. సర్వజ్ఞసింగమనేఁడు జగద్విఖ్యాతుఁడు. ఈయన సభలో జయమందుటచేఁ బండిత కవి సార్వభౌముఁడగు శ్రీనాథుఁడు గూడ వెలిగందిపతుల

సీ॥ దీనారటంకాలఁ దీర్థమాడించితి దక్షిణాధీశుముత్యాలశాలఁ
బలుకుఁదోడై తాంధ్రభాషామహాకావ్యనైషధగ్రంథసందర్భమునకుఁ
బగులఁగొట్టించి యుద్దండవాదప్రౌఢి గౌడడిండిమభట్టు కంచుఢక్కఁ
జంద్రశేఖరక్రియాశక్తిరాయలయొద్దఁ బాదుకొల్పితి సార్వభౌమబిరుద
మెటుల మెప్పించెదో నన్ను నింకమీఁద । రావుసింగమహీపాలు దీవిశాలు
నిండు కొలువున వెలగోనినుండి నీవు । సకల సద్గుణ నికురంబ! శారదాంబ॥

అనుపద్యమువలనఁ గానవచ్చెడిని. వెనుకటి శతాబ్దములో నాంధ్రదేశములో ఖ్యాతిగాంచిన శ్రీవాసిరెడ్డి వెంకటాద్రినాయుఁడుగారి సభలో నొక విద్వాంసుఁడు తమరు విద్వత్ప్రభువులని నుతింపఁగా దీని సమాసమెట్టులనని విద్వాంసులనడిగెనఁట. కొందఱు పండితులు "విద్వాంశ్చాసౌ ప్రభుశ్చ విద్వత్ప్రభుః" విద్వాంసుఁడగు ప్రభువనియు మఱికొందఱు "విదుషాం ప్రభుః విద్వత్ప్రభుః" విద్వాంసులకుఁ బ్రభువనియుఁ జెప్పగా నాయభిప్రాయ మీరంతయు గాదని "విద్వాంసః ప్రభవో యస్య విద్వత్ప్రభుః" విద్వాంసులు ప్రభువులుగాఁగలవాఁడవగుటచే విద్వత్ప్రభువుగా వాడఁబడుదునని యానెనఁట. ఇట్టి పండిత ప్రభువు విద్వాంసుల కెంత విధేయుఁడై యుండెనో చూడుఁడు. అయినది నాలుగగ్రహారముల నొసంగెను. ఇంక నెన్నియో పరలోకప్రధానములగు ధర్మములఁ జేసి కీర్తిదేహుఁడయ్యెను. గాన విద్యాశాఖలన్నియు లోపించి పరమతకాంతిచే హైందవధర్మములన్నియు నిర్మూలములు కాఁదగు సమయంబునఁ బరస్పర విద్వేషము వహింపక సనాతనధర్మ పరాయణులగు పండిత బ్రాహ్మణులకు మనోవాక్కాయములచే సర్వవిధముల సహాయముచేయుచు వృత్తికర్మతులై జీవనాంతరముల నవలంబించిన బ్రాహ్మణులతోఁబురాతన సచ్ఛూద్రులవలె మైత్రిసల్పుచు దేశాభివృద్ధికిని సంఘాభివృద్ధికిని బాటుపడుచు ధర్మపద్ధము సత్యోన్నతస్థితిఁ దెచ్చుటకై యందఱు సుదృఢస్నేహ రథములలాగు నెడబాయక బాటుపడినఁగాని మేలుచేకూరదు. కావున నుత్కర్షాపకర్షములు శ్రుతిస్మృతి పురాణసిద్ధములై యుండుటచే నవ

లౌకిక ధర్మాచరణ విషయమై పరికింపఁదగినవి. శ్రుతు లనాదులు. స్వతఃప్రమాణ ములు. అవి యొకఋషిచే రచింపఁబడినవి కావు. కాన బ్రాహ్మణులే వ్రాసిరనుట న్యాయము కాదు. స్మృతులు పురాణములు బ్రాహ్మణులగు మహర్షులచేతనే వ్రాయబడినవి కాని వాని నిజము పరికించిన నుపవాసాది వ్రతములును నాహారనియమము త్రిషవణ స్నానము వనవాసము దారిద్ర్యము మొదలగువాని బ్రాహ్మణులకు తమకు ధర్మములుగా స్వీకరించి భక్ష్యాభక్ష్యనియమములేక యథేష్టముగ భుజించుటయు సర్వశిల్పములచే స్వేచ్ఛానుసారము జీవించుటయుఁ గర్మపరానిర్బంధరాహిత్యము యథాసౌకర్యముగఁ బట్టణములందు నివసించుటయు మొదలుగాఁగల స్వాతంత్ర్యములు శూద్రాదులకున్నట్లు లిఖించుట చూడఁగా నీధర్మములు ఆర్షజ్ఞానముచే నిరూపింపఁబడినవి కాని లోకదృష్టిచే రాగద్వేషమూలమున వ్రాయఁబడినవని న్యాయదృష్టిగల గ్రంథవిమర్శనశీలు రెవ్వరు ననఁజాలరు. ఈశ్రుతి స్మృతి పురాణములననుసరించి బ్రాహ్మణవిధేయులై వర్తించిన పురోహితులగు సామాన్యశూద్రులు గాని శూద్రప్రభువులు గాని చెడిపోయిన దేమియు లేదు. ఘనమయిన కీర్తినే సంపాదించుకొనిరి. ఇప్పటివారలు బ్రహ్మద్వేషమువలనఁ బొందఁదగిన లాభమును గాన్పింపరు. లాభములేక పోవుటయే కాక "బ్రహ్మద్వేషః కులక్షయః" అనుశాస్త్రమే నిజమైనయెడల గొప్పనష్టముగూడ వాటిల్లునట్లు తోచెడిని. ఇప్పటి రాజకీయాంగ్లేయ భాషయుఁ దచ్ఛిల్పములును వేదము కాదు. బ్రాహ్మణేతరులగు సర్వవర్ణములవారు నభ్యసించుటకు వేదశాస్త్రనిషేధమేమియు లేదు. బ్రాహ్మణుల ప్రతిబంధము మొదటికే లేదు. వారలావిద్యలయందుత్తీర్ణులైన యెడలఁ దత్తత్పదవుల నొసంగుటకుఁ బ్రభుత్వమువారికిఁ బూర్ణానుగ్రహము కలిగియే యున్నది. ఇటులుండ బ్రాహ్మణులు కీడలవడఁ జేసిన యపకారమేదియు లేదు గనుక నిష్కారణముగ బ్రాహ్మణుల దూషింపక తాము ఘనముగ విద్యాపరిశ్రమము సంపాదించి కృతార్థులైన మాకందఱకు మితానందమే కలుగును. ఒకప్పుడు బ్రాహ్మణులు స్వధర్మచ్యుతులైనప్పుడు శూద్రాదులు తాము స్వధర్మమునుండి బ్రాహ్మణులకు హితము బోధింపవచ్చును. "బాలాదపి సుభాషితం అమిత్రాదపి పరంధర్మ మాదదీతావరాదపి" అని మనుస్మృతి చెప్పుచున్నది. సోదరులలో నొక్కఁడవివేకియై వర్తించినపుడు వివేకియగు మఱియొక సోదరుఁడు వానికి హితముబోధింపవచ్చును గదా కావున మనమందఱము నైకమత్యము దృఢపఱచుకొని యిహపరసౌఖ్యముల సంపాదించుకొనుటయే కర్తవ్యాంశము. మనకిట్టి విమతులఁ బోనాడి సౌమనస్యము శాంతియు నొసంగునటులఁ

బరమేశ్వరుని బ్రార్థించుచు నీవ్యాసమును ముగింపుచున్నవాఁడను. నిర్మత్సరులై వ్యాసపరిశీలనదృష్టిచేఁజూచిన దీనితత్త్వము గ్రహింతురని నానమ్మకము.

ఇట్లు — సనాతనధర్మాభిమాని విద్వత్సమాజానుమతుఁడు,

మల్లాది రామకృష్ణ విద్వత్సోమయాజి, బెజవాడ.

బ్రాహ్మణేతర పౌరోహిత్యము.

బ్రాహ్మణేతరులు తమతమశాఖలలోనివారినే పురోహితులుఁగా నేర్పఱచుకొని వారిచేతనే శుభాశుభకర్మములు చేయించుకొనుట కక్కడక్కడ మొదలిడుచున్నారు. బ్రాహ్మణుల సాహచర్యమునుండి వెళ్ళఁగొట్టినను బాగుగనుండును గాని వారి కేర్పడియున్న యనుచితస్థానముల నాక్రమింపఁజూచుట దేశానర్థము. వేదశాస్త్రచోదితములైన కర్మలనాచరించుట కొప్పుకొనుచు నవి యెవరిచేఁజేయింపఁబడవలెనో వారిని త్యజించుట యేటిన్యాయమో యోజింపవలెను. పాశ్చాత్యులలోఁగూడ వేఱుగనున్న పురోహితులచేతనే జనులు వివాహాదికార్యములు జరిగించుకొనుచున్నారు. అక్కడఁ బ్రతివాఁడును గర్మకాండను నేర్చుకొని తనయిష్టమువచ్చినట్లుచేయింపఁ బ్రయత్నింపఁగూడదు. మహమ్మదీయులలోఁగూడ ఖాజీసాహెబు మొదలగువారే వివాహాదులు చేయించవలెఁగాని యెంతగొప్పవాఁడైనను వచ్చి కొరానుప్రకారమైనను జేయింపఁ గూడదు. ప్రతిమతములోను నిట్టినిబంధనలుండును. అట్లుకానియెడలఁ బ్రతివాఁడును వివాహాదులు చేయించుచుండును. బ్రాహ్మణులు బహిరంగముగ యథావిధిగ వివాహములు చేయించుచుండుటచేతనే వానికి రిజిష్ట్రరు రికార్డులు నవసరము లేకయున్నది. ధర్మశాస్త్రములు క్షత్రియవైశ్యశూద్రపురోహితుల నంగీకరింపవు. ఏబ్రాహ్మణేతరుఁడైనను నేయిద్ధతికైనను దనయిష్టమువచ్చినట్లు ముడిపెట్టవచ్చునేని సంఘముయొక్క కట్టుబాట్లు నశించును. సంఘము రాజకస్థితికి వచ్చును. హైందవులలో నైకమత్యము చెడును. ఎప్పుడేని యీనూతనాచారము నవలంబించిన కుటుంబములకు దుర్దశలు సంభవించినఁ బూర్వాచారములకు విరుద్ధముగ నడచుటచేతనే యని యెట్టివారికైనను నొకప్పుడు గాకపోయిన నొకప్పుడైనను దోఁపవచ్చును. వారిగృహములలో స్త్రీలకువారు వేఱుగఁ జెప్పనక్కఱయే లేదు. ఈకాలములోఁ బ్రతివారును జందెములు వేసికొని వేదోక్తకర్మములు చేయించుకొనిన నత్యంతగౌరవము లెవ్వరును లేవుగాని వైశ్యులవలెనే తక్కినవర్ణములవారును బ్రాహ్మణులనే పురోహితులుగ నేర్పాటుచేసికొనుట మంచిది. వారివారికిఁదగిన బ్రాహ్మణులు దొరకకపోరు శుభాశుభకార్యములను వారిచిత్తము వచ్చినట్లు చేయించెదరు. ప్రతికార్యములోను బ్రాహ్మణునకు సువర్ణదానము చేయవలసినట్లు ధర్మశాస్త్రములలో వ్రాయఁబడినను నొకకానితో వారిని మప్పము వెంపి వేయుటలేదా? సరిక్కియమా ఇట్టియభ్యంతరము నెవరును గలుగఁజేయుటలేదు కనుక బ్రాహ్మణేతరులు బ్రాహ్మణోద్యోగుల స్థానముల నాక్రమించుచుఁ బరితాపల నవఁతయు.

దమచేతులలోనే యుండునట్లు ప్రయత్నింపవచ్చును. సరికాని హైందవుల యైకమత్యమున కాధారభూతమైన బ్రాహ్మణపురోహితధర్మమును భేదించివైచుట దేశానిష్టము. మతమన్ననది యొక వేదాంతమార్గము కాదు. అది యనేకకర్మములతోను ననేకాచారములతోను ననేకసంప్రదాయములతోను గూడియున్నది. దానిని నూతనముగా నాటుటగాని పెంచుటగాని సులభసాధ్యము కాదు. దానివిధానములు యుక్తులచేత సాధింపబడునవి కావు. పూర్వకాలపు బ్రాహ్మణులు సదాచారులుకూడ నిప్పుడరుదుగనున్నారు. ఉభయులలోను మార్పులు జరుగుచునేయున్నవి. కాని యింతమాత్రముచేత బ్రాహ్మణపురోహితు లందఱులవయునని ఘోషించుచున్న శాస్త్రముల నెంకసారి త్రోసివేయయత్నించుట వెఱ్ఱి. బ్రాహ్మణుండే దేశములోనుండగూడదనియు బ్రాహ్మణశబ్ద ముచ్చరింపగూడదనియు బ్రాహ్మణులు వ్రాసిన శాస్త్రముల ముట్టగూడదనియు వారితో నెట్టిసంబంధము పెట్టుకొనగూడదనియు వారు దేశక్షేమమునకైచేయు సత్ప్రవర్తనములలో బాల్గొనగూడదనియు వారియాజమాన్య మేవిషయములోను నంగీకరింపగూడదనియుం జూపెడి బ్రాహ్మణద్వేషమువలన బ్రాహ్మణేతరుల వొడిలోబడు నిక్షేప మేమియు లేదు. ఇట్టిద్వేషభావముతో వర్తించువారు దేశద్రోహులు. లోపములు ప్రతివర్గములోను బ్రతిసంస్థాపనలోను నుండితీరును. వారిలోని సుగుణము గ్రహించి దోషములు పరిత్యజింపవలె. మనమందఱము నొండొరులలో గల లోపముల సవరించుకొనుచు ద్వేషబుద్ధిలేక ప్రవర్తించుట కర్తవ్యము.

కలరా జాడ్యములు.

కలరాజాడ్యములు పలుచోట్ల వ్యాపింప బ్రజలు బలవన్మరణముం జెందుచున్నారు. కొంచె మించుమించుగా వానివాతబడని గ్రామములు లేవనియే చెప్పవచ్చును. స్ఫోటకమునకుం బోలేరమ్మనియు గత్తెరకు మహాలక్ష్మమ్మయనియుం బేళ్లుపెట్టుకొని యీ యీ జాడ్యములువచ్చినప్పుడెల్లం దద్దేవతలం గొల్చుచుండుట స్వాభావికమైయున్నది. జగదీశ్వరుం డొక్కండేయయ్యు నానారూపములుధరించి "యాదృశీభావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ" యనున్యాయమున నెవరెట్లుభావించి ప్రార్థించిన వారికట్లు ప్రసన్నుడై రక్షించుటను జేసియు "సర్వదేవనమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి" యనుచొప్పున సర్వదేవతానమస్కారము సర్వేశ్వరుని కొక్కనికే చెందుచుండుటం బట్టియు నట్లు పోలేరమ్మ మహాలక్ష్మమ్మలని కొలిచినం గొలుతురుగాక. గ్రామములో గలరా ప్రవేశించినతోడనే గద్దెకొండుపిను గణాచారులును బయలుదేరుదురు. వా రెంతతిప్పనమ్మత్రులైనను నాడినదాటగను బాడినపాటగను బరిణమింపజేయుచు వారియాదుగ్గులకు మడుగులిడుచుం బ్రజ పరివేష్టించి తిరుగుచుందురు. ఎవరిచేతనో ధూమో మోచేసి యీజాడ్య మెక్కువచేయంబడినదని యేమియో వారు వాగుచుందురు. అర్ధరాత్రిమీద గ్రామమందలి మూర్ఖశిరోమణులుకొంద ఱవ్వారిపైకి బడిరి లేక పైలుతీసికొని పైలుదేరుదురు. అట్టిసమయమునం బెద్దమనుష్యులెవ్వరేని యెదురుపడిన యెడ

...కిని బహుమానము జరిగితీరవలసినదే. ఇట్టిపట్లం
... గుడప్రవేశనముగూడ గుర్తింపంగనివారు మెండ
...స్త్రములు ... పలగుదురు. వీరే గణాచారులు. వీరే సోదెచెప్ప
లగు ప్రాయశ్చిత్తములందరును న... స్తులతో నోరసికొనువారు. వీరే పొజులతోఁ గాల్చు
గారు. వీరే భజనపరులు. వీ...
చునువారు. వీరే యుగ్రనారసింహులు. వీరే వీరాంజనేయులు. తాదృశులు కాని యెంతెంతలేనివారలును వీరియెదుటికిం బోయి నిల్వంబడంగూడదు. మాటలాడంగూడదు. మహాత్ములును బరమభాగవతులును వచ్చుచున్నారని యంజలిబద్ధులై నిల్వంబడవలె. భృత్యానుభృత్యులు గావలె. ఈరోజులలో శ్మశానములవంక కేపనియున్నను నేగంగూడదు. నోసట గుగ్గిలము పెట్టుకొనంగూడదు. జపతపములు సలుపంగూడదు. ఉత్తమవంశజులలోని సవయస్కులు నలుగురు కలసితిరుగంగూడదు. గణాచారులలో గద్దెకాండ్రో చెప్పినమీఁదఁగాని తమకుఁ దోఁచినపైఁగాని జాడ్యవృద్ధికరులుగా ననుమానింపఁబడినవారిని నంఘములచేఁ బూజింతురు. దంతములం బీకింతురు. క్షౌరములు చేయింతురు. సున్నపుబొట్లు పెట్టింతురు. గాడిదెలపై నెక్కింతురు. ఊరేగింపుచేయింతురు. తుదకు గతప్రాణులంగూడఁ జేయుదురు. తెలివియును పౌరుషమును గలవాఁ డెవఁడేని యుండి యభియోగము దెచ్చి ఋజువుచేయఁగల్గినచో గడ్డికంప దిందురు. కారాగృహములం బడుదురు. అమ్మవారిముందర మానిసికొక వేఁట తెగవలె. పొట్టపగులఁదినవలె. ఏదోపగులఁ దాగవలె. ఇందులో నా వేటముందు తెగవలె నా బండిముందు పోవవలె నని యన్యోన్యము కలహించుకొనుటయుఁ గలియుఁబడుటయు మొదలగునవి కడపటికృత్యములై యమ్మవారిమాహాత్మ్యమునో యాదృచ్ఛికముగానో జాడ్యములు నివర్తించినపిమ్మట నమ్మవారికొలుపులు ముగియును. గ్రామములోని 8 అణాలవంతు జనులిట్టిమూర్ఖులును 4 అణాలవంతు పిచ్చినమ్మకముగలవారును రెండణాలవంతు సమర్థులును నణావంతు పేక్షకులును నగుటవలనఁ దక్కినయణావంతెవరేని విమర్శకు లున్నను వారియత్నము కొనసాగమి నీచురాచారము లూరూర నాటుకొనిపోయినవి. పట్టణములలోఁ గలరాతగిలినవారికి మందిచ్చుటకు వైద్యులు లభించుచున్నను బల్లెటూళ్లలో మట్టుకు లభింపదు. ఇతరరోగములకు మందునిచ్చువారలున్నను గలరాసంగతియే వారికిఁ దెలియదు. పల్లెలనుగుఱించి యుద్యోగు లశ్రద్ధచేయుదురు. గ్రామాధికారివద్దనుండి కలరారిపోర్టు పంపఁబడినను దానిని లెక్కచేయరు. లెక్కచేసినను గలరాశాంతించినతర్వాతవత్తురు. వారియశ్రద్ధయే గ్రామవాసుల నధోగతికిఁ దెచ్చుచున్నది. కావున నిందువిషయమై యత్యంతశ్రద్ధవహించి కలరాప్రవేశించినది మొదలు గ్రామములకు డాక్టరులఁ బోయిరా నియమించుచుఁ బైదురాచారముల నన్నింటిని భంగమాపాదింపఁ బ్రభుత్వమువారు ప్రార్థింపఁబడుచున్నారు.

గణపత్యుత్సవము.

ఈపేర నిజాము రాజ్యమున నల్లగొండజిల్లా జనగాంతాలూకాలోని నవాబుపే ఠయనుగ్రామంబున నాయూరిజాగీరుదారుఁడగు శ్రీ జెల్లపురవల రాఘవేంద్రరావు గారిచే వినాయకచతుర్థి మొదలుకొని యైదుదినములవరకు నేఁటేఁట దేవతాసేవనంబును బ్రాహ్మణాన్నప్రదానంబును విద్వత్సన్మానంబును గావింపఁబడుచున్నయది. ఏతదు త్సవకర్త నిజామువద్ద మహాసభ్యపదవినలంకరించి తదభేదమ్ము వర్తింపఁగలుగుట నఖిలకా ర్యతంత్రములను నతిస్వాతంత్ర్యముతో నిర్వహించుచు శౌర్యౌదార్యగాంభీర్యాదిసకల సద్గుణంబులచే జగత్ప్రఖ్యాతినందిన హనుమంతరావుగారికిఁ బౌత్రుఁడు. దానకర్ణుఁడై ధరణీసురాళికి ధనరాసులనే వెదఁజల్లిన యట్టిమహాపురుషున కాత్మజాతుఁడగుట చేతనే యీరాఘవేంద్రరావుగారును నాత్మీయకీర్తికాంతామణి నఖిలదిగంతంబులకును ననిపి యనేకవిద్వాంసుల నాకర్షించుచున్నవాఁడు. వర్తమానమున సంగీతసాహిత్యాది సకలవిద్యలును సన్మానకరులు చాలమందిలేక క్షయమునొందుచున్నమాట సత్యము. ఆయావిద్యల కధికప్రోత్సాహమొసంగుచు నాదరించుచున్న యవనీశ్వరులుగూడ నక్కడక్కడ నధివసించిరి. ఈయనయును వారిలో నొకరుఁడుగాఁ బరిగణింపఁ దగియున్నవాఁడు. ఈ సంవత్సరపు టుత్సవమునకు శతావధానులును నాశుకవులును నగు పిశుపాటి చిదంబరశాస్త్రి మున్నగు సంస్కృతపండితులును మైలవరసంస్థాన సంగీతవిద్వాంసులగు బాపట్ల లక్ష్మీకాంతయ్యగారు, పురాణం కనకయ్యగారు, పోచం చెర్ల శివరామయ్యగారు, శివపురపు భద్రయ్యగారు మొదలగు గాయకులును నరహరి బావమున్నగు హరికథాకథకులును గాననైపుణ్యముగల రూపవతి మొదలగు రూపా జీవలును బలుమంది యరుదెంచి యాజాగీరుదారు నాస్థానభవనం బనుదినంబు నలంక రించుచు వచ్చిరి. యజమానుఁడు స్వయముగా సంగీతశాస్త్రజ్ఞుఁడగుటవలనఁ బాపట్ల లక్ష్మీకాంతయ్యగారికిని బురాణం కనకయ్యగారికిని నూటపదియాఱులు బహూకరిం చియు శివపురపు భద్రయ్యగారికి మెడలోఁ జలఁగియు, శ్లో॥ విద్వానేవవిజానాతి విద్వ జ్జన పరిశ్రమం నహివంధ్యావిజానాతి గుర్వీంప్రసవవేదనాం॥ అను నార్యోక్తి సార్థ ముఁ జేసియున్నవాఁడు. "నజ్మీరేమనియా" యను హిందూస్థానినాటకముగూడ నేత దుత్సవాంగంబులలో నొకటియైయున్నది. ఈనాటకంబునఁ బ్రతాపరాయ వసంత

కం॥ అక్కాలకౌశికునికాల్
ద్రొక్కిన రాకాసివెలఁది రోసపుమదలన్
వెక్కసపు బమ్మసారుని
గ్రక్కున నొక కొందఱతని గలియఁబడి వడిన్॥ 201

ఉ॥ ఒక్కఁడు కట్టలాఁగుకొనె, నొక్కఁడు గడ్డముపట్టిపీఁకె, ని
న్నొక్కఁడు జుట్టుఁబట్టిడిగనూకెచె గుద్దులు వేసె నొక్కఁడిం
కొక్కఁడు ద్రొక్కె జందెముల, నొక్కఁడు గుడ్డలఁజీల్చె, మీసముల్
ఒక్కఁడు వట్టియూచె, మఱియొక్కఁడు పైనుమిసెన్ బసందుగాన్

ఉ॥ కొక్కసి మీఁద వ్రాలెనొకకుఱ్ఱఁడు, బొట్టును నాకెనొక్కఁ డిం
కొక్కఁడు రొడ్డపైఁ జఱచె నొక్కఁడు ముక్కుసు యటంచుఁ బంచె బల్
కుక్కల బమ్మసారితగు కోఁతుల నూటికి జోడునాఁగ, ని
ట్లొక్కఁజ మొంద మిన్నకయ యల్లరిఁ జేసెడి బమ్మసార్లకున్ 203

తే॥ చంద్రమతి మ్రొక్కి "బుదివేల్పుకొమలార!
నాపయిని నెనరుంచి యీ బాపనయ్య
నేలుఁ"డని విన్నవించుఁడు నీలుపు మెయి
నా పెపల్కులకలరి వారందఱపుడు 204

శా॥ "అమ్మా! నీదగు వాలుడెంజెనటి కొయ్యన్ మోఱకున్ నీసిఁబో
నిమ్మంచున్ విడనాడినారమది కల్కీ! నీపయింద్రెమ్ముడిన్
జుమ్మా, నీవిపుడేగకుండినను నీసుల్ రోసముల్ దీరఁగా
నిమ్మంకున్ గడిత్రాళ్ళఁగట్టి యొడలెల్లన్ నారగాఁజేతుమే" 205

మ॥ అనుచుం జెప్పుచు బమ్మసార్లు రుసఁగా నచ్చేడియుం గాంచి ద్రొ
క్కిన తాఁచుం బలెఁ రేఁగి బాపఁడను, "నం గీడొందనొప్పించిపో
యిన పీఁద్రెడ్డెల్లదలార్లచేఁ బడరె యొక్కింతాగినన్, బాపురే!
తనఁగాఁ జేసితి చూడు నీ పని యొకంజన్ దాటినం బట్టెదన్" 206

కం॥ అని పరుసంబులు పలుకుచుఁ
దనయింటికి మెల్లగాను దక్కుచుఁ జొరుచున్

జెనుసూకాలమ్మయనం
గనుసోకుల కత్తియనఁగ గండు మొగముతోఁ 207

మూఁగుడు మేనఁ జెమ్మట కంపు వెల్గ్రమ్మ
బత్తాయియాంప్పలఁ బోలి పలుకు లెసఁగఁ
బుడమిసినదువ డిబ్బుమని చప్పుడుపుట్ట
నుయ్యాలలట్లు కేళ్ళూఁగుచుండ
తిరుగుడుకండ్ల వెక్కురు చూపులే తేరఁ
బాలలవలె గొగ్గిపండ్లుదనరఁ
జేనుజబ్బునఁ దలపై సినుప్పు సెలంగ
సేనాలవలె గోళ్ళు సెలఁగుచుండఁ
దుట్టసెదవులుఁ బెనువ్రేళ్ళు దోనెకడుపు
సుడినొసలుఁ గొంగమెడ యెండి సోలుచనులుఁ
దాత్రిముక్కు వెడఁదనోరు దొప్పచెవులుఁ
బొనరి కానఁగఁ బడు దయ్యమనఁగ నొప్పి 208

వలమగునడుమును గలిగియ
డాలువాడమఁగ నెదురఁగాఁ బుడమి వేలుపుతో
య్యాలి కలహకంటకీయనఁగఁ
జెలఁగెడి చెలిఁగాంచి తేసిచేసెఁ నెఱఁగునఁ॥ 209

పిల్లినిగాంచు చిల్కవలె బీతునసిల్చిన గోలఁజూచి యా
యిల్లరికత్తె "వూరిమగఁడా! పెఱచేసియనోర్తుఁ దెచ్చినా
యిల్లుచొరంగఁ జేతువె, యిదే నిను మోదెదఁగా చుకో" మ్మటం
బొల్లక వాసిపైని బడి యుగ్రుఁడు పీడఁగఁ గొట్టె నక్కఁడున్॥ 210

చేతనయునంత మట్టుకు
నాతఁడుదన యింతిఁ బట్టి యడఁచె, నిటులబల్
ప్రమోఁత యొద్దనఁ గొట్టుకొనుచు
నాతలతోఁ బెనఁగి నేలఁ బడి పొర్లుటయున్॥ 211

రాయ కృష్ణరాయప్రభృతిపాత్రంబులచే ననేక కపటకృత్యంబులు ప్రవర్తించి లోక
మంతయు నిట్లు కపటభూయిష్ఠమైయున్నదన్న విషయము వెల్లడింపబడియున్నది.
చంపాప్రభృతి స్త్రీపాత్రములద్వారమున స్త్రీల మోసములు ప్రేక్షకులకుఁ గరతలా
మలకంబులై కన్పట్టినయ్యెను. అస్మదభినవసరస్వతీ ప్రధానపోషకులగు నాజాగీరు
దారు ననాహ్వానించి యాతాయాతవ్యయంబులను నస్మత్పత్రికాపోషకదారిద్ర్యంబును
నప్పించుటయే కాక వేఱుగా విద్వత్సత్కారముగూడఁ గావించి వినయపూర్వకంబుగా
వీడ్కొలిపినందులకు విశేషానంద మనుభవించుచున్నవాఁడను. సకలజనమనశ్శ్రీవశా
నందదాయకంబును వివిధవిద్యాభివృద్ధివిధాయకంబును భూతసంతృప్తికరంబును నగు
నీ ద్వితీయోత్సవమాచరించెడి యీజాగీరుదారునకు నింతకును మిక్కిలి యుత్సాహప్రదాయినియ
గుచు నిందిర యాతనియింట నెల్లప్పుడు నిరవును జరిపెడును గాక.

తే॥ ఆపుడమివేల్పుకవఁగాంచి యక్కజంబు
పొదువఁ దొగపగకొలపు రాపొలఁతియాల్ప
దనముమించియుఁదగవు నేర్పునుదిరంబుఁ
గలుగు మాటలతోనిట్లు పలుకఁజొచ్చె 212

శా॥ "ఔరా! యిట్టుల దెబ్బలాడు మగవాండ్రాడంగులన్ నేలను
న్నారే? దోసమురాదె? లాఁతిపజ విన్నన్ నవ్వరే? సిగ్గుగా
దే? రాకాసితనాలఁ జెల్లుబడికద్దే యిచ్చటం, జాలుఁజా
లీరింకన్ జగడంబులాడకుఁడు, తెండీ పోరుటల్ న్యాయమే॥ 213

కం॥ పిరుసు బాలునుగలిసిన
సొరునఁగాఁపురము సేయఁజను నాల్మగ లి
ట్లారకయే పోరుటతగ
వే? రట్టిడిగాదె వారి కిచ్చట నచటన్"॥ 142

వ॥ అని కలహాకంటకి దెసం దిరిగి నెమ్మదితోఁ జల్లసపల్కుల
నిట్లనియె. 215

మ॥ మగవాండ్రొక్కెడఁగాకఁజూపినను గొమ్మల్ వారితోఁబోరుటల్
దగునే? తిట్టినగొట్టినన్ మగనిపైఁదప్పించి మార్వల్కమొ
త్తఁగఁ బోయాండ్రకుఁ బాడియౌనె, గడిదింతల్ పుట్టినే, వేల్పుఁగా
మగనిం గొట్టుటకంటెఁ గ్రొత్తడికి నేమంబున్నదే చూడఁగన్॥ 216

మ॥ వినుమా చేడియ! మున్ను జోగులచెలుల్ పేరెక్కిరేకొంద, ఱా
ననబోండ్లందఱు వేల్పులట్ల మగలన్ న్యాయంబుగాఁగొల్చినం
దునఁగాదే యనమొంది పేర్వడసిరెందున్, సామియుం బ్రాపు వే
ల్పును జేపట్టు మగండెకాక పెఱలెవ్వ్రుంగారుచూ లేమకున్॥ 217

సీ॥ ఇక్కట్లతమ్ముల నేర్చంగఁజాలుచం
దురుమిన్క మగని నెన్నుట మగువకు
వినుజగమిడునట్టి పెనుమంతరపుగట్టు
పెన్నిటఁగొల్చుట బిత్తరికిని

యనఘుఁడుసీవియేయన్న వసునుగేలు
వట్టినవానికిఁబహు జోహారు
సిరులనిచ్చెడి నోము విరిబోఁడికిని గాలు
మ్రొక్కనివానికి మ్రొక్కుకొనుట
అట్టి పెన్నిధి దొరసిన యతివ యెప్పుడుఁ
తామరలనేస్తి కామరుని తావునందు
బిడ్డలనుగాంచునంచుఁ బ్రావిడ్డపిన్నదుఁ
జదువుచుండఁగ వినమె నిచ్చలును దెలిన! ॥ 218

తే॥ ఆఁడుదానికి మంచివోప్పమరకున్న
మగఁడు చెలినోంచు త్రోవ నెఱుఁగకయున్న
నాలుమగలకుఁగల పొత్తులకట! కాల
కౌశికకలహాకంటకుల్ కరణికాదె॥ 219

చ॥ అసియుటులీల్పుటక్కటిల నచ్చుపు నాయపుఁ దెల్వపట్టఁబ
ల్కనబుధితాల్పు నాతిఁగనికిన్కను గవ జేగురింపఁగాఁ
దెనిమిటిపట్టుకొల్పిడిచి బీతోదరించెడి సోకుచూపుతోఁ
గను పజలందఱుక్ పడకఁ గాఁడిదయూరుపువంటినాదుతోక్ 220

క॥ గడగడయని మొణయుసి చెలి
యడలఁగ నేస్తుపలు దుముకనరి గొడిసిఁగిగ
పుడబాఱుంపున నాయమ
కెడఁదరెసియుఁగలహాకంటకి పలికెనిటులక్ ॥ 221

క॥ "నిన్నె వదుతోడి తెచ్చిరె
యన్నవ! యిటుఁదగవు సెప్పుమసి చీటికి నే
తన్నెదఁజూమి నినుఁగూడక్
దిన్నగనేఁజెప్పినట్లు తిరుగకయున్నక్ ॥ 222.

క॥ కలికీ! నీవను నీలుప్పి
పలుకులేవరెఱుఁగరనుచుఁ బలికెను, చెప్పం

గలవారికానిచేసెడి
చెలువెవ్వరు లేరటంచుఁ జెప్పెదమఁగిడిమిన్॥ 223
ఆ॥ అట్టులీవు సేతువనిని న్నెఱుంగని
నాదుప్రోలఁడంబ నమ్ముఁగలనె
యీవుగరితవైన నేమువో సుకమొ పె
న్మిటని జేరకిటకు మిడుక నేల॥ 224
కం॥ నామగనిఁ దగుల్కొన్నని నీ
వీమాన్కిని వానికెత్తుబిడి మొదిరింపం
గా మరలింతువె, తాళుము
చాఁవా! నాచేతిదెబ్బఁ జవిచూతువు లే॥ 225
ఉ॥ నాపేరన్నను నీవెఱుంగవిదె, విన్నుంబాఱ కీర్తించఁగా
నోపంజాలుదె, మిత్తినైతము తలంకొందుర్ నను జెప్పినన్
వేపర్వెత్తుదు రిగ్గపోగ్గవజ నాపేరూద, నాయిల్లనన్
బైపైనున్నదె, తోఁకచుక్కముమి యిన్వాడంతకున్ బానిసా!॥ 226
శా॥ నామాటన్న నొకంజదాటవెఱచుం డా, నట్టి నాపెన్మిటన్
మోమోటం బిసుమంత లేక బిడియుంబున్ మాసి వెన్నంటి రా
నేమిరా? వచ్చినఁ జచ్చినట్లు పడియుంతే బాగె, యట్లుండ, కీ
వీమాడ్కిన్ నను మందలించుటకు బోటీ! యేటియిల్లాలవే"॥ 227
వ॥ అని కఱకులు వలుకుచురా
యనిచిలుకలకొలికిబుగ్గలడంచి పోవుచుచున్
గోనబైనకొప్పుఁ జేగొని
తనియని కినుకమొయినీడ్చి తన్నుచునుండన్ 228
తే॥ ఆలిగొట్టిన దెబ్బల నలసిసొలసి
సొమ్మసిలుఁగక నేలపైఁబడిపొరలుచు
నెట్టకేలకుఁ దెలివొందియిట్టులనియె
కాలకౌశికుఁ జాలినిగాంచి మ్రొక్కి॥ 229

ఉ॥ "నీకు జోహారులో చెలియ! నిక్కముఁ జెప్పెదఁ దప్పుఁగాదు మీ
యీకలికిన్ మఱేమనను, మీఁదిగ నొక్క నివద్ద నూరకే
చేకొని తెచ్చినాఁడ, నెటు చెప్పెదొ యుక్తుల నాఁడిగంబులన్
మేకొనిచేయు నొప్పికొనె, మిన్నక యెత్తక దీనినేలుమీ 230

ఆ॥ చిల్లిగవ్వయైనఁ జెదరకుండగ నప్పు
పానినను పడంగఁ బాడిగాదు
ఇంటిపనులఁ జేయునెడ నలపొందెడి
నీకు వరవు రెవ్వు నెగడవలదె"॥ 231

కం॥ అనికాళ్ళపైని బడి ప్రో
వను మిడికెడి మగని మంచితన బాసను గాంచెన్
గనుగవ నిప్పులు రాలఁగఁ
జనిరాయని వెంటఁదిరిగొప్ప చయ్యనఁ గొనుచున్॥ 232

సీ॥ "పిసి! యింతటినుండి మొప్పగా నాయింటి
పనులన్నియును జెల్లనాకుండఁ
జేయుచు నా చెప్పు చేఁతలలోనుండి
పడుకొను తలకెఁగాళ్ళఁబట్టవలయు
నీకొడుకడవికి నిత్తుంబుఁజని నిత్య
రాకుండ మొదటుగా నటునేను
గోసనక్కిని దెచ్చి తిరుగాఁ బిల్లల
నెత్తికొనవలయు, నిట్లుకాని
నాఁడు నిన్ను నుగ్గుగ నాడుదుననుచు
నారి బోతేరు తల్లికి నొప్పగించి
నను చుఁదన్నుచు రాయని యున్న చేత
నెడ తెగక పనులెల్లఁ జేయించుచుండె॥ 233

సీ॥ అచట హరిశ్చంద్రుఁడని మెడి జేఁగాలి
నమ్మిన రొక్కంబు నంతఁబోగి

కొడుకు చేతులం బోయంగ నొనివాడు దీవించి
"సుదిగి సీవు నేను దిరిగినట్టి
ప్రొద్దులకును నాకు మూట్టవలసినట్టి
బత్తెను త్రయము జేరంబడినదొ, దీన
నింక నా మొజ్జకీపియనొప్పినట్టి
జేసునారంభ నట" నని చెప్పుటయును
బిక్కపోయిన మునుబని వాలు పుక్కడక్క-
నవ్వితలయూంచినుమాట నున్నట్టి, నాంతో
కసుటినను గుండిదిలింది, యయయ్యా! యుతనిసు
మోసమొనరించె, నిదియొ తగ్గోన" నుచు చు॥ 234

క॥ "విను మోసకుల్రతక నిన్నను బుగ నాదెంటు సంపుసప్పాడుటయు
జ్జనతేదె నీకు బత్తెం బునోసంగవలెనాను, నున్నాడుటు నీతో 235

కం॥ ఏదోయొక యూడి నా
పైదగిలించి లేనిపోని వంకలుదిడినే
సూదిన బత్తెముం దెలుపంగను
వాడే? యింకన్నైనం బోగ్రవలదే నుడుగా!"॥ 236

చం॥ అనవుడు తేసంగాంచి "వినుమయ్య నారా! నముం బాపుప్పు నా
తనమున నాదు నొజ్జగనం దప్పక నెంబడి నొప్పినాడయు
జనెదవో యన్ని నాళ్ళకును సంబళినాటి నోను, నాం దంపుప్పు
ప్పెను, మదిలేని నాండెనుకొ చెప్పినయట్టులం జేయనుంటంగా ॥237

తే॥ ఒజ్జ సెప్పెడి దేమింకెడినేడ!
జీతమిడనట్టి కొలువును జేయునట్టి
వేమకునె నేను, మంచిగాం బోను నేని
నేనె, లేకున్న నాం కేచనను జాస్తి! 238

సీ॥ ఇంతియెకాకపి, స్వాదరుంబిలికొట్టి
మిందులు నాయెన్న కొంపదక్క-

నిత్యమున దేహశుద్ధి యగు, మనసునకున్
బోధమునఁ బ్రాణశుద్ధి యగు ధ్యానముగను. 229

తే॥ సరసి సద్దేవతాస్మృతి సంభవాన
నాత్మ కౌచెం బ్రాణశుద్ధి యౌనండ్రు, సంధ్య
భావనంబున సద్భావభావనమున
నింద్రియంబులకెల్ల శుద్ధి యగునండ్రు! 230

శా॥ ప్రాణాయామముచేత పెంచెదని సంధ్యాసంధానంబున వి
ద్యాదుల్ సద్దేవతాస్మృతిం బూనన్ మనస్థైర్యము పాతక
ప్రక్షేపణ్యమున్ నమస్కారము నమస్కృత్యేంద్రియాహంకృతి
ప్రాణాంతస్థానస్ఫూర్తులన్నియుఁ బవిత్రంబౌను నిత్యంబుగన్. 231

చ॥ ఇలఁగలభూతజాలములఁ గల్గిన సర్వము బ్రహ్మభావనన్
దలఁచ విశుద్ధిగాంచు, నిశితధ్యానము, సందియ మింత లేద యిం
దల, నటుగాన నరుల్ ప్రశాంతచిత్తులై వస్తుకోటికిన్
గలితవిశుద్ధిఁ జేయుదురు కర్మమునిత్యనమస్కృతిన్॥ 232

వ॥ మఱియుఁ బక్వాన్నాదిసర్వద్రవ్యంబు చండాలాదిస్పృష్టం
బైన నిదియె దగు, నపక్వాన్నంబైన గుణోదకప్రోక్షణంబున శుద్ధియగుఁ,
బక్వాన్నపటంబు శూద్రాదిస్పృష్టంబైన ప్రోక్షణంబుచేత శుద్ధియగు, నశుచి
స్థానంబున నుండిన పక్వాన్నంబు శుద్ధి గాదు, నపక్వాశుచిసంస్పృష్టంబులగు
దారువిశేషపాత్రంబు లనేకవియుక్తంబులయిన విడువందగుఁ,
గుణోదకప్రోక్షణంబున శుద్ధంబులగు, దేశకాలాదిద్రవ్యప్రయోజన
విశేషముల ననుసరించి శుద్ధి చేయందగు, ద్రోణపరిమితధాన్యా
న్నము శ్వస్పృష్టదూషితంబైన నావిదయందుఁ బ్రోక్షణంబున శుద్ధంబ
గు, ద్రోణంబునకుఁ దక్కువయైనఁ దన్నంతయు బారవైచి (?)
యటఁ బ్రోక్షణంబుచేతను శుద్ధియగు, ననావృతయందు ద్రోణాధికంబైన
తోయసేచనంబున శుద్ధియగు, గుణాధికపక్వధాన్యంబు ప్రోక్షణంబున
శుద్ధియగు, నపక్వంబు తోయసేచనంబున శుద్ధియగు. భారువకుఁదక్కువ
యగు పక్వధాన్యంబు పరిత్యాజ్యంబు, భారద్వయంబునకుఁ దక్కువ

జూచిన సకలంబును బ్రహ్మంబయగుట నిత్యశుద్ధంబులగు నీద్రవ్యంబులకు శుద్ధి యెన్నడుం గలుగనేరదు, సకలకార్యంబులకును గారణంబు బరమాత్మయగునని తర్కప్రమాణంబులచే నెఱింగి కారణాత్మదృష్టిం జూచిన సకలంబును విశుద్ధంబగునని వేదాంతంబులును స్మృతులును సాదరంబునం బలుకుచుండు, నట్లగుట సమస్తంబును స్వానుభవంబున, బరమేశ్వర స్వరూపంబుగాం జూచువానికి సర్వంబును విశుద్ధంబగుం సందియంబు లేదని సూతుండు మహర్షివ్రాతంబునకు, మఱియు నిట్లనియె. 233

అభక్ష్యనివృత్తి.

కం॥ ఇపుడమిగలయభక్ష్యంబులు। విడువంగఁ దాఁజిత్తశుద్ధి వేగమ కల్గున్
గనుఁజిత్తశుద్ధిగల్గినఁ। బొడమున్ విజ్ఞానమీశబోధకమగుచున్॥ 234

కం॥ పరమేశ్వరవిజ్ఞాన
స్ఫురణంబున గ్రంథు లెడలిపోవును, మోహం
బిరవొందు, నభక్ష్యంబులు
గరిమన్ భక్షింపఁ జిత్తకలుషముగలుగున్॥ 235

తే॥ భావకలుషంబుచేత నేర్పడజనించు
భ్రాంతివిజ్ఞాన, మదితోఁపఁబడి నిషిద్ధ
కర్మరతిఁ జేయు, దానన కల్మషంబు
సేయు, నంతట సంసారసిద్ధియగును॥ 236

కం॥ అటమీఁద ముక్తియెన్నడు
ఘటియింపదు, దానఁ జేసి కడుదూరముగా
నెటులైన నభక్ష్యంబులు
పటుబుద్ధిన్ విడువవలయుఁ బ్రాజ్ఞులకెపుడున్॥ 237

ఉ॥ అట్టియభక్ష్యవస్తుతతు లజ్ఞులకే ధర, బ్రహ్మవేత్తకున్
గట్టిగ సర్వమున్ లసదఖండనిజాకృతిఁ దోఁచు, వేదముల్
"పట్టుగ నన్నమే, నెపియ భక్షణచేసెద నే" నటంచు నె
ప్పట్టునఁ బల్కుచుండుటను బ్రాజ్ఞుడు(సర్వము)దా గ్రసించెడిన్॥

వ॥ మఱియు బ్రహ్మక్షత్రాదిక నానావిధజగజ్జాలంబు సర్వం
బును మృత్యుసమేతంబుగా బ్రహ్మంబగుట బ్రహ్మవిదుండు బ్రహ్మం బై
నతాను బ్రహ్మస్వరూపం బైనవిశ్వంబు భోజ్యంబుగా గ్రసించు, జాగ
త్స్వప్నంబులందనయందు సంకల్పమాత్రంబుగాఁ బ్రకాశించు నీవిశ్వం
బు సుషుప్తియందుఁ దానే గ్రసించినట్లు బ్రహ్మవిదుం డాత్మస్థితం బైనస
ర్వంబునుం దానే గ్రసింపుచుండు, నట్టివానికి భోజ్యాభోజ్యంబులు లేవు
సత్తామాత్రంబు బ్రహ్మంబగు, సత్తాతిరేకంబుగా నేమియు లే, దట్ల
గుటచేనవిచారదశయందే సర్వమోహినియైన మాయ గలదుకాని విచా
రదశయందు లే, దదియు శివజ్ఞానవిహీనులనుఁ దోఁచు, యోగులకు శివజ్ఞా
నబాధితయై దిజ్మోహవిధంబునఁ బ్రారబ్ధానుభవపర్యంతంబును దోఁచ
చుండు, బ్రహ్మవిదుం డీజగంబుఁ జూచియుం దన కన్యంబుగాఁ జూడం
డట్లగుట నాతని కభక్ష్యంబులే, దజ్ఞులకు భక్ష్యాభక్ష్యవిచారంబు సే
యవలయు, నందు బ్రహ్మవిదులుగాని బ్రాహ్మణులకభక్ష్యపరిహారంబు
నకు వ్యవస్థ శివునిచే నిర్మింపంబడియె, నదెట్లనిన. 239

సీ॥ లశునద్వయము విడ్వరాహంబు గంజయు
గంధవర్ణరసాదికలనచేత
వరపలాండుసమానవస్తువులన్నియుఁ
గుక్కుటచ్ఛత్రాకగోధికలును
వార్తాకశిగ్రుకవసుమతీలవణంబు
లింగువనువినాగ నెల్లచెట్ల
పాలూషరంబగు నేల మొలచినట్టి
తృణము చిప్పకసన్ని ద్విజుఁడు కోర్కి
నైన నవశంబుచేనైన నశనముగను
గొనుటగూడదు, శ్రుతిబాహ్యజనముచేత
నంటఁబడినట్టివస్తువు లశనముగను
గొనుటకూడదు బ్రాహ్మణజనము కెపుడు॥ 240

నైన క్షాళనంబును నధికంబైన ప్రోక్షణంబును, నుదక్యాంత్యాదిదూషితంబైనపక్వాన్నంబు పరిత్యజింపవలయు, నదియు భారషట్క-పరిమితంబయ్యె నేని క్షాళనంబుచేసి ప్రోక్షణంబుచేయవలయు, నుదక్యాంత్యాదిస్పృష్టంబును శ్వసూకరఖరోష్ట్రాదిస్పృష్టంబును నైనవస్త్రంబు క్షాళనంబు సేయవలయు, నూతనకాషాయచిత్రరక్తకృష్ణవస్త్రంబులును గంబళాదికంబును ప్రోక్షణంబున శుద్ధియగుఁ, దండులాదిధాన్యంబులును గుడాదిరసద్రవ్యంబులును గాకాదిదూషితంబులైన దదంశంబులు విడిచి శేషంబుల క్షాళనంబున శుద్ధిచేయందగు, సకలద్రవ్యంబులును వాయుపూతంబులగుటఁ శుద్ధంబులయ్యును దుష్టభాండస్థితి వలనే నపవిత్రంబులగు, నీరద్రవ్యంబులకు ధాన్యంబులకుంబోలె శుద్ధిచేయవలయు, నలభ్యద్రవ్యమందుఁ బ్రోక్షణంబుచేతనే శుచిత్వంబుగల్గుఁ, కేశలోమనఖకీటమక్షికాదిదూషితంబైనయన్నంబు భస్మంబుచేతను బ్రక్షాళనంబుచేతను ఘృతంబుచేతను శుద్ధంబగు, శూద్రాంత్యాశుచిసంస్పృష్టంబైనయన్నంబు త్యాజ్యంబగు, ననేకంబులగు ధాన్యవస్త్రాదులకశుచిత్వంబు వాటిల్లిన నుదకప్రోక్షణంబున శుచిత్వంబు సంభవించు, ఫలంబులకు క్షాళనంబున శుద్ధియగు. సురాస్పర్శంబులకు నగ్నిదాహంబున శుద్ధియగు, శ్వచండాలాదిస్పర్శనంబులైన తైజసంబులు మార్జనంబునను ప్రోక్షణంబునను దింత్రిణ్యామ్లశోధనంబునను భస్మమృజ్జలాదులచేతను శుద్ధియగు, నుదక్యాభుక్తకాంస్యపాత్రంబునకు నగ్నిస్పర్శనంబునను క్షాళనంబునను శుద్ధిగలుగుఁ, గల్యాణ తీర్థయాత్రా దేశక్షోభ విభ్రమదేవోత్సవ దారిద్ర్యంబులయందు స్పృష్టిదోషంబు లేదు, శూద్రానులోమప్రతిలోమకాకాదిదూషితంబులైన ద్రవ్యంబులు మృజ్జలాదులచేతను నేకవింశతిమార్జనంబులచేతను శుద్ధియగు, నశుచియగు శిలాపాత్రభస్మజలంబులచే శుద్ధినొందు, నబ్జశంఖశుక్త్యాదిద్రవ్యంబులన్నియుఁ బ్రక్షాళనభస్మమార్జనంబుల శుద్ధినొందు, నింక బహూక్తులంబని లేదు, సత్యాదిలక్షణంబును నిత్యశుద్ధంబును నగు బ్రహ్మంబుగా భావించిన సకలద్రవ్యంబులును శుద్ధినొందు, బ్రహ్మదృష్టిఁ